


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు










భారతదేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారానికి అనకాపల్లి పునాదిగా నిలుస్తున్న ఈరోజు, ఉక్కుపై లిఖించబడిన ఒక చారిత్రాత్మక ఘట్టం. రెండు దశలలో రూ.1.35లక్షల కోట్ల పెట్టుబడితో, మొదటి దశలో 8 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో చేపట్టిన ఈ ఏఎం/ఎన్ఎస్ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్, భారతదేశ పారిశ్రామిక ఆకాంక్షలకు, స్వావలంబనకు ప్రతీకగా నిలుస్తుంది.

ఈ పరివర్తనాత్మక ప్రాజెక్ట్ దాదాపు లక్ష ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించి, మన యువతకు సాధికారత కల్పించి, ఈ ప్రాంత ఆర్థికవృద్ధికి ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. విఖ్యాత భారత్ ప్రస్థానంలో మా రాష్ట్రాన్ని కీలక పాత్ర పోషించేలా శక్తివంతం చేసినందుకు, ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున, ముఖ్యంగా అనకాపల్లి ప్రజల తరపున, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ఉక్కు మంత్రి హెచ్‌డి కుమారస్వామికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈ చారిత్రాత్మక సందర్భంలో ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీమిట్టల్‌తో, అనకాపల్లి ప్రజలతో కలిసి పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉంది.

– ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

## చంద్రబాబు అనే నేను చెబుతున్నా...

# దేశంలో పెట్టుబడులకు ఏపీ బెస్ట్ ప్లేస్

- స్టీల్ ప్లాంట్‌కు ఫౌండేషన్ కాదు... స్టీల్ సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం
- దేశ ఉక్కు అవసరాలు తీర్చేలా ఏపీ అభివృద్ధి సాధిస్తోంది
- ఉత్తరాంధ్రకు ఊపు తెచ్చే ప్రాజెక్ట్... రాష్ట్రాన్ని ప్రగతిబాట పట్టించే ప్లాంట్
- రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడి... లక్షకుపైగా ఉద్యోగాలు
- రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు
- ఏఎంఎన్ఎస్ ఇండియా ప్లాంట్ శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు

2

అనకాపల్లిలో ఇప్పుడు జరిగిన శంకుస్థాపన స్టీల్ ప్లాంట్‌కు మాత్రమే కాదు, భవిష్యత్ స్టీల్ సిటీ నిర్మాణం కోసం. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏపీకి రావడం –గొప్ప శ్రీకారం. అనకాపల్లి, ఉత్తరాంధ్రతోపాటు రాష్ట్రం ప్రగతివైపు పరుగులు పెట్టడానికి సహకరించే సాధనమిది. చంద్రబాబు నాయుడు అనే నేను చెబుతున్నా... పరిశ్రమలకు ఏపీనే బెస్ట్ ప్లేస్.

20 నెలల్లోనే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంలో ఆర్సెలార్ మిట్టల్–నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకున్నాం. ఈ భారీ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షమంది యువతకు ఉద్యోగాలు అందుతాయి. ప్రాజెక్టుకు కృషి చేసిన




ఆదిత్య మిట్టల్, మంత్రి నారా లోకేష్‌ను అభినందిస్తున్నా. ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు భూమినిచ్చిన రైతులకు ధన్యవాదాలు. రెండు దశల్లో నిర్మితమయ్యే ఉక్కు పరిశ్రమ ద్వారా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. రూ.1.35 లక్షల కోట్లు పెట్టుబడులు రానున్నాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా పేరుంది. అందుకే మళ్లీ చెబుతున్నా... ఇవాళ జరిగిన శంకుస్థాపన స్టీల్ ప్లాంట్‌కు మాత్రమే కాదు... స్టీల్ సిటీకి. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతోపాటు రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్టు కూడా రానుంది. 2028నాటికి ప్లాంట్‌లో మొదటి దశ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. 2030 జూన్‌నాటికి మొదటి బ్లాస్టర్ ఫర్నెస్, డిసెంబరునాటికి రెండో బ్లాస్ట్ ఫర్నెస్ నిర్మాణం పూర్తి చేస్తారు. అలాగే జాతీయ రహదారిని అనుసంధానిస్తూ 4 లేన్ల రహదారి కూడా పూర్తవుతుంది. పరిశ్రమకు ముడి ఇనుము సరఫరా కోసం పైప్ లైన్ వేయబోతున్నారు. ఈ ప్లాంట్ కోసం పైప్ లైన్ వేయాలని ప్రధానిని కోరితే వెంటనే అంగీకరించారు. ఉక్కు ఉత్పత్తి ఒక్కటే కాదు ఆర్థిక లావాదేవీలతో విద్య, వైద్యం, ఉద్యోగాలతో ఈ ప్రాంత రూపురేఖలు మారతాయి. ఇంతటి పురోభివృద్ధికి వెనకుండి ప్రోత్సహిస్తున్న ప్రధాని మోదీకి, మనమీద విశ్వాసంతో ముందుకొచ్చిన మిట్టల్ టీంకి నా ధన్యవాదాలు.

## ఏఎంఎన్ఎస్ స్టీల్ ప్లాంట్..

## ఏపీపై నమ్మకం, విశ్వాసానికి ప్రతీక

- బ్రాండ్ సీబీఎన్‌వల్లే భారీ ప్రాజెక్టు సాధ్యమైంది
- రికార్డుస్థాయి వేగంతో అనుమతులు తెచ్చాం
- ఒక్క జూమ్ కాల్.. ఏపీ భవిష్యత్తునే మార్చేసింది
- 20నెలల్లో ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్‌గా ఏపీని మార్చాం
- ఏఎంఎన్ఎస్ శంకుస్థాపన సభలో మంత్రి నారా లోకేష్

4

ఆర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ చేస్తున్నది కేవలం భూమిపూజ మాత్రమే కాదు. ఇది ఒక విశ్వాసం, నమ్మకంతో కూడిన ప్రకటన. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజా ప్రభుత్వం చెప్పింది చేయగలదని ప్రపంచానికి చాటిచెప్పే ప్రకటన.

2019 జనవరినాటి దావోస్ సంఘటన ఒకటి గుర్తు చేస్తాను. ఆ టూర్‌లో నేను అదిత్య మిట్టల్‌ని కలవాలని ప్రయత్నించాను. కుదరలేదు. టాటా గ్రూప్ నైట్ క్యాంప్‌లో ఆదిత్యను కలిసి సింపుల్ క్వొశ్చన్ వేశాను.. "ఏపీలో ఎందుకు ఇన్వెస్ట్ చేయరు?" అని. "మేము ఇప్పటికే మరో రాష్ట్రాన్ని చూస్తున్నాం" అని మర్యాదపూర్వకంగా చెప్పారు. "మీ నిర్ణయాన్ని గౌరవిస్తాను. అది జరగకపోతే, ఆంధ్రప్రదేశ్ మీకోసం సిద్ధంగా ఉంది" అన్నాను. సంవత్సరాలు గడిచాయి. 2024లో రాష్ట్ర ప్రజలు మాకు 94శాతం స్ట్రైక్ రేట్‌తో మరో అవకాశమిచ్చారు. అధికారం చేపట్టిన వెంటనే, ఒక్క రోజు కూడా వృథా చేయకుండా



వేగంగా ముందుకు కదిలాం. 2024 సెప్టెంబర్ 22, ఆదివారం రాత్రి 8:30కి ఆదిత్యతో మాట్లాడిన 30 నిమిషాల జూమ్ కాల్ –ఏపీ భవిష్యత్‌నే మార్చేసింది. ఆ ఒక్క కాల్‌తో భారతదేశంలో అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఇన్వెస్ట్‌మెంట్ సాధించగలిగాం. ఇప్పుడు ఎందుకు గుర్తు చేశానంటే.. ఇది ఆధునిక ఆంధ్రపదేశ్‌లో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ప్రాధాన్యతను చెప్పడానికే. ఈ విజయం వెనుకవున్న ఒకే ఒక్క నమ్మకం, విశ్వాసం –సీబీఎన్ బ్రాండ్!

## దేశీయ ఉత్పాదనకు ఇది చోదకశక్తి





- ఏపీకి స్టీల్ ఎకో సిస్టమ్‌ను సాకారమైంది
- ఉక్కు ఉత్పాదన పెంపును లక్ష్యంగా పెట్టుకున్నాం
- విశాఖ ఉక్కును గాడిలో పెట్టేందుకు సహకరించాం
- ప్లాంట్ ఏర్పాటుతో భారీగా ఉద్యోగ కల్పన

5

- ఏఎంఎన్ఎస్ శంకుస్థాపనలో ఉక్కు మంత్రి కుమారస్వామి
- చంద్రబాబు పారిశ్రామిక విజన్‌కు బలమైన అడుగు: లక్ష్మీమిట్టల్
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు నిదర్శనం: ఆదిత్య మిట్టల్
- ఉత్తరాంధ్రకు ఏఎంఎన్ఎస్ ఒక వరం: పవన్ కల్యాణ్






## చంద్రబాబు అనే నేను చెబుతున్నా...

# దేశంలో పెట్టుబడులకు ఏపీ బెస్ట్ ప్లేస్

- స్టీల్ ప్లాంట్‌కు ఫౌండేషన్ కాదు... స్టీల్ సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం
- దేశ ఉక్కు అవసరాలు తీర్చేలా ఏపీ అభివృద్ధి సాధిస్తోంది
- ఉత్తరాంధ్రకు ఊపు తెచ్చే ప్రాజెక్ట్... రాష్ట్రాన్ని ప్రగతిబాట పట్టించే ప్లాంట్
- రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడి... లక్షకుపైగా ఉద్యోగాలు
- రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు
- ఏఎంఎన్ఎస్ ఇండియా ప్లాంట్ శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు





అనకాపల్లి/ పాయకరావుపేట (చైతన్య రథం): అనకాపల్లిలో జరిగిన శంకుస్థాపన స్టీల్ ప్లాంట్‌కు మాత్రమే కాదని... స్టీల్ సిటీ నిర్మాణం కోసమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏపీకి రావడం చాలా మంచి పరిణామమని.. అనకాపల్లి, ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్రం ప్రగతివైపు పరుగులు పెట్టడానికి ఉపకరిస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడు అనే నేను చెబుతున్నా... పరిశ్రమలకు ఏపీనే బెస్ట్ ప్లేస్ అంటూ సీఎం ప్రకటించారు. సోమవారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు శంకుస్థాపన ఘనంగా జరిగింది. కేంద్రమంత్రి హెచ్‌డి కుమార స్వామి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ప్లాంట్ సంస్థ ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి శంకుపస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."20 నెలల్లోనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏర్పాటును శంకుస్థాపన చేసుకున్నాం. ఈ భారీ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షమంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఈ ప్రాజెక్టు రావడానికి కృషి చేసిన ఆదిత్య మిట్టల్, మంత్రి నారా లోకేష్‌ను అభినందిస్తున్నా. ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు భూమిని ఇచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు. రెండు దశల్లో నిర్మితమయ్యే ఉక్కు పరిశ్రమ ద్వారా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. రూ.1.35 లక్షల కోట్లు పెట్టుబడులు రానున్నాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సంస్థకు జాతీయ స్థాయిలోనే కాదు... ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుంది. ఇలాంటి సంస్థ ఏపీకి రావడం శుభపరిణామం. అందుకే చెబుతున్నాను... ఇవాళ జరిగిన శంకుస్థాపన స్టీల్ ప్లాంట్ కోసం మాత్రమే కాదు... స్టీల్ సిటీకి జరిగిన శంకుస్థాపన. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్టు కూడా నిర్మాణం జరుగుతుంది. 2028నాటికి ప్లాంట్‌లో మొదటి దశ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. 2030 జూన్‌నాటికి మొదటి బ్లాస్టర్ ఫర్నేస్, డిసెంబరునాటికి రెండో బ్లాస్ట్ ఫర్నేస్ నిర్మాణం పూర్తి చేస్తారు. అలాగే జాతీయ రహదారిని అనుసంధానిస్తూ 4 లేన్ల రహదారి కూడా పూర్తి అవుతుంది. పరిశ్రమకు ముడి ఇనుము సరఫరా కోసం పైప్ లైన్ కూడా వేయబోతున్నారు. ఈ ప్లాంట్ కోసం పైప్ లైన్ వేయాలని ప్రధానిని కోరితే వెంటనే అంగీకరించారు. ఉక్కు ఉత్పత్తి ఒక్కటే కాదు ఆర్థిక లావాదేవీలతో విద్య, వైద్యం, ఉద్యోగాలతో ఈ ప్రాంత రూపురేఖలు మారతాయి" అని సీఎం చంద్రబాబు చెప్పారు.

### అనుమతులు వేగంగా ఇస్తాం... అదే వేగంతో అభివృద్ధి చేయండి

"ఈ పరిశ్రమకు ఇంత వేగంగా భూసేకరణ, అనుమతులను ఒక్క ఏపీలోనే ఇచ్చాం. చంద్రబాబు అను నేను చెబుతున్నాను... దేశంలో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతం ఆంధ్రప్రదేశ్. పారిశ్రామిక అనుకూల ప్రభుత్వం, రాష్ట్రం ఉంది. నిపుణులు, మానవ వనరులు ఏపీకి మాత్రమే సొంతం. టూరిజం నుంచి డేటా సెంటర్ వరకూ, ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి తయారీ రంగం వరకూ అన్నింటికీ ఏపీలో మెండైన అవకాశాలున్నాయి. కొత్త ఆలోచనలతో వచ్చి అవకాశాలను అందిపుచ్చుకోవాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ అనే నినాదాన్ని విజయవంతం చేస్తాం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. 15 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి రావటం దేశంలో ఇదే తొలిసారి. బీపీసీఎల్ సహా పెద్ద పెద్ద పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలల్లోనే రాష్ట్రానికి 20.35 లక్షల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి.

విశాఖ ఎకనామిక్ రీజియన్ నాలెడ్జి ఎకానమీ, పోర్టులు, స్టీల్, డేటా సెంటర్లు, ఐటీ సెంటర్లు ఇలా కీలకమైన కేంద్రంగా విశాఖ మారు తోంది. టీసీఎస్, కాగ్నిజెంట్, రిలయన్స్‌లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు పెట్టుబడి పెడుతున్నాయి. రేర్ ఎర్త్ మినరల్ హబ్‌గా ఉత్తరాంధ్ర మారుతుంది. పరిశ్రమలకు అవసరమైన నీటిని పోలవరం ద్వారా అందిస్తాం.కొత్తగా పోర్టులు,ఎయిర్ పోర్టులు వస్తున్నా యి. ఉత్తరాంధ్రలో మూలపేట పోర్టు, జూలైలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభి స్తాం.ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకునేందుకు సహకారం ఇస్తాం.ఈ పరిశ్రమ నిర్మా ణంలో రైతులు తమభూములను త్యాగం చేశారు. వారికి సహకారం అందించాలి. ఉక్కు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేస్తున్నందుకు ధన్యవాదాలు. మొదటిగా అనకాపల్లి జిల్లా యువతకు ఈ పరిశ్రమలో ఉద్యోగాలు కల్పించాలి. ఆవిష్కరణల కోసం మెటలర్జీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నందుకు అభినందనలు" అని ముఖ్యమంత్రి అన్నారు.

### అభివృద్ధి చేస్తామని చెప్పాం... చేసి చూపిస్తున్నాం

"ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే ప్రాజెక్టు సాకారమైంది. రాష్ట్రంపై ప్రధాని చూపిస్తున్న అభిమానానికి ఈ వేదికనుంచి మరోసారి కృతజ్ఞతలు చెబుతున్నా. ప్రధాని మోదీ చెప్పిన 'చిప్ టు షిప్' తయారీ విధానానికి ఏపీ తిరుగులేని వేదిక. ప్రధాని మోదీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌వంటి కార్యక్రమాలతో నేడు ఈ పరిశ్రమ రాష్ట్రానికి వచ్చింది. డబుల్ ఇంజన్ సర్కార్ విజయం ఇది. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని నేను, పవన్ కళ్యాణ్ చెప్పాం. అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలన చేసి చూపిస్తున్నాం. ఏ పని తలపెట్టినా సంపూర్ణ మద్దతిస్తున్న పవన్ కళ్యాణ్‌ను అభినందిస్తున్నా. మంత్రి లోకేష్ పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు" అని సీఎం పేర్కొన్నారు.

### ఎక్స్‌పీరియన్స్ జోన్ సందర్శన

శంకుస్థాపన కార్యక్రమానికి ముందు అదే ప్రాగంణంలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. సీఎంతోపాటు కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను సందర్శించారు. ఏఎంఎన్ఎస్ ఇండియా ప్లాంట్‌కు సంబంధించిన వివరాలు, ఉక్కురంగంలో ఏఎంఎన్ఎస్ ఇండియా సంస్థ ప్రగతివంటి అంశాలపై ప్రదర్శించిన వీడియోలను తిలకించారు. దశలవారీగా ఏర్పాటు చేయబోయే స్టీల్ ప్లాంట్ మీనియేచర్‌ను సీఎం, కేంద్ర మంత్రులు, డిప్యూటీ సీఎం, మంత్రులు తిలకించారు. కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, టీజీ భరత్, అచ్చెన్నాయుడు, గుమ్మిడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ సీఎం రమేష్, అనకాపల్లి జిల్లా ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఆర్సెలార్ మిట్టర్ ఎగ్జిక్యూటీవ్ ఛైర్మన్ లక్ష్మీమిట్టల్, సీఈఓ ఆదిత్య మిట్టల్, నిప్పన్ స్టీల్ ప్రతినిధులు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

### నైపుణ్యాభివృద్ధి, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఒప్పందం

యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన, సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వంతో రెండు వేర్వేరు ఒప్పందాలను ఆర్సెలార్ మిట్టల్- నిప్పన్ స్టీల్ సంస్థ చేసుకున్నాయి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా స్థానిక యువతకు నైపుణ్యాలు కల్పించేలా ఒక ఒప్పందం, ఆధునిక ఉత్పత్తి సామర్థ్యాలపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు మరో ఒప్పందం కుదుర్చుకున్నాయి. అత్యాధునిక మెటలర్జికల్ ఇనిస్టిట్యూట్ ద్వారా యువతకు మెరుగైన నైపుణ్యం, తయారీ సామర్థ్యాలను కల్పిస్తామని ఆర్సెలార్ మిట్టల్ -నిప్పన్ స్టీల్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్ ప్రకటించారు.






# ఎల్పీజీనుంచి పీఎన్జీకి మారేలా యాక్షన్ ప్లాన్

- శ్రీకాకుళం - కాకినాడ పైప్ లైన్ పునరుద్ధరణకు చర్యలు
- 26నాటికల్లా పంట నష్టంపై నివేదిక ఇవ్వండి
- ఏఐ ఇంటిగ్రేషన్‌తో మెరుగైన ప్రజా సేవలకు ఆస్కారం
- ఆర్టీజీఎస్ సమీక్షలో అధికారులతో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): ప్రస్తుతం ఎల్పీజీ గ్యాస్ సరఫరా సమస్యను ఎదుర్కోవడానికి ప్రత్యామ్నాయ ఇంధనాలవైపు మళ్లడమే సరైన పరిష్కారమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. దీనికి పైప్డ్ నేచురల్ గ్యాస్(పీఎన్జీ), విద్యుత్ పరికరాల వినియోగం పెరిగేలా చూడాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రతీ ఇంటికీ పీఎన్జీ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఎల్పీజీ సరఫరా, అకాల వర్షాలతో తలెత్తిన పంటనష్టంపై సోమవారం క్యాంపు కార్యాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పీఎన్జీ విస్తరణకు 2.34 లక్షల కనెక్షన్లు అందుబాటులో ఉన్నప్పటికీ 60వేలమంది వినియోగదారులు మాత్రమే కనెక్షన్లు పొందారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే దీనిని 100శాతం వినియోగించుకునేలా చూడటంతోపాటు, జిల్లాకు కనీసం 10 వేలకు తగ్గకుండా నూతన కనెక్షన్లు ఇవ్వాలంటూ సీఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. శ్రీకాకుళం-కాకినాడ పైప్ లైన్ పునరుద్ధరణపై కేంద్ర మంత్రికి లేఖ రాయాలని చెప్పారు. ఏపీ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌కు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.వచ్చే కేబినెట్ సమావేశానికి 'నేచురల్ గ్యాస్ పాలసీ ఫర్ ప్రమోషన్ ఇన్ కమర్షియల్ సెక్టార్' విధానాన్ని తీసుకురావాలని చెప్పారు. గ్యాస్ సంక్షోభం విద్యుత్ రంగానికి ఒక అవకాశమని,ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు వంటివి ప్రత్యామ్నాయ వనరుగా వినియోగించేలా చూడాలన్నారు. విద్యా సంస్థలకు, ఆస్పత్రులు, అంగన్వాడీలు, అన్న క్యాంటీన్లు, హోటళ్లకు ప్రాధాన్యతా క్రమంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరిగేలా చూడాలన్నారు. మరోవైపు గత ఐదు రోజులుగా గృహావసరాలకు రోజుకు సగటున 1.8 లక్షల సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. మరో 14,444 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలున్నాయని చెప్పారు. అటు అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో సంభవించిన పంటనష్టం ప్రాథమిక వివరాలపైనా ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. ఈ నెల 26నాటికల్లా పంట నష్టం అంచనా వేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వ్యవసాయంలో జీఎస్డీపీ 40 శాతం, ఉత్పాదన 71శాతం పెరగడంతో పంటల నిర్వహణ, పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలన్నారు.

### ఏఐ సాయంతో తిరుమలలో పెరిగిన దర్శనాలు

టెక్నాలజీ వినియోగించడంతో అన్నింటా మంచి ఫలితాలు వస్తున్నాయని... దీనికి తిరుమలలో పెరిగిన దర్శనాల సంఖ్యనే నిదర్శనమని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. ఏఐ సాయంతో తిరుమలలో క్యూలైన్లు, భక్తుల రద్దీ... నిర్వహణవల్ల నిరీక్షణ సమయం తగ్గిందని, దీంతో 20 శాతం వరకు భక్తులు అదనంగా దర్శనాలు చేసుకునే అవకాశం లభించిందన్నారు. ఇప్పుడు కొండపై ప్రసాదం బావుంది, దర్శనం బావుంది, శ్రీవారి సేవకులు, భక్తుల్లో సంతృప్తి పెరిగిందన్నారు. అత్యాధునిక ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ద్వారా తిరుమల ప్రసాదాల్లో న్యూట్రిషనల్ విలువలు, పదార్థాల క్వాలిటీ చెక్ చేస్తున్నామని, దీంతో భవిష్యత్‌లో కల్తీకి ఆస్కారం ఉండదని సీఎం అన్నారు. ఇదే తరహాలో మిగిలిన శాఖలు మెరుగైన ప్రజా సేవలకు ఏఐ ఇంటిగ్రేషన్‌పై దృష్టి పెట్టాలన్నారు. ఐఓటీ పరికరాలు, సెన్సార్లు, సీసీ టీవీలాంటి వివరాలతో త్వరితగతిన నిర్ణయాలు తీసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. డ్రోన్ల వినియోగం ద్వారా సాగు వ్యయం తగ్గించి, ఉత్పత్తి పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. పొరుగు రాష్ట్రాల్లో డ్రోన్ల వినియోగంపైనా అధ్యయనం జరపాలన్నారు. రాష్ట్రంలో బ్యాండ్ విడ్త్ పెంచేలా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ శాఖలు అవేర్, డేటా వినియోగం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించేలా చూడటం కీలకమన్నారు. సమావేశానికి మంత్రులు కొలుసు పార్థ సారధి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

## దొమ్మేటి వెంకటరెడ్డికి సీఎం చంద్రబాబు నివాళి




అమరావతి (చైతన్య రథం): సామాజిక విప్లవ నాయకులు, శెట్టిబలిజ సంక్షేమ సంఘ స్థాపకులు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. "శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఏర్పాటుతో బలహీన వర్గాల ఆత్మగౌరవ జ్యోతి వెలిగించిన మహనీయులు దొమ్మేటి వెంకటరెడ్డి. ఆయన చేసిన సామాజిక సేవలకు గుర్తుగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే సామాజిక సేవతోపాటు, శెట్టిబలిజల అభ్యున్నతికి కృషి చేసి అందరి గుండెల్లో నిలిచారు. 'చదువుతోనే సాధికారత' అనే సత్యాన్ని, విద్య ప్రాముఖ్యతను ఆరోజుల్లోనే చాటి చెప్పారు. సామాన్యులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి, తన వారందరికీ ధైర్యాన్నిచ్చిన ధీశాలి దొమ్మేటి వెంకటరెడ్డి. ఈ జయంతి వేడుకలవేళ ఆయనను స్మరించుకుని, స్ఫూర్తి పొందుదాం" అని ఎక్స్ వేదికపై పోస్టు పెట్టారు.

## దొమ్మేటి స్మృతికి నివాళి: లోకేష్



అమరావతి (చైతన్య రథం): ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా ఆయన స్మృతికి విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఘన నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్టు పెడుతూ.. "శెట్టిబలిజ సమాజానికి విద్య, ఐక్యత, గౌరవం తీసుకువచ్చిన గొప్ప సామాజిక సంస్కర్తగా దొమ్మేటి వెంకటరెడ్డి గుర్తింపు పొందారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి.. వారి అభ్యున్నతికి విశేషంగా కృషిచేశారు. ఆయన జయంతిని ప్రజాప్రభుత్వం రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తోంది. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి నిరంతరం కృషిచేసిన దొమ్మేటి వెంకటరెడ్డి సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందాం" అని విద్య, ఐటి మంత్రి లోకేష్ పేర్కొన్నారు.





*ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి స్టేట్ బ్యూరో రిపోర్టర్ కేసంనేని పూర్ణ కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం పరామర్శించారు. విజయవాడ పటమటలంకలోని పూర్ణ నివాసానికి వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మంచి జర్నలిస్టును, ఆత్మీయుడుని కోల్పోయానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.*

## విశాఖలో మెటలర్జికల్ ఇన్‌స్టిట్యూట్.. నేరుగా ఉద్యోగాలు: ఆదిత్య మిట్టల్

అనకాపల్లి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపాదన మేరకు విశాఖపట్నంలో ఒక అత్యాధునిక మెటలర్జికల్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేయనున్నట్లు ఏఎంఎన్ఎస్ ఇండియా ప్రతినిధి ఆదిత్య మిట్టల్ ప్రకటించారు. ఇక్కడ విద్యార్థులు మెటలర్జికల్ డిగ్రీలు పొంది, నేరుగా స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగావకాశాలు పొందే వీలుంటుందని సభాముఖంగా ప్రకటించారు. ఈ ప్లాంట్ ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్నామని, ఇందులో



రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అధునాతన సాంకేతికతను వినియోగిస్తామని వివరించారు. "సేఫ్టీ అనేది మా కోర్ వాల్యూ. దీని విషయంలో ఎటువంటి రాజీ ఉండదు" అని ఆదిత్య మిట్టల్ స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా భారీ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌కు సోమవారం శంకుస్థాపన చేసింది. ఈ సందర్భంగా ఆదిత్య మిట్టల్ ఈ కీలక ప్రకటన చేయడం విశేషం.

## 'వారి ధైర్యసాహసాలు మనకు చిరస్మరణీయం'

అమరావతి (చైతన్య రథం): దేశ స్వాతంత్ర్యం కోసం యువవీరులు చేసిన త్యాగాలను స్మరించుకునే గంభీరమైన రోజు అమరవీరుల దినోత్సవమని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు తమ ధైర్యసాహసాలు, అంకితభావంతో చిరస్థాయిగా నిలిచిపోయారు. వారి వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది. మనం ఈరోజు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం గొప్ప త్యాగాల ద్వారా సాధించబడిందని వారి త్యాగం మనకు గుర్తుచేస్తుంది. అంతేకాకుండా, బలమైన, సుసంపన్నమైన దేశాన్ని నిర్మించాల్సిన బాధ్యతను మనపై మోపుతుంది. ఈ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఈ ధైర్యవంతులకు నేను నా వినయపూర్వక నివాళి అర్పిస్తున్నాను" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# ఏఎంఎన్ఎస్ స్టీల్ ప్లాంట్..
# ఏపీపై నమ్మకం, విశ్వాసానికి ప్రతీక

- బ్రాండ్ సీబీఎన్‌వల్లే భారీ ప్రాజెక్టు సాధ్యమైంది
- రికార్డుస్థాయి వేగంతో అనుమతులు తెచ్చాం
- ఒక్క జూమ్ కాల్.. ఏపీ భవిష్యత్తునే మార్చేసింది
- 20నెలల్లో ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్‌గా ఏపీని మార్చాం
- ఏఎంఎన్ఎస్ శంకుస్థాపన సభలో మంత్రి నారా లోకేష్




అనకాపల్లి (చైతన్యరథం): "ఈరోజు ఆర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ చేస్తున్నది కేవలం భూమిపూజ కార్యక్రమం మాత్రమే కాదు, ఇది ఒక విశ్వాసం, నమ్మకంతో కూడిన ప్రకటన. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజా ప్రభుత్వం చెప్పింది చేయగలదని ప్రపంచానికి చాటి చెప్పే ప్రకటన" అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి సమీపంలో ఏఎంఎన్ఎస్ సంస్థ నిర్మించనున్న దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించినసభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఇది స్టీల్ ప్రాజెక్టు గురించి మాత్రమే కాదు, మన బలం, ధైర్యం, నమ్మకం గురించి. ఒకసారి మిమ్మల్ని 2019 జనవరినాటి దావోస్‌కి తీసుకెళ్తాను. అప్పట్లో నేను అదిత్య మిట్టల్‌ని కలవాలని ప్రయత్నించాను. కానీ సమయం ఇవ్వలేదు. టాటా గ్రూప్ నైట్ క్యాంప్‌లో ఆయనను కలిసి ఒక సింపుల్ అభ్యర్థన చేశాను. "ఆంధ్రప్రదేశ్‌లో మీరు ఎందుకు ఇన్వెస్ట్ చేయరు?" అని అడిగాను. ఆయన మర్యాదపూర్వకంగానే "మేము ఇప్పటికే మరో రాష్ట్రాన్ని చూస్తున్నాం" అన్నారు. "మీ నిర్ణయాన్ని గౌరవిస్తాను. అది జరగకపోతే, ఆంధ్రప్రదేశ్ మీకోసం సిద్ధంగా ఉంది" అని చెప్పాను. సంవత్సరాలు గడిచాయి. 2024లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాకు 94శాతం స్ట్రైక్ రేట్‌తో మరో అవకాశమిచ్చారు. మేం మళ్లీ అధికారం చేపట్టిన వెంటనే, ఒక్క రోజు కూడా వృథా చేయకుండా వేగంగా ముందుకు సాగాం. 2024 సెప్టెంబర్ 22 ఆదివారం రాత్రి 8:30గంటలకు ఆదిత్యతో మాట్లాడిన 30 నిమిషాల జూమ్ కాల్, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మార్చేసింది. ఆ కాల్‌తో భారతదేశంలో అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్ ఇన్వెస్ట్‌మెంట్ పొందగలిగాం. ఇది ఆధునిక ఆంధ్రపదేశ్‌లో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు నిదర్శనం" అని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

### ఆ తల్లిమాటలే 20లక్షల ఉద్యోగాల ప్రకటనకు ప్రేరణ

ఆంధ్రప్రదేశ్‌లో నేను 2023లో యువగళం పేరిట 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేశాను. ఆ పాదయాత్రలో లక్షలాది ప్రజలను కలిశాను. ప్రతి సంభాషణ నా మనసులో చెరగని ముద్ర వేసింది. జీడి నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్నపుడు..రోడ్డుపక్కన బజ్జీలు అమ్ముతున్న మోహన అనే మహిళను కలిశాను. ఆమె భర్త మద్యానికి బానిసై చనిపోయాడు. అప్పటినుంచి గత 30ఏళ్లుగా నిర్విరామంగా పనిచేసి, తన ఇద్దరు కొడుకులకు మంచి చదువు చెప్పించింది. ఆమెతో మాట్లాడినప్పుడు, డబ్బు లేదా ఇతర సహాయం అడగలేదు. "ప్రభుత్వంనుంచి ఏమీ అవసరం లేదు... నా పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వండి" అని చెప్పింది. ఆమె మాటలు నాపై బలమైన ముద్రవేశాయి. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని నేను చేసిన ప్రకటనకు ఆమె మాటలే ప్రేరణ. కూటమి ప్రభుత్వం ఏర్పాటై 20నెలలు పూర్తయిన సమయంలో,ఈ భూమిపూజ నా జీవితంలో భావోద్వేగ ఘట్టం. ఆంధ్రప్రదేశ్ యువతకు నేను ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చుతున్నందుకు గర్వంగా ఉంది. ఈ భూమిపూజ అవిశ్రాంత కృషి, ధైర్యం, నమ్మకాలకి దక్కిన ఫలితం. మేము ఇప్పుడు దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీ పడుతున్నాము, భారతదేశంలో నంబర్ 1 ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్‌గా ఏపీని మార్చాం" అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### మా సామర్థ్యానికి మచ్చుతునక

ప్రపంచస్థాయి కంపెనీలను ఆకర్షించి, రికార్డు సమయంలో ప్రాజెక్టులుమొదలుపెట్టే మా సామర్థ్యానికి ఇది మచ్చుతునక. ఏఎంఎన్ఎస్ స్టీల్ ప్లాంట్ మా రాష్ట్రానికి వస్తున్న ముఖ్య ప్రాజెక్టుల్లో ఒకటి. లేటెస్ట్ టెక్నాలజీ, హై-గ్రేడ్ స్టీల్‌పై స్పెషలైజేషన్‌తో ఈ ప్రాజెక్ట్ అనకాపల్లిని ప్రపంచ మ్యాప్‌లో పెడుతుంది. ఏఎంఎన్ఎస్ గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను గ్రీన్ ఎనర్జీ, సస్టైనబుల్ టెక్నాలజీలతో అభివృద్ధి చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రాజెక్ట్‌లో మేంసాధించిన కొన్ని టైమ్‌లైన్‌లు చెప్పాలి. సెప్టెంబర్ 2024లో అదిత్యతో మొదటి జూమ్ కాల్. 2 నెలల్లో ప్రాజెక్టు, ఇన్సెంటివ్స్ అప్రూవ్. 3 నెలల్లో భూమి ఇచ్చాం. ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ క్లియరెన్స్ 11నెలల్లో వచ్చాయి. ఇవి ప్రపంచ స్థాయి టైమ్‌లైన్‌లు -ఇది రికార్డు స్థాయి బిజినెస్ వేగం.



భారతదేశంలో ఇంతటి భారీ స్కేల్ ప్రాజెక్టును అత్యంత వేగంగా సాధించినందుకు గర్వంగా ఉంది. ఇది 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్, రూ.1.35 లక్షల కోట్ల ఇన్వెస్ట్‌మెంట్. లక్ష ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు, ప్లస్ క్యాప్టివ్ పోర్ట్‌తో అదనంగా రూ.11వేల కోట్లకు పైగా ఇన్వెస్ట్‌మెంట్. ఇదీ దీని స్వరూపం" అని లోకేష్ బావోద్వేగంతో ప్రకటించారు.

### బ్రాండ్ సీబీఎన్‌పై నమ్మకంతోనే రాక

ఈరోజు, ఈ ప్రాజెక్టు ఇక్కడికి రావడానికి కారణం ఇన్సెంటివ్స్, భూమి,పాలసీలు కాదు...బ్రాండ్ సీబీఎన్. దశాబ్దాలపాటు ఆయన నిర్మించిన నమ్మకం. 2025 దావోస్‌లో అదిత్య మిట్టల్ చెప్పాడు. "ఇది గణాంకాల గురించి కాదు. సీబీఎన్‌పైన, ఆయన నాయకత్వంపైన, స్థిరమైన అభివృద్ధి సాధనమైన నమ్మకం. అది సీబీఎన్ బ్రాండ్.దశాబ్దాలుగా క్రెడిబిలిటీ నిర్మించిన నాయకుడు. ప్రపంచ ఇన్వెస్టర్లు నమ్మే నేత. ఇది కేవలం హామీలవల్ల కాదు, సామర్థ్యంవల్లే సాధ్యం. నమ్మకంతోపాటు, అలైన్‌మెంట్, పార్ట్‌నర్‌షిప్ కూడా అవసరం" అని లోకేష్ పేర్కొన్నారు.

### డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ వేగానికి సూచిక

ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టి, సమర్థ నాయకత్వంలో భారతదేశం ట్రాన్స్‌ఫర్మేషనల్ గ్రోత్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌కి బలమైన పాలసీ మద్దతునిస్తోంది.నాకు అసాధారణ సపోర్టు అందించిన స్టీల్ మంత్రి హెచ్‌డి కుమారస్వామికి కృతజ్ఞతలు. ఈ ప్రాజెక్టుకు పలు సవాళ్లు ఎదురైనప్పుడు -ఎన్ఎండీసీ కోఆర్డినేషన్, స్లర్రీ పైప్‌లైన్, క్లియరెన్స్‌లువంటి వాటిని ముఖ్యమంత్రి పర్సనల్‌గా శ్రద్ధ తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, పీఎంవోతో సమన్వయం చేసి సాధించారు. ప్రధాని నరేంద్ర మోడీజీ, కేంద్ర స్టీల్ మంత్రి కుమారస్వామికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. స్టీల్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ఇది ప్రారంభం మాత్రమే. ఇది కేవలం సహకారం మాత్రమే కాదు, డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ వేగాన్ని సూచిస్తోంది. ఏపీ ప్రజలవల్లే ఇది సాధ్యమైంది. 25 మంది ఎంపీల్లో 21మంది ఎంపీలను గెలిపించారు. ఈ ప్రాజెక్టు కేవలం ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ కాదు, ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే మరపురాని ఘట్టం. ఫార్మా, ఐటి కంపెనీలు, డేటా సెంటర్లకు ఉత్తరాంధ్ర నిలయంగా మారుతోంది. ఇప్పుడు భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఇక్కడ ఆవిష్కృతమైంది" అన్నారు.

### అభివృద్ధి వికేంద్రీకరణ, సమగ్రాభివృద్ధి మా ధ్యేయం

"ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి మా ధ్యేయం. ఆంధ్రప్రదేశ్‌పై నమ్మకంతో భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చిన లక్ష్మీ మిట్టల్, ఆదిత్య మిట్టల్‌కు ధన్యవాదాలు. హైస్కేల్ ఇన్వెస్ట్‌మెంట్లు కేవలం ఆర్థికపరమైన నిర్ణయాలు కావు, విశ్వసనీయత, నమ్మకంతో కూడుకున్నవి. మాకు మద్దతిచ్చిన ఏఎంఎన్ఎస్ ఇండియా సీఈవో దిలీప్ ఒమన్‌కు, హోంమంత్రి అనితకు ధన్యవాదాలు చెబుతున్నా. గట్టిగా నిలబడ్డారు. నేను ఎప్పుడు ఫోన్ చేసినా స్పందించి అండగా నిలబడతాను, మా ప్రాంతానికి ఒక్క స్టీల్ ప్లాంట్ తీసుకురావాలని నా వెనుక ఉండి నడిపించారు. ఈ భూమిపూజ స్థలంలో నిలబడి మేము ఒకటి నిరూపిస్తున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఎంవోయూలపై సంతకాలు చేయడమే కాదు, వాటిని విజయవంతంగా గ్రౌండ్ చేస్తాం. ప్రాజెక్టులు ప్రకటించడం మాత్రమే కాదు, నిర్మిస్తాం. పెట్టుబడులు ఆకర్షించడమే కాదు, ఫలితాలు సాధిస్తాం" అన్నారు.

### యువతకు ఉద్యోగాల కల్పనే అజెండా

"మా ప్రభుత్వానిది స్పష్టమైన అజెండా. యువతకు 20లక్షల ఉద్యోగాల కల్పన. మేము తెచ్చే ప్రతి పాలసీ, ప్రతి ఇన్వెస్ట్‌మెంట్, ప్రతి రిఫార్మ్ ఉద్యోగాల సాధనకే. యువత ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగానే మా నిర్ణయాలు ఉంటాయి. మా పాలసీలు యువత కలలను సాకారం చేస్తాయి. మేము రాష్ట్రంలో సెక్టార్-బేస్డ్ క్లస్టర్ మోడల్‌తో అభివృద్ధికి బాటలు వేస్తున్నాం. ప్రతి రీజియన్ స్థిరమైన అభివృద్ధి సాధిస్తూ స్కేలబుల్ ఉద్యోగాలు సృష్టిస్తుంది. మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు, ఐటీ హబ్‌లు, ఫార్మా జోన్‌లు, గ్రీన్ ఎనర్జీ కారిడార్లు... ఇలా 22క్లస్టర్లు జాబ్ ఇంజిన్‌గా పనిచేస్తాయి. ఇదే ఆంధ్రప్రదేశ్‌లో అనుసరించే డీసెంట్రలైజ్డ్ డెవలప్ మెంట్, ఇన్‌క్లూసివ్ గ్రోత్ విధానం" అని మంత్రి లోకేష్ వివరించారు.

"మేము కేవలం ఉద్యోగాలు ఇవ్వడమే కాదు, యువతకు మంచి కెరీర్, జీవనోపాధి, భవిష్యత్తును ఇస్తున్నాం. ఇది భారతదేశ అభివృద్ధి మంత్రం. మ్యానుఫ్యాక్చరింగ్ ఇన్వెస్ట్‌మెంట్లు వేగవంతం చేసి, మిలియన్ల యువతకు ఉపాధి కల్పిస్తాం. ఇలాంటి సక్సెస్ స్టోరీలు భారతదేశాన్ని ప్రపంచ మ్యానుఫ్యాక్చరింగ్ క్యాపిటల్‌గా మారుస్తాయి. వేగం ఎంచుకునే కంపెనీలు, ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకుంటాయి. అదిత్య మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నందుకు ధన్యవాదాలు. ఆదిత్య మిట్టల్‌ను ఒకటే కోరుతున్నా. వచ్చే మూడేళ్లలో ఏపీలో లక్ష ఉద్యోగాలు నిరుద్యోగ యువతీ, యువకులకు కల్పించాలి. ప్రత్యేకంగా ఇక్కడున్న రైతులకు నా హృదయపూర్వక నమస్కారాలు. మీరు చేసిన త్యాగంవల్లే ఇక్కడ ఈ రోజు ఈ స్టీల్ ప్లాంట్ వచ్చింది. గతంలో విశాఖ ఉక్కు కోసం చాలామంది పోరాడారు. కానీ మీ మనోభావాల ప్రకారం సీఎం చంద్రబాబునాయుడు మన ప్రాంతానికి ఒక అద్భుతమైన ఉక్కు పరిశ్రమను తీసుకువచ్చారు" అని మంత్రి లోకేష్ భావోద్వేగంతో ప్రకటించారు.



చైతన్యరథం

# దేశీయ ఉత్పాదనకు ఇది చోదకశక్తి




- ఏపీకి స్టీల్ ఎకో సిస్టమ్‌ను సాకారమైంది
- ఉక్కు ఉత్పాదన పెంపును లక్ష్యంగా పెట్టుకున్నాం
- విశాఖ ఉక్కును గాడిలో పెట్టేందుకు సహకరించాం
- ప్లాంట్ ఏర్పాటుతో భారీగా ఉద్యోగ కల్పన
- ఏఎంఎన్ఎస్ శంకుస్థాపనలో ఉక్కు మంత్రి కుమారస్వామి
- చంద్రబాబు పారిశ్రామిక విజన్‌కు బలమైన అడుగు: లక్ష్మీమిట్టల్
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు నిదర్శనం: ఆదిత్య మిట్టల్
- ఉత్తరాంధ్రకు ఏఎంఎన్ఎస్ ఒక వరం: పవన్ కల్యాణ్

అనకాపల్లి (చైతన్య రథం): ఏపీలో చంద్రబాబు–పవన్‌కల్యాణ్ నాయకత్వం అద్వితీయంగా రాణిస్తోంది. రాష్ట్రాన్ని ప్రగతిశీల, పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రంగా సీఎం చంద్రబాబు మార్చారు. తండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేష్ రాణిస్తున్నారు. ఆర్సెలార్ మిట్టల్– నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏపీకి రావటం ఈ ప్రాంతానికి స్టీల్ ఎకోసిస్టమ్‌ను సాకారం చేసిందని కేంద్ర ఉక్కు మంత్రి హెడ్‌డీ కుమారస్వామి అన్నారు. ఏఎంఎన్ఎస్ ప్లాంటు శంకుస్థాపన అనంతరం నిర్వహించిన సభలో మంత్రి కుమారస్వామి మాట్లాడుతూ..



“ప్రధాని మోదీ రూపకల్పన చేసిన 2047 వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా దేశీయ ఉత్పాదన పెరగాలి. జాతీయ ఉక్కు వినియోగ విధానాన్ని అనుసరించి కూడా దేశవ్యాప్తంగా ఉక్కు ఉత్పాదన పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. విశాఖ ఉక్కును గాడిలో పెట్టేందుకు ఉత్పాదన కూడా పెరిగేందుకు కేంద్రం ఆర్థిక సహకారాన్ని అందించింది. విశాఖ స్టీల్ ప్లాంట్ మళ్లీ కుదుట పడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి సహకారాన్ని ఇచ్చింది. ఆర్సెలార్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఉక్కు ఉత్పాదనకు, ఎంఎస్ఎంఈలకు, ఉద్యోగ కల్పనకు ఓ చోదక శక్తిగా మారుతుందని విశ్వసిస్తున్నా. వేగంగా ఈ ప్రాజెక్టు నిర్మితమై ఉత్పాదన ప్రారంభించాలని ఆకాంక్షిస్తున్నాను” అని పేర్కొన్నారు.

### విశాఖ ప్లాంట్.. ఏఎంఎన్ఎస్‌కు కలికితురాయి: లక్ష్మీమిట్టల్


ఏపీలో భారీస్థాయి స్టీల్ పరిశ్రమకు అంకురార్పణ చేయడం ఆనందంగా ఉందని ఆర్సెలార్ మిట్టల్–నిప్పన్ స్టీల్ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ నివాస్ మిట్టల్ వ్యాఖ్యానించారు. ఈ ఏడాది తర్వాత 20 వార్షికోత్సవం నిర్వహించుకుంటున్న ఆర్సెలార్ మిట్టల్ సంస్థకు ఈ ప్లాంట్ ఓ కలికితురాయిగా అభివర్ణించారు.



“నేను జన్మించిన భారతదేశంలో ఈ స్థాయిలో పెట్టుబడులు పెట్టి ప్రపంచస్థాయి ప్రమాణాలతో స్టీల్ ప్లాంట్ నిర్మిస్తున్నాం. ప్రధాని నరేంద్రమోదీ రూపకల్పన చేసిన ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ కార్యక్రమంలో ఇది ఆరంభం మాత్రమే. మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి పరిశ్రమలు, రక్షణరంగ ఉత్పత్తులు ఇలా వేర్వేరు రంగాలకు అవసరమైన స్టీల్ ఉత్పత్తులు తయారవుతాయి. ఏడాదికి 8 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో దేశ అవసరాలకు అనుగుణంగా ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన విజన్‌కు అనుగుణంగా పారిశ్రామిక ప్రగతికి ఈ ప్లాంట్ తోడ్పడుతుందని ఆశిస్తున్నాను” అని పేర్కొన్నారు. పారిశ్రామిక వేత్తల్లో విశ్వాసం నింపేలా ఏపీలోని విధానాలున్నాయని అంటూ.. ఏపీ ప్రగతి సాధించేందుకు తీసుకున్న నిర్ణయాలు అద్భుతమని ప్రశంసించారు. ఈ పరిశ్రమ లక్షమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి ఉద్యోగాలను కల్పించడమే కాదు, నైపుణ్యం అందిస్తుందన్నారు. అనకాపల్లి ప్రాంతానికి ఉపాధి కేంద్రంగా గ్రోత్ ఇంజన్‌గా మారుతుందని అంటూ.. తొలి స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుచేసి ఇప్పటికి 50 ఏళ్లు పూర్తైందని, అనకాపల్లిలో ఏర్పాటు చేసే ప్లాంట్ అత్యాధునిక స్టీల్ ప్లాంట్‌గా నిలిచిపోతుందని అన్నారు. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా పరిశ్రమలో స్టీల్ ఉత్పత్తి చేస్తామని, ఉక్కు పరిశ్రమ సాకారానికి సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. భారత ప్రగతికి ఈ భారీ పరిశ్రమ కీలకంగా మారనుందని ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీమిట్టల్ విశ్వాసం వ్యక్తం చేశారు.

### ఏపీ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు ఇది నిదర్శనం: ఆదిత్య మిట్టల్

సభలో ఆర్సెలార్ మిట్టల్– నిప్పాన్ స్టీల్ సంస్థ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్ మాట్లాడుతూ “ప్లాంట్ ఏర్పాటులో ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం స్పష్టంగా కనిపించింది. స్పష్టమైన విధానాలుంటే ఎంత వేగంగా పనులు సాకారమవుతాయో ఏపీ నిరూపించింది. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడులకు ఏపీపైవున్న నమ్మకానికి పరిశ్రమ అతిపెద్ద ఉదాహరణ. ఈ పరిశ్రమ ద్వారా లక్షలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఈ పరిశ్రమ ఏర్పాటుకు సహకరించిన ప్రభుత్వానికి, రైతులకు, ప్రజలకు అందరికీ ధన్యవాదాలు. విశాఖలోని ప్లాంట్‌నుంచి ముడి ఇనుము ఖనిజ సరఫరా పైప్ లైన్ అనకాపల్లి వరకూ విస్తరిస్తాం.



ఇక్కడ తయారైన ఉక్కు ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేస్తాం. దేశీయ అవసరాలకు సరఫరా చేస్తాం. జాతీయ ఉక్కు విధానంలో భాగంగా జాతీయ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఈ ప్లాంట్ కీలకమవుతుంది. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాల కల్పనకు 2 ఎంఓయూలను కూడా కుదుర్చుకున్నాం. మెటలర్జికల్ రంగంలో కోర్సుల కోసం ఓ ప్రత్యేక ఇనిస్టిట్యూట్‌ను ఏర్పాటు చేయబోతున్నాం. నక్కపల్లిలో ఏర్పాటు చేయబోతున్న పరిశ్రమలో ప్రపంచస్థాయి భద్రతా ప్రమాణాలుంటా యని హామీ ఇస్తున్నాను” అని పేర్కొన్నారు.



## ఉత్తరాంధ్రకు ఏఎంఎన్ఎస్ ఒక వరం: పవన్ కల్యాణ్

దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఉత్తరాంధ్రకు ఒక వరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో పర్యావరణహితమైన అత్యాధునిక స్టీల్ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నందుకు లక్ష్మీనివాస్ మిట్టల్‌కు ధన్యవాదాలు తెలిపారు. అత్యంత తక్కువ ఉద్గారాలతో నిర్మిస్తుండటంపట్ల పర్యావరణ మంత్రిగా హర్షం వ్యక్తం చేశారు. “ఏపీని విశ్వసించి భారీ పెట్టుబడి పెడుతున్నందుకు ప్రత్యేకించి పారిశ్రామికవేత్త లక్ష్మీనివాస్ మిట్టల్‌కు ధన్యవాదాలు. ఏపీకి పెట్టుబడులు రావాలంటే చంద్రబాబులాంటి దార్శనికత, విలువలున్న రాజకీయ నాయకుడు ఉండాలి. గతంలో రాష్ట్రంనుంచి పెట్టుబడులు వెనక్కు వెళ్లిపోయాయి. కానీ ఇప్పుడు అవి వెతుక్కుంటూ వస్తున్నాయి. దేశానికి వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తుండటం హర్షణీయం. కేవలం విజనరీనేత చంద్రబాబు ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. రాష్ట్రాన్ని సమర్థంగా నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తొలిదశలో 8.2 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సామర్థ్యంతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. అత్యంత తక్కువ కాలుష్యం ఉండేలా ఆధునిక టెక్నాలజీ వినియోగిస్తూ ఆర్సెలార్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తోంది. 2014–19 మధ్య రాయలసీమకు కియా పరిశ్రమ రాగానే అక్కడి పరిస్థితులు మారిపోయాయి. ఇప్పుడు అనకాపల్లిలో రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తే ఈ ప్రాంత దశా దిశా మారడం ఖాయం. గత పాలకులు రాష్ట్రంలోని పెట్టుబడులను, పారిశ్రామిక వేత్తలను తరిమేశారు. కేవలం 18 నెలల్లో సాకారమైన ఈ పరిశ్రమ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు నిదర్శనం. గడచిన 21 నెలల్లో పారిశ్రామిక అనుకూల విధానాలు వచ్చాయి. శాంతిభద్రతలు అదుపులోకి వచ్చాయి. అందుకే గూగుల్ డేటా సెంటర్‌లాంటి ఐటీ పరిశ్రమలు వచ్చాయి. ఇది కూటమి ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం. ఈ ఉక్కు పరిశ్రమ చాలామంది పెట్టుబడిదారులకు స్ఫూర్తిగా నిలుస్తుంది” అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



చైతన్యరథం








నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మ, డిప్యూటీ సీఎం పవన్ పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేష్, అనిత, కొండపల్లి శ్రీనివాస్, భరత్, అచ్చెన్నాయుడు, గుమ్మిడి సంధ్యారాణి, కొల్లు రవీంద్ర, ఎంపీ రమేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యేలు, నేతలు. అంతకముందు ఏఎంఎన్ఎస్ ఇండియా ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంవద్ద ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను తిలకించారు. ఏఎంఎన్ఎస్ ఇండియా ప్లాంట్‌కు సంబంధించిన వివరాలు, ఉక్కురంగంలో సంస్థ ప్రగతివంటి అంశాలపై వీడియో ప్రజెంటేషన్‌ను సీఎం చంద్రబాబుతో కలిసి కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు తిరకించారు.




















# శెట్టిబలిజల దైవం దొమ్మేటి వెంకటరెడ్డి





- గత వైసీపీ పాలనలో బీసీలను వెంటపడి వేధించారు
- ఆరు నెలల్లో దొమ్మేటి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం
- శెట్టిబలిజ కమ్యూనిటీ భవనాల నిర్మాణం చేపడతాం
- దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సభలో మంత్రి లోకేష్

విశాఖపట్నం(చైతన్యరథం): "శెట్టిబలిజల దైవం దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి. శెట్టిబలిజ సంక్షేమ సంఘం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. శెట్టిబలిజల్లో చైతన్యం తీసుకొచ్చి హక్కుల సాధనకు ఉద్యమించారు" అని రాష్ట్ర విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ కొనియాడారు. విశాఖపట్నం తెలుగుదేశం కార్యాలయంలో దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ..."శెట్టి బలిజల ఆత్మగౌరవం దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా నివాళి అర్పిస్తున్నాను. దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని ఈరోజు రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నాం. దొమ్మేటి వెంకటరెడ్డి జీవితం మనకుఆదర్శం.బ్రిటిష్ పాలనలో శెట్టిబలిజలు బర్మా వలస వెళ్లారు. వారిలో దొమ్మేటి వెంకటరెడ్డి కూడా ఉన్నారు. నౌకలను అద్దెకు తీసుకొని షిప్పింగ్ బిజినెస్ చేశారు. సమర్ధవంతంగా వ్యాపారం చేసి నౌకకు ఓనర్ అయ్యారు. తర్వాత బర్మాకు మేయర్‌గా పనిచేశారు. శెట్టిబలిజలు బర్మాలో పడుతున్న బాధలు నేరుగాచూశారు.విద్య విలువ అప్పట్లోనే తెలుసుకొని పిల్లల కోసం స్కూళ్లు పెట్టారు. నైట్ స్కూళ్లు ఏర్పాటు చేశారు.బర్మాలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఏర్పాటు చేశారు. అక్కడ ఆర్థికంగా బలపడిన తర్వాత జన్మ భూమికి సేవచేయాలని నిర్ణయించుకుని జన్మభూమికి వచ్చారు.బోడసకుర్రు జమీందార్‌గాఅనేక దానధర్మాలు చేశారు.స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. స్కూళ్లు, కళాశాలలు ఏర్పాటు కోసం దొమ్మేటి వెంకటరెడ్డి తన సొంత భూమిని దానం చేశారు. లైబ్రరీలు స్టార్ట్ చేయడానికి నిధులిచ్చారు" అని గుర్తు చేసుకున్నారు.

## యువగళం హామీని నిలబెట్టుకున్నా

"శెట్టిబలిజల సంక్షేమానికి 2014నుంచి 2019వరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం. కల్లుగీత ఫెడరేషన్, ఆదాయ పథకం, సబ్సిడీ లోన్లు ఇచ్చాం. కల్లుగీత కార్మికులను ఆదుకున్నాం. 2019-24 నడుమ ఏమి జరిగిందో మీరంతా చూశారు. జె-బ్రాండ్స్‌తో కల్లుగీత కార్మికులను ఆర్థికంగా దెబ్బతీశారు. కల్లుగీత కార్మికులపై అనేక కేసులు పెట్టారు. మొన్న జరిగిన ఎన్నికల్లో మీరంతా ఏపీ చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా 94శాతం సీట్లతో కూటమి అభ్యర్థులను గెలిపించారు. ఈరోజు కార్యక్రమం యువగళం పాదయాత్రను గుర్తుకుతెచ్చింది. అప్పట్లో ప్రతిరోజు ఒక సామాజిక వర్గాన్ని కలిశాను. దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని ప్రభుత్వ పండుగగా చేయాలని ఆనాడు శెట్టిబలిజ సోదరులు నన్ను కోరారు. ప్రజాప్రభుత్వం వచ్చాక ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా. దొమ్మేటి వెంకటరెడ్డి గొప్పతనం పాదయాత్రలో తెలుసుకున్నా. యువగళం పాదయాత్ర సందర్భంగా 10శాతం మద్యం షాపులు శెట్టిబలిజలకు ఇస్తామని హామీ ఇచ్చా. ప్రభుత్వం వచ్చాక ఆ హామీ నెరవేర్చా" అని పేర్కొన్నారు.

## వాళ్ళు వేధించారు... మేం ఆదరిస్తున్నాం

"గతంలో ఆదరణ పథకం కింద శెట్టిబలిజలకు పనిముట్లు అందజేశాం. వైసీపీ ప్రభుత్వం శెట్టిబలిజ సోదరులను తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపింది. తన అక్కని ఎందుకు వేధిస్తున్నావని అడిగినందుకు అమర్నాథ్ గౌడ్ అనే చిన్నపిల్లాడిని కొట్టి పెట్రోలు పోసి తగులబెట్టారు. బీసీ సోదరులపై ఇష్టారాజ్యంగా దాడులు చేశారు. అమర్నాథ్ గౌడ్ కేసులో నిందితుడిని ఊరేగించారు. గత ఐదేళ్లు బీసీ సోదరులను రకరకాలుగా ఇబ్బందిపెట్టారు. వారి నాయకుడికి జై చెప్పలేదని పల్నాడులో తోట చంద్రయ్యను కిరాతకంగా చంపేశారు. వారి బిడ్డకు మేం పదిరోజుల్లో ఉద్యోగం ఇస్తాం. ప్రొద్దుటూరులో వైసీపీ నేతలు హతమార్చిన నందం సుబ్బయ్య బిడ్డలను, అమర్నాథ్ గౌడ్ సోదరిని మేం చదివిస్తున్నాం. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా అధిగమించి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఇచ్చిన మాటను నిలుపుకునేందుకు చంద్రబాబు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. ఆయన స్పీడ్‌ను మేం అందుకోలేక పోతున్నాం. శెట్టిబలిజలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణం, చెట్టుపైనుంచి పడిన కార్మికులను ఆర్థికంగా ఆదుకునే బాధ్యత మాది. బోడసకుర్రు బ్రిడ్జికి వెంకటరెడ్డి పేరు పెట్టే విషయమై సీఎంతో మాట్లాడతాం" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## ఆరునెలల్లో వెంకటరెడ్డి విగ్రహం

ఆర్యవైశ్యుల మాదిరిగానే బోడసకుర్రులో దొమ్మేటి విగ్రహం కలిసికట్టుగా ఏర్పాటు చేస్తాం. ఇందుకు టీడీపీ తరపున, ప్రభుత్వం తరపున సాయం అందిస్తాం. అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగులు విగ్రహం 194 రోజుల్లో పూర్తి చేశారు. అదే స్ఫూర్తితో ఆరునెలల్లో దొమ్మేటి విగ్రహం ఏర్పాటు చేయాలి. విగ్రహావిష్కరణకు సీఎం, ఉప ముఖ్యమంత్రి హాజరవుతారని లోకేష్ చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ ముతుకుమిల్లి భరత్, ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ, వెలగపూడి రామకృష్ణ బాబు, బండారు సత్యనారాయణమూర్తి, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రమణ్యం, రెడ్డి అనంతకుమారి తదితరులు పాల్గొన్నారు.















చైతన్యరథం



## విశాఖలో లోకేష్ ప్రజాదర్బార్

# 84వ రోజు వినతిపత్రాల స్వీకరణ

విశాఖపట్నం (చైతన్య రథం): రాష్ట్ర విద్య, ఐటి మంత్రి నారా లోకేష్ విశాఖ టీడీపీ కార్యాలయంలో 84వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. విశాఖ పరిసర ప్రాంతాలనుంచి ప్రజలు పెద్దఎత్తున వచ్చి వినతిపత్రాలు అందజేశారు. తమకు వయో పరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని ఆంధ్రా యూనివర్సిటీ మినిమం టైమ్ స్కేల్ ఉద్యోగులు కోరారు. ఇటీవల విడుదల చేసిన జాబ్ కేలండర్‌లో విద్యుత్ శాఖ ఏఈఈ, జెఎల్ఎం పోస్టులను కూడా కలిపి నోటిఫికేషన్ ఇవ్వాలని పలువురు అభ్యర్థులు విన్నవించారు. కొత్తగా ప్రారంభించబోయే భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో తమ సేవలను ఉపయోగించు కోవాలని విశాఖ ఎయిర్ పోర్టు పోర్టర్లు వినతిపత్రం సమర్పించారు.






















# మిట్టల్ స్టీల్ ప్లాంట్ నవ్యాంధ్రకే తలమానికం

- సీఎం చంద్రబాబు దార్శనికతకు నిదర్శనం
- ప్రత్యక్ష, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి
- దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్
- ఇరవై నెలల్లోనే సాధించిన ఇదో అద్భుత విజయం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అనకాపల్లి(చైతన్యరథం): నవ్యాంధ్రకే తలమానికంగా ఉత్తరాం ధ్రకే మకుటాయమానంగా ఆర్సెల్లార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ సంయుక్త భాగస్వామ్యంతో గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయడం శుభ పరిణామమని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంటు ఏర్పాటుతో లక్ష మందికి ప్రత్యక్ష పరోక్ష విధానంలో యువతకు ఉపాధి దొరక డంతో సుందర సముద్ర తీరాన యువత భవితకు భరోసాగా మారుతుందని పేర్కొన్నారు. మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు కావడం, ఆరువేల ఉద్యోగాలు రావడం కూడా ఉత్తరాంధ్ర యువకులకు ఆశాకిరణంగా ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు మారనుందని తెలిపారు.

### ప్రతిష్టాత్మక కంపెనీల రాకకు మార్గం సుగమం

ఏఎంఎన్ఎస్ ఇండియా రాకతో పరిశ్రమల హబ్‌గా విశాఖ రీజియన్ మారనుండడంతో పాటే పెట్టుబడులకు స్వర్గ ధామంగా నవ్యాంధ్ర రూపుదిద్దుకోవడం ఖాయమని, ఇప్పటికే ఇండస్ట్రీస్ కు క్యాపిటల్ సిటీగా ఉన్న విశాఖ నగరికి ఇది ఒక వరం కానుందని అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు త్వరగా పూర్తయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. ఇప్పటికే విశాఖను ఐటీ హబ్ గా మార్చే క్రమంలో గౌరవ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి అని, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో పాటే, మరికొన్ని ప్రతిష్టాత్మక కంపెనీల రాకకు మార్గం సుగమం అయిందని అన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుబడులు



తీసుకురావడంలో నిరంతరం చేస్తున్న కృషి అమోఘం అని కితాబిచ్చారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ప్రథమ స్థానం లో నిలిపేందుకు చేస్తున్న ప్రతి ప్రయత్నం ఇవాళ సత్ఫలితాలు ఇస్తూ పోటీ ప్రపంచాన నవ్యాంధ్రను అగ్రగామిగా నిలుపుతు న్నాయని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధే కాకుండా సర్వతోము ఖాభివృద్ధికి ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారు. అందుకు తగ్గ కార్యా చరణ వేగవంతం చేయడంతో ఆయన ఎప్పటికప్పుడు సత్ఫలితాలు అందుకుంటున్నారని కితాబు ఇచ్చారు.

### 700 రకాలకు పైగా ఉక్కు ఉత్పత్తులు

దేశంలోనే అగ్రగామి సంస్థలు మన రాష్ట్రం వైపు ఇవాళ చూస్తున్నాయి. ఇందుకు పారిశ్రామిక రంగానికి ప్రభుత్వం ఇస్తు న్న రాయితీలు కారణం. ఏడాది 8.2 ఎంటీపీఏ (మిలియన్ టన్స్ పెర్ యానమ్) ఉత్పత్తే లక్ష్యంగా పనిచేయడంతో ఇక్కడి ఆర్థిక వృద్ధి బాగుంటుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. దేశానికే గర్వ కారణంగా నిలిచే ఈ పరిశ్రమ రాక కారణంగా 700 రకాలకు పైగా ఉక్కు ఉత్పత్తులు తయారు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కంపెనీ ఏర్పాటు మరో చరిత్రకు నాంది అని తెలిపా రు. తొలుత కంపెనీ సారథులు లక్ష్మీ నారాయణ మిత్తల్, ఆదిత్య మిత్తల్‌తో మంత్రి అచ్చెన్నాయుడు సమావేశం అయ్యారు. ఈ ప్రతినిధుల సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు.

# తాగునీరు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి

- అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి
- ఏఆర్టీ భవన నిర్మాణం నాణ్యతతో పూర్తి చేయాలి
- రూ.3.50 కోట్ల టౌన్ హాల్ నిర్మాణం వేగవంతం
- అద్దంకి మున్సిపల్ సమీక్షలో మంత్రి గొట్టిపాటి ఆదేశాలు

అద్దంకి(చైతన్యరథం): మున్సిపల్ పరిధిలో వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం అద్దంకి మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్‌లు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించా రు. అలాగే "స్వచ్ఛంధ్ర-స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తూ గ్రీవెన్స్



కార్యక్రమాన్ని నిర్వహించారు. రూ.3.50 కోట్ల వ్యయంతో భవానీ సెంటర్‌లో నిర్మాణంలో ఉన్న టౌన్ హాల్‌ను పరిశీలించిన మంత్రి, పనుల నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

### రూ.65 లక్షలతో ఏఆర్టీ భవనం నిర్మాణం

అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్యులతో మాట్లాడి అవసరమైన మౌలిక వసతు లపై చర్చించారు. ఆస్పత్రి ప్రాంగణంలో తాత్కాలికంగా నడుస్తున్న ఏఆర్టీ, డయాలసిస్ కేంద్రాలను పరిశీలించారు. రూ.65లక్షల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఏఆర్టీ భవ నాన్ని త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. రోగులకు అవస రమైన సదుపాయాలను తక్షణమే కల్పించాలని మున్సిపల్ కమిష నర్‌కు ఆదేశించారు. అలాగే ఆరోగ్య కేంద్రంలో యుద్ధ ప్రాతిపది కన 10 బాత్రూమ్‌ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.

### దివ్యాంగులకు 21 ట్రై స్కూటీలు పంపిణీ

అద్దంకి నియోజకవర్గంలో విద్యార్థులకు ఇప్పటికే 10,000కు పైగా సైకిళ్లను ఉచితంగా అందించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దివ్యాంగులకు కూడా ట్రై స్కూటీలను పంపిణీ చేస్తూ సహకారం అందిస్తున్నారు. సోమవారం అద్దంకి మున్సిపల్ కార్యాలయంలో 21 మంది దివ్యాంగులకు ట్రై స్కూటీలను పంపిణీ చేశారు. పెద్ది సినిమా నిర్మాత కిలారు వెంకట సతీష్ ప్రొడక్షన్ హౌస్ అయిన వ్రిద్ధి సినిమాస్ సహకారంతో వాటిని అందజేశారు.

# ఎంఎస్ఎంఈలకు భారీ ఊరట

- పూచీకత్తు లేకుండానే రూ.20లక్షల వరకు రుణం
- గడచిన ఏడాదిలో ఆంధ్రప్రదేశ్‌లో 6.37లక్షల మందికి రుణాలు
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రశ్నకు లోక్‌సభలో కేంద్రం సమాధానం

న్యూఢిల్లీ: దేశంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ముఖ్యంగా చిన్నతరహా పరిశ్రమలకు ఊరటనిస్తూ, ఎటువంటి పూచీకత్తు (గ్యారెంటీ) లేకుండా ఇచ్చే రుణ పరిమితిని రూ.10లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచుతున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ నిబంధన ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తుందన్నారు. ఎంఎస్ఎంఈ పథకాలు, రుణాల వివరాలపై లోక్‌సభలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అడిగిన ప్రశ్నకు మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల వారీగా మంజూరైన ఎంఎస్ఎంఈ రుణాల వివరాలను మంత్రి వివరించారు. మహారాష్ట్రలో అత్యధికంగా 15.76 లక్షల పరిశ్రమలకు రుణాలు ఇచ్చామన్నారు. ఉత్తరప్రదేశ్‌లో 11.97 లక్షలు, పశ్చిమ బెంగాల్ 11.69 లక్షలు, తమిళనాడు 11.51 లక్షలు, కర్ణాటక 9.39 లక్షలు, ఆంధ్రప్రదేశ్ 6.37 లక్షలు, తెలంగాణలో 4.94 లక్షల పరిశమ్రలకు రుణాలు ఇచ్చామని చెప్పారు. ఏపీలో గడిచిన ఏడాది 2,36425 మంది రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా వాటిలో 17,667 దరఖాస్తులను తిరస్కరించి మిగిలిన 2,18,758 మందికి ఎంఎస్ఎంఈ రుణాలు అందించినట్టు వివరించారు.

ఎంఎస్ఎంఈల కోసం కేంద్ర ప్రభుత్వం మ్యూచువల్ క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని ప్రవేశపెట్టినట్టు కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి వివరించారు. మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ వారి వ్యాపారాలను వృద్ధి చేసుకోవడానికి రుణాలను పొందడంలో ఈ పథకం రుణదాతలకు క్రెడిట్ గ్యారెం టీ కవర్ అందిస్తుందన్నారు. (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, ఆల్ ఇండియా ఫైనాన్షియల్ సంస్థలు, ఎన్‌బీఎఫ్‌సీలు) కొనుగోలుతో కూడిన వారి ప్రాజెక్ట్‌ల కోసం ఎంఎస్ఎంఈలకు రూ.100 కోట్ల వరకు రుణాల కోసం పరికరాలు/ యంత్రాలు... ఇంకా క్రెడిట్ యాక్సెస్‌ని మెరుగుపరచడానికి పథకాన్ని సవరించామన్నారు. రూ.20కోట్ల వరకు రుణాలపై తమ పరిశ్రమలను బాగా నడుపుకుంటూ తిరిగి చెల్లింపులు చేసే వారికి 75% క్రెడిట్ గ్యారెంటీ కవరేజీ పెంచినట్టు వివరించారు.

### ఏపీలో రుణాల జోరు

కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్‌లో ఎంఎస్ఎంఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే ఆస్కారం కనిపిస్తోందని ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం... 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏపీలో షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల ద్వారా సుమారు 6.37 లక్షల మందికి రుణాలు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్‌బీసీ-ఏపీ) నివేదిక ప్రకారం.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో (2024-25) ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఒక్క యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకే అత్యధికంగా 1,02,207 దరఖాస్తులు రాగా... అందులో 5,777 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయన్నారు. ఇండియన్ బ్యాంకు ద్వారా 43,456 దరఖాస్తులు రాగా వాటిలో 1,729 తిరస్కారమయ్యాయన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 10,468, కెనరా బ్యాంకుకు 39,299 దరఖాస్తులు



అందాయని కేంద్ర మంత్రి అధికారికంగా సమాధానం ఇచ్చారు.

### కీలక పథకాలు-రాయితీలు

ఎంఎస్ఎంఈల కోసం అమలవుతున్న ప్రధాన పథకాలను మంత్రి పంకజ్ చౌదరి వివరించారు. ముద్ర యోజన పథకం (పీఎంఎంవై) గురించి చెప్తూ... దీని కింద ఇచ్చే రుణ పరిమితిని రూ.20లక్షలకు పెంచారన్నారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా 18 రకాల కులవృత్తుల వారికి తక్కువ వడ్డీకే (5%) రెండు విడతల్లో రూ.3లక్షల వరకు రుణం అందిస్తున్నారన్నారు. కొత్త యూనిట్ల స్థాపనకు ఉత్పాదక రంగంలో రూ.50లక్షలు, సేవా రంగంలో రూ.20 లక్షల వరకు ఆర్థిక సాయం అందించేందుకు ఏర్పాటు చేసిన పథకం పీఎంఈజీపీ ద్వారా 15% నుంచి 35% వరకు సబ్సిడీ లభిస్తుందని మంత్రి వివరించారు.

### రుణ మంజూరు ప్రక్రియ వేగవంతం

ఎంఎస్ఎంఈలను దృష్టిలో ఉంచుకుని రుణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేసేలా (రుణాల మంజూరులో జాప్యాన్ని తగ్గించేందుకు) బ్యాంకులు కఠిన గడువులు పాటించాలని ఆర్బీఐ ఆదేశించినట్టు తెలిపారు. తాజా నిబంధనల మేరకు రూ.25 లక్షల లోపు రుణాల దరఖాస్తులపై 14 పనిదినాల్లోగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే రుణాల మదింపు కోసం డిజిటల్ డేటా ఆధారిత 'క్రెడిట్ అసెస్‌మెంట్ మోడ్' (సీఏఎం)ను ప్రవేశపెట్టినట్టు వివరించారు. దీనివల్ల కాగితపు పని తగ్గి తక్కువ సమయంలోనే రుణాల మంజూరుకు అవకాశం కలుగుతుందని చెప్పారు.

# విశాఖ ఉక్కుపై కీలక సమావేశం

**- కేంద్ర మంత్రి కుమారస్వామితో చర్చలు**

**- పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**



విశాఖపట్నం(చైతన్యరథం): కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామితో ఉన్నతస్థాయి సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షు డు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, భూపతిరాజు శ్రీనివాసవర్మ పాల్గొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ వ్యూహం పై జరిగిన సమగ్ర సమీక్షలో స్టీల్ ప్లాంట్ సీఎండీ, శాఖల అధిప తులు, డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముందుగా పల్లా శ్రీనివాసరావు విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ లక్ష్యంతో కేంద్రం చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఆర్థిక ప్యాకేజీని ప్రకటించిన తర్వాత ప్లాంట్ యొక్క కార్యాచరణ, ఆర్థిక పరిస్థితి క్రమంగా మెరుగుపడడాన్ని గమనించిన ఆయన, కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామిని అభినందించారు. సంస్థను లాభాల బాటలో నడిపించడంలో ప్రస్తుత మేనేజ్‌మెంట్, అధికారులను అభినందించారు. సమావేశాన్ని ఉద్దేశించి కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి మాట్లాడుతూ ప్లాంట్ యొక్క ఆర్థిక స్థితిని బలోపే తం చేయడానికి ఉత్పత్తి ఖర్చులను తగ్గించడం ప్రధాన మైనదని నొక్కిచెప్పారు. ఏకకాలంలో సామర్థ్యాన్ని పెంపొందించుకుంటూ కార్యనిర్వహణ వ్యయంపై కఠినమైన నియంత్రణ ఉండాలని అధికారులను ఆదేశించారు. పల్లా శ్రీనివాసరావు స్టీల్ ప్లాంట్‌కు సంబంధించిన అంశాలపై దృష్టి సారించారు. ఉద్యోగుల పెండింగ్ వేతనాల అంశాలను ప్రస్తావించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు దేశ వ్యాప్తంగా బ్రాండ్ ఉందన్నారు. ప్లాంట్‌లో ఉత్పత్తి చేయబడిన ఉక్కు, దాని అత్యుత్తమ నాణ్యత నిర్మాణ రంగంలో విశ్వసనీయ తను సంపాదించిందని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ఉత్పత్తులు మౌలిక సదుపాయాల అభివృద్ధికి నమ్మకమైన వెన్నె ముకగా కొనసాగుతాయని వివరించారు. ప్లాంటును మరింత బలోపేతం చేయడానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం, యాజమాన్యం, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయంతో కూడిన కార్యాచరణతో ప్లాంట్‌ను బలోపేతం చేయడమే కాకుండా లాభా లబాటలో పయనింపచేయవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి

**నివాళులర్పించిన మంత్రి సవిత**



అమరావతి(చైతన్యరథం): శెట్టి బలిజల పితామహుడు దొమ్మే టి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా తాడేపల్లి క్యాంపు కార్యాల యంలో సోమవారం ఆయన చిత్రపటానికి బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవిత పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. శెట్టి బలిజల పితామహుడు, గొప్ప సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం గర్వంగా ఉంది. ఇచ్చి న మాటకు కట్టుబడే నైజం తమ నాయకులు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌ది. హామీకి కట్టుబడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వ హించాలని కూటమి ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేసిందని తెలి పారు. ఇందుకు ధన్యవాదాలు తెలిపారు. అణగారిన వర్గాల అభివృద్ధికి, శెట్టిబలిజ సమాజ అభ్యున్నతికి, విద్యకు కృషి చేసిన మహానీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని ప్రశంసించారు. రాజమండ్రిలో ఆ మహానీయుడి రాష్ట్రస్థాయి జయంత్యో త్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. శెట్టిబలిజ సామాజికవర్గం దొమ్మేటి వెంకటరెడ్డిని దైవంగా భావిస్తుంది. వయోజన విద్య కోసం కృషి చేసిన మేధావి. భారత స్వాతంత్ర్య సంగ్రామంలోనూ తన వంతు పాత్ర పోషించారు. శ్వాస ఉన్నంత వరకూ శెట్టి బలిజల గుర్తింపు నకు, వారిలో ఐక్యతకు కృషిచేసిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌తో

## పరిశ్రమల హబ్‌గా విశాఖ ప్రాంతం



**- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్**

అమరావతి (చైతన్యరథం): ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాకతో విశాఖ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా మారుతోందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, యువ నేత, మంత్రి లోకేశ్ కష్టానికి ప్రతిఫలం ఈ ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అని పేర్కొన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి చరిత్రలో నేడు ఓ గొప్ప మైలురాయి అని అభివర్ణించారు. ఉక్కు రంగంలో రాష్ట్రానికి రూ. 1.36 లక్షల కోట్ల పెట్టుబడితో ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరగనుందని వివరించారు. అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో సోమవారం మధ్యాహ్నం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామితో కలిసి సీఎం చంద్రబాబు ఈ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులతో పాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొనున్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది. ఈ స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా రూ. 11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేయనున్నారు. దీంతో మరో 6వేల ఉద్యోగాలు క్యాప్టివ్ పోర్ట్ ద్వారా రానున్నాయి. ఇక ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది.

### ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌తో

## పరిశ్రమల హబ్‌గా విశాఖ ప్రాంతం

**- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్**

అమరావతి (చైతన్యరథం): ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాకతో విశాఖ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా మారుతోందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, యువ నేత, మంత్రి నారా లోకేశ్ కష్టానికి ప్రతిఫలం ఈ ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అని పేర్కొన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి చరిత్రలో నేడు ఓ గొప్ప మైలురాయి అని అభివర్ణించారు. ఉక్కు రంగంలో రాష్ట్రానికి రూ. 1.36 లక్షల కోట్ల పెట్టుబడితో ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరగనుందని వివరించారు. అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో సోమవారం మధ్యాహ్నం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామితో కలిసి సీఎం చంద్రబాబు ఈ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులతో పాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొనున్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది. ఈ స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా రూ. 11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేయనున్నారు. దీంతో మరో 6వేల ఉద్యోగాలు క్యాప్టివ్ పోర్ట్ ద్వారా రానున్నాయి. ఇక ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది.



### రక్తం పంచుకున్న తల్లిని, చెల్లిని కూడా మోసం చేసిన

# ధన పిశాచి జగన్

**- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి**



మంగళగిరి (చైతన్యరథం): 'ఇంట గెలిచి రచ్చ గెలవాలి అంటారు. కానీ జగన్మోహన్ రెడ్డి ఇంటా, బయటా ఓడిపో యాడు. వచ్చే ఎన్నికల్లో గెలిచి రాష్ట్రాన్ని ఉద్ధరిస్తానని ప్రజలకు మాయమాటలు చెప్తున్నాడు' అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'అబద్ధాలతో అధికారంలోకి రావాలని జగన్ రెడ్డి శతవిధాలా ప్రయత్నిన్నారు. ఇంటి మహిళలకే న్యాయం చేయని ఆయన రాష్ట్రంలో ఉన్న మహిళలని ఉద్దరిస్తాను, సంక్షేమం అందిస్తాను, అండగా ఉంటానని కలబొల్లి కబుర్లు చెప్తున్నాడు. మీ ఇద్దరి చెల్లెళ్లలో ఒకరికి తండ్రిని దూరం చేశావు, ఇంకొరికి ఆస్తిని దూరం చేశావు. తల్లికి కొడుకు ప్రేమను దూరం చేశావు. ఈ రకంగా మీ ఇంట్లో ఉన్న మహిళలకే అన్యాయం చేసి రాష్ట్రంలో ప్రజలకు న్యాయం చేస్తానని రోడ్డెక్కి మాట్లాడితే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. గతంలో ఐదు సంవత్సరాలు మీ తండ్రికి అధికారం ఇస్తే ఆ అధికారాన్ని అడ్డంపెట్టుకుని వేలకోట్లు దోచుకున్నావ్, క్విడ్ ప్రోకోలు చేశావ్. 11 ఈడీ, సీబీఐ కేసుల్లో కోర్టుల చుట్టూ తిరుగుతున్నావు' అన్నారు.

'ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు ప్రజలను అతలాకుతలం చేశారు. అందుకే వారు కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇచ్చి మీ పార్టీని 11 సీట్లకే పరిమితం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు సంవత్సరాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గట్టెక్కించి రాష్ట్రానికి బ్రాండ్ వాల్యూని క్రియేట్ చేస్తూ పెట్టుబడులు సంపద సృష్టించింది. తద్వారా రాష్ట్రంలో ఆదాయం పెరిగి సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే దిశగా కూటమి ప్రభుత్వం కష్టపడుతోంది. ఇంత చేస్తున్నా జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం మానుకోవట్లేదు. ఈ రాష్ట్రాన్ని నేనే ఉద్ధరిస్తానని చెప్తున్నాడు. ఇంకా ఎంత కాలం ప్రజలను నీ అబద్దాలతో మోసం చేస్తావు? అధికార పార్టీ మీద ప్రతిపక్ష పార్టీ రివెంజ్ పాలిటిక్స్ చేస్తారు కానీ నువ్వు నీ కుటుంబం మీద రివెంజ్ పాలిటిక్స్ నడుపుతున్నావ్. ' అని వ్యాఖ్యానించారు.

జగన్‌రెడ్డి ఆర్థిక ఉగ్రవాది, టెర్రరిస్ట్ కన్నా ప్రమాదమని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు, న్యాయ కోవిదులు కూడా చెప్తున్నారు. గత ఐదేళ్లలో ల్యాండ్, సాండ్, వైన్, మైన్, గంజా, డ్రగ్స్ మాఫియా ద్వారా వేల కోట్లు అక్రమార్జన చేశారు. ఒక్క మద్యం కుంభకోణంలోనే రూ. 3,500 కోట్ల అక్రమార్జన చేసినట్టు సిట్ నిర్ధారించింది. విషపూరిత మద్యం తో 30వేల మంది మహిళల మాంగల్యాలు మంటగలిపారు. ప్రజల సొమ్మును దోచుకుని ఎన్నికల్లో పంచిపెట్టి లబ్ధి పొందాలని ప్రయత్నం చేస్తున్నారు.

'తల్లి చెప్పింది తప్పు. చెల్లెళ్లు చెబుతున్నది తప్పు. సీబీఐ ఛార్జ్‌షీట్ తప్పు. ప్రతిపక్షాలు చెప్పేవన్నీ కూడా తప్పు. నేరాలు, ఘోరాలకు 11 సీట్లకే పరిమితం చేసిన ప్రజలది కూడా తప్పు. నేను చెప్పేది మాత్రమే నిజమని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నాడు జగన్. ప్రజలు నిన్ను నమ్మే రోజులు పోయాయి. 2029 ఎన్నికల్లో పులివెందుల్లో కూడా నీ గెలుపు కష్టమే' అని అన్నారు.

'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిపాలన గాడిన పడుతోంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోంది. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తూ ఆనందంగా ఉన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రికీ రాని ఆలోచనతో దివ్యాంగులకూ ఉచిత బస్సు సౌకర్యం కల్పిం చారు. కుటుంబంలో ఉన్న మహిళల ఆక్రందనలే పట్టించుకోని జగన్‌రెడ్డి రాష్ట్రంలో మహిళలకు న్యాయం చేస్తానడం హాస్యాస్పద'మే అన్నారు.

'తన తల్లికి అన్యాయం జరిగిందని పట్టుదలతో 300 రోజులు 3వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఈ రోజు రాష్ట్రంలో ఉన్న ప్రతి చెల్లికి, తల్లికి అండగా నిలిచారు లోకేష్. రాష్ట్రాన్ని ధ్వంసం చేసిన జగన్ ఇప్పుడు ప్రజలకు న్యాయం చేస్తానంటే ఎలా నమ్ముతారు. దేశంలో అత్యధిక అప్పులు చేసిన ముఖ్యమంత్రి జగనే. రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమాన్ని దూరం చేసి వారి సొమ్మును కోట్లలో దండుకున్న వ్యక్తి జగన్. మరో పది సంవత్సరాల్లో కూటమి ప్రభుత్వం అండతో రాష్ట్రం మరో ముంబయిలాగా తయారుకాబోతోంది. జగన్, అతడి అనుచరులు మాట్లాడే విషప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అని తెలుసుకోవాలి' అని శ్రీనివాసరెడ్డి చెప్పారు.

చైతన్యరథం

# వెంకటరెడ్డి ఆశయ సాధనే చంద్రబాబు లక్ష్యం

- రాష్ట్ర పండుగగా జయంతి హర్షణీయం
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- రాజమండ్రిలో రాష్ట్రస్థాయిలో వేడుకలు
- నివాళులర్పించిన మంత్రి, ఎమ్మెల్యేలు




రాజమండ్రి(చైతన్యరథం): స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాల సాధనే సీఎం చంద్రబాబు లక్ష్యమని బీసీ సంక్షేమం, ఆర్థిక బలహీన వర్గాల సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలు శ్లాఘనీయమని, ఆయన జయంతి రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించడం ఆనందకరమన్నారు. రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని సోమవారం రాష్ట్ర పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సవిత ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించా రు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించి కష్టపడి ఎదిగి ప్రజల సమస్యలను తనవిగా భావించి సేవలందించిన మహనీ యుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని కొనియాడారు. ఆయన ఆశ యాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గం లో నడిచి ప్రజాసేవ చేయాలని పిలుపునిచ్చారు.

**త్వరలో బీసీల రక్షణ చట్టం అమలు**

రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీల పక్షపాతి అని తెలిపారు. బీసీ సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. బీసీ రక్షణ చట్టానికి తుది మెరుగులు దిద్ది సిద్ధం చేశామని, త్వరలోనే ఈ చట్టం అమలుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు కట్టుబడి ఉన్నామన్నారు. ఇప్పటికే రాజీవ్ రంజన్ మిశ్రా కమిటీని నియమించాం. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ అందజేయనున్నాం. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలే కల్పనే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ ఉగాది జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు. ఇలా అన్ని రంగాల్లో బీసీలు ముందంజ వేయాలన్నదే సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ, శాసన మండలిసభ్యులు సోము వీర్రాజు మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇస్తోంద న్నారు. శెట్టిబలిజ జాతి గౌరవాన్ని కాపాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేష న్ల ఛైర్మన్లు కుడిపూడి సత్తిబాబు, వీరంకి వెంకట గురుమూర్తి, ఎం.ఈశ్వరరావు, డైరెక్టర్లు జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో శెట్టి బలిజ సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.

# సముద్ర జలాలపై గస్తీకి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

- మత్స్యకారుల సంరక్షణ కోసం చర్యలు
- సమస్యకు శాశ్వత పరిష్కారానికి మాస్టర్ ప్లాన్
- ఏప్రిల్ 15 నుంచి రెండు నెలలు వేట నిషేధం
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు(చైతన్యరథం): రాష్ట్రంలోని తీర ప్రాంత మత్స్యకార సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, శాశ్వత పరిష్కారానికై గట్టి చర్యలకు ఉపక్రమించినట్లు రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ అజితా వేజెండ్ల, శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ తదితర నాయకులతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మత్స్యకార సమస్యలపై సుదీర్ఘంగా సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తీర ప్రాంతంలోని మత్స్యకారులకు చిరకాలంగా పొరుగు రాష్ట్రా లైన తమిళనాడు, పుదుచ్చేరితో సమస్యలు ఉన్నాయి. వాటికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మన రాష్ట్ర మత్స్య సంపదను పొరుగు రాష్ట్రాలకు చెందిన మత్స్యకారులు హై పవర్ బోట్ల సహాయంతో దోచుకుంటున్న నేపథ్యంలో ఇతర రాష్ట్రాలకు చెందిన పట్టుకున్న నాలుగు బోట్లను గుర్తు తెలియని వ్యక్తులు విడుదల చేయించడం చర్చనీయాంశమైంది. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి సముద్ర జలాలపై గస్తీ కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుందని తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఇప్పటికే ప్రయోగాత్మకంగా గస్తీ బోటును పరీక్షించినట్లు చెప్పారు. మెరైన్ పోలీస్, అటవీ, మత్స్య శాఖ, అగ్నిమాపక శాఖ లకు చెందిన అధికారులతో రెండు బోట్లు 24/7 విధానంలో సముద్రంలో ఏప్రిల్ 14 వరకు గస్తీ తిరుగుతాయని తెలిపారు. ఏప్రిల్ 15 నుంచి రెండు నెలల పాటు వేట నిషేధం అమల్లోకి వస్తున్నందున ఈలోపు మత్స్యకా రుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. అందుకనుగుణంగా ముఖ్యమంత్రి ఆదేశాలతో రాష్ట్రస్థాయి ప్రత్యేక బృందం మంగళ వారం జిల్లాకు రానుందని వివరించారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక బృందంతో సమావేశమై చర్చించి ప్రభుత్వానికి ఆచరణాత్మక నివేదిక సమర్పిస్తుందని చెప్పారు. మూడు రాష్ట్రాల చెందిన సమస్య అయినందున కేంద్రా నికి సైతం నివేదిక అందించి శాశ్వత పరిష్కారం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నాయకులు గిరిధర్‌రెడ్డి, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ శాంతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎర్ర బంగారం రైతులకు ఊరట

**మిర్చికి క్వింటాకు సగటున రూ.20 వేలు**



అమరావతి (చైతన్యరథం): మిరప రైతు ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో దారుణంగా కుంగిపోయాడు. 90 శాతం మంది అప్పుల ఊబిలో కూరుకుపోయి ఇక సాగు చేయలేమంటూ కొందరు వైదొలిగారు.. మరికొందరు సాగు తగ్గించుకున్నారు. ఈ ఏడాది ధర లేకుంటే కాడి కింద పడేయాల్సిన దుస్థితి. ఈ సమయంలో జనవరి నుంచి మిరప ధరల్లో పెరుగుదల మొదలైం ది. క్వింటాలుకు సగటున రూ.20 వేల వరకు దక్కుతోంది. జనవరి నాటి ధరతో పోలిస్తే క్వింటాలుకు సగటున రూ.5 వేలు పైగానే పెరిగింది. డిమాండ్ నేపథ్యంలో వ్యాపారులు గ్రామాలకు వెళ్లి అక్కడే రైతుల నుంచి నేరుగా కొంటున్నారు. నాలుగైదేళ్లు గా నష్టాలు చవిచూసిన మిరప రైతుకు ఈ ఏడాది మార్కెట్ కాస్త ఉరటనిచ్చింది. శీతల గోదాముల్లో సరకు క్రమంగా తగ్గుతోంది. గుంటూరు మార్కెట్ యార్డుకు గత మంగళవారం 1.29 లక్షల బస్తాలు అమ్ముడుపోయాయి.

**సన్న రకాలకూ డిమాండే**

ఈ ఏడాది ఏపీలోనే కాదు..తెలంగాణ, కర్ణాటక, గుజరాత్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోనూ మిరప సాగు తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ ఉండటంతో జనవరి నుంచి ధరల్లో పెరుగుదల మొదలైంది. గతేడాది రూ.10వేల లోపు అమ్మిన మిర్చి రకాలకు నేడు రూ.20 వేలకు పైగా పలుకుతోంది. జనవరిలో అన్ని రకాలకు ధరలు పెరిగినా సన్నరకాలకు అంతగా డిమాండ్ లేదు. అయితే ఈ రకం నిల్వలు తగ్గిపోవడంతో ప్రస్తుతం వ్యాపారులు కొనేందుకు పోటీ పడుతున్నారు. జనవరి. ఫిబ్రవరిలో రూ.15 వేలు ఉన్న తేజ ధర ప్రస్తుతం రూ.19,500కు చేరింది. తాలు ధరలు క్వింటాలుకు రూ.10 వేలకు పైనే ఉన్నాయి. ధరలు ఆశాజనకంగా ఉండటంతో రైతులు మిరప కోసిన వెంటనే అరబెట్టి అమ్మేస్తున్నారు.

శీతల గోదాముల్లో 40 లక్షల బస్తాలు నిల్వ ఉండగా, వాటిలో పాత మిర్చి 10 లక్షల వరకు ఉండొచ్చని అంచనా. రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో 5 లక్షల బస్తాలు ఉన్నాయి. ధరలు అనుకూలించడంతో ఏసీలకు అంచిన మేర సరకు రాకపోవచ్చని శీతల గోదాముల యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సురేంద్రబాబు చెబుతున్నారు.

వాస్తవానికి గతంతో పోలిస్తే మిరప సాగుకు పెట్టుబడులు భారీగా పెరిగాయి. అన్ని ఖర్చులూ కలిసి ఎకరాకు రూ.4 లక్షల వ్యయమవుతోంది. ఎకరాకు 25 క్వింటాళ్ల దిగుబడి వస్తే సగటున క్వింటాలుకు రూ.18 వేల ధర లభిస్తే... రూ.4.50 లక్షల వరకు చేతికొస్తోంది.

గతేడాది అధిక శాతం రకాల మిరప ధరలు క్వింటాలుకు రూ.9 వేల నుంచి రూ.10 వేల లోపే. ధర దక్కకపోవడంతో సన్నరకం మిరప సాగు ఉత్పత్తి 50 శాతం తగ్గింది. నల్లతామర ఉద్ధృతి పెరగడంతో వారానికి మూడు, నాలుగు సార్లు పిచికారి చేయాల్సి వచ్చింది. జెమిని వైరస్ ప్రభావమూ పెరిగి పెట్టుబడు లు భారీగా పెరిగాయి.

# 108 సిబ్బంది సమయస్ఫూర్తి

- పోలీసులకు తప్పిన ప్రాణాపాయం
- శ్వాసకోస సమస్యతో ఉన్న వృద్ధుడికి పునర్జన్మ




నంద్యాల(చైతన్యరథం): పదో తరగతి పరీక్షల బందోబస్తు విధులకు వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురైన ఇద్దరు పోలీస్ సిబ్బం దికి 108 అత్యవసర సేవలు అండగా నిలిచాయి. అత్యంత క్లిష్ట సమయంలో సకాలంలో స్పందించి వారికి ప్రాథమిక చికిత్స అందించి ప్రాణాపాయం నుంచి తప్పించాయి. నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం గుళ్లదుర్తి సమీపంలో సోమవారం ఉదయం ఒక కారు వేగంగా వస్తూ మోటారుసైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్లు తీవ్రంగా గాయపడ్డారు. వీరు నొస్సంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు విధులు నిర్వహించేందుకు వెళుతుండగా ఈ విషాదం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 నంబర్‌కు సమాచారం అందించారు. కాల్ అందిన వెంటనే కోవెలకుంట్ల బేస్ పాయింట్ నుంచి 108 అంబులెన్స్ నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకుంది. తీవ్ర రక్తస్రావం అవుతున్న క్షతగాత్రులకు 108 ఈఎంటీ, పైలట్ అత్యంత నైపుణ్యంతో ప్రాథమిక చికిత్స అందించి పరిస్థితిని నిలకడగా మార్చారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం వారిని కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. "ప్రతి ప్రాణం విలువైనదే" అన్న ధ్యేయంతో పనిచేస్తున్న 108 సిబ్బంది సమయ స్ఫూర్తిని ఉన్నతాధికారులు అభినందించారు.

**శ్వాసకోస సమస్యతో ఉన్న వృద్ధుడికి పునర్జన్మ**

విశాఖపట్నం: రాష్ట్రంలో 108 అత్యవసర సేవలు మరోసారి ప్రాణదాతగా నిలిచాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక వృద్ధుడిని 108 వైద్య సిబ్బంది తమ వృత్తి నైపుణ్యంతో కాపాడి ప్రజల మన్ననలు పొందారు. సింహగిరి ప్రాంతానికి చెందిన కె.ఆదినారా యణ (70) అనే వ్యక్తి సోమవారం ఉదయం తీవ్రమైన శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతూ స్పృహ కోల్పోయారు. సమా చారం అందిన వెంటనే సింహగిరి లొకేషన్‌కు చెందిన 108 అంబులెన్స్ పైలట్ ఎస్.నాగరాజు, ఈఎంటీ సిహెచ్.రామారావు సంఘటనా స్థలానికి చేరుకుని రక్తపోటు 150/100 కు పెరిగి ఉండటాన్ని, శరీరంలో ఆక్సిజన్ స్థాయి 70 శాతానికి పడిపోవ డాన్ని గుర్తించారు. అంబులెన్స్‌లోనే రోగికి అత్యవసర ఆక్సిజన్ సపోర్ట్ అందిస్తూ ప్రాథమిక చికిత్స ప్రారంభించడంతో ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలోనే ఆక్సిజన్ స్థాయి 85 శాతానికి పెరిగి రోగి పరిస్థితి నిలకడగా మారింది. అనంతరం రోగిని మెరుగైన వైద్యం కోసం సింహగిరి హాస్పిటల్‌లో చేర్పించారు. సకాలంలో స్పందించి తమ కుటుంబ సభ్యుడి ప్రాణాలను కాపాడిన 108 సిబ్బందికి వృద్ధుడి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# వంటగ్యాస్ లభ్యతపై ఆందోళన వద్దు

- ఇండక్షన్ స్టవ్స్, పైప్‌గ్యాస్ వినియోగంపై దృష్టి
- పీఎన్‌జీని ప్రోత్సహించాలని సీఎం ఆదేశించారు
- 31లోగా పంట నష్టం నివేదికలు పంపాలి
- నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం
- మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధరలు
- వాట్సప్ గవర్నెన్స్‌తో మెరుగైన సేవలు
- సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి (చైతన్యరథం): మధ్యప్రాశ్చంలో యుద్ధవాతావరణ నేపథ్యంలో వంట గ్యాస్ సరఫరాపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వంట గ్యాస్ కొరతను అధిగమించేందుకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాల యంలో సోమవారం ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబా బు పలు అంశాలపై దిశానిర్దేశం చేసిన వివరాలను సచివాలయం ప్రచార విభాగంలో మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భాంగా మంత్రి మాట్లాడుతూ గ్యాస్ కొరతను అధిగమిం చడానికి ప్రత్యామ్నాయ మార్గాలైన ఇండక్షన్ స్టవ్‌లు, పైప్ లైన్ గ్యాస్ కనెక్షన్లు పెంచడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారు లకు దిశానిర్దేశం చేశారు. ఇండక్షన్ స్టవ్‌లను వాడేలా చేయడం, కంపెనీలు వాటి ఉత్పత్తి పెంచేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పైప్‌లైన్ గ్యాస్ సరఫరా విధానాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పైపులైన్ గ్యాస్ కోసం పైప్‌లైన్ల ఏర్పాటుకు నిబంధనల పాటిస్తూ 24 గంటల్లో అవసరమైన అన్ని అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఎందుకంటే పైప్‌లైన్ గ్యాస్ సరఫరాకు తక్కువ వ్యయం అవుతుం దని, కాలుష్యం కూడా తగ్గుతుందని, సిలిండర్ గ్యాస్‌తో పోల్చితే ధర కూడా తక్కువ ఉంటుందని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా వంటగ్యాస్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

### 26 నాటికి నష్టం అంచనా వేయాలి

అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకు ముందుగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టూల్స్ ద్వారా 57 రకాల అప్‌డేట్స్ ఇచ్చి నష్టం తీవ్రత తగ్గించినట్లు చెప్పారు. అకాల వర్షాల పంటనష్టం అంచనాలను ఈనెల 26 నాటికి పూర్తి ఆ వివరాలను ఈ నెల 27 నుంచి 29 వరకూ రైతు సేవా కేంద్రాల్లో డిస్ప్లే చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఈనెల 31 నాటికి పంట నష్టం వివరాలు ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించినట్టు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక సమాచారం మేరకు 13 వేల మంది వ్యవసాయ రైతులు, 1800 మంది ఉద్యానవన రైతులు అకాల వర్షాలతో నష్టపోయారని తెలుస్తోందని, 9981 హెక్టార్లలో వ్యవసాయ, 1381 హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం జరిగింద న్నారు. పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు.

### మొక్కజొన్నకు పరిహారం రాబడతాం

మొక్క జొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో పంట దిగుబడి పెరగటం, ఇథనాల్ ప్యాక్టరీలు మొక్కజొన్న కొనుగోళ్లు తగ్గించడం వంటి కారణాలతో ధర తగ్గిందన్నారు. మొక్క జొన్న రైతులకు న్యాయం జరిగేలా కేంద్రం నుంచి నష్ట పరిహారం రాబట్టేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని మంత్రి తెలిపారు. ఐవీఆర్ఎస్ ద్వారా శాఖల పనితీరును అంచనా వేస్తూ నివేదికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. సాంకేతి కతను వినియోగించి ప్రజల సమస్యలు సత్వరం పరిష్కారించేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం ఆదేశించారన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌ను ఎక్కువగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.




సాంకేతికత సాయంతో పుణ్య క్షేత్రాల్లో ఎక్కువ మంది దర్శనాలు చేసుకోగలుగుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్‌లో 1000 వరకూ సేవలు అందుబా టులో ఉంచామని ప్రజలు వాట్సప్ గవర్నెన్స్ సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల కోసం 10 లక్షల వరకు దరఖాస్తులు అందాయని, వాటిలో 6.5 లక్షల నుంచి 7 లక్షల వరకు దరఖాస్తులు అర్హత కలిగినవిగా అధికారులు గుర్తించారని తెలిపారు. పీఎంఏవై 2.0 పథకంలో భాగంగా ఇళ్లు లేని వారికి ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# ప్రతి రైతునూ ఆదుకుంటాం

- నష్టపోయిన ప్రతి సెంటుకూ పరిహారం
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- దెబ్బతిన్న పంటల ప్రత్యక్ష పరిశీలన
- రెండు రోజుల్లో నివేదికకు ఆదేశం



ఆత్మకూరు(చైతన్యరథం): పంట నష్టపోయిన ప్రతిఒక్క రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుందని, ప్రతి సెంటు భూమికి నష్టపరిహారం చెల్లిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హామీ ఇచ్చారు. అనంతసాగరం మండలంలోని చిలకలమర్రి, కామిరెడ్డిపాడు, మంగుపల్లి గ్రామాల్లో ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి, పత్తి, మిరప తదితర పంట లను మంత్రి రైతులు, అధికారులతో కలిసి స్వయంగా పరిశీ లించారు. చేతికి వచ్చిన పంట పూర్తిగా నష్టపోయిందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేయగా వారికి భరోసా ఇచ్చి ఓదార్చారు. అనంతరం అనంతసాగరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో వ్యవసాయ, ఉద్యానవన, రెవెన్యూ శాఖల అధికారులు పంట నష్టం వివరాలను మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం కారణంగా అనంతసాగరం, మర్రిపాడు, కలువాయి, రాపూరు, సీతారాంపురం, లింగసముద్రం మండలాల్లోని 21 గ్రామాల్లో 1469 మంది రైతులు సుమారు 1289 హెక్టార్లలో పంటలను నష్టపోయినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేసినట్లు తెలిపారు.

రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో తక్షణ మే కచ్చితమైన ఎన్యూమరేషన్ పూర్తి చేసి నివేదికను కలెక్టర్‌కు అందించాలని అధికారులకు ఆదేశించారు. సకాలంలో నష్టపరి హారం అందిస్తామని పేర్కొన్నారు. కౌలు రైతులను కూడా ఆదు కుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబా బు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడులతో పంట నష్టం అంశంపై చర్చించామని, రైతులకు సహాయం చేయడంలో వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ శాఖ అధికారి నర్సోజిరావు, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఆర్డీవో పావని, తహసీల్దార్ పద్మజ, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

### శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీని

# ఉత్తమ ప్రయోగశాలగా తీర్చిదిద్దాలి

**- టీటీడీ జీఈవో డాక్టర్ శరత్**




తిరుపతి (చైతన్యరథం): టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీని ఉత్తమ మైన ప్రయోగశాలగా అభివృద్ధి చేయాలని జేఈవో (వైద్యం, విద్య) డాక్టర్ ఎ.శరత్ అధికారులకు సూచించారు. సోమవారం ఆయన శ్రీనివాస మంగాపురం సమీపంలోని నరసింగాపురంలో ఉన్న ఫార్మసీని సందర్శించారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ 19 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఫార్మసీలో సమగ్రంగా హెర్బల్ మెడిసిన్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. రోగాలకు అవసరమైన మందులు, వాటికి అవసరమైన మొక్కలు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులు, బయట నుంచి తీసుకొస్తున్న ఔషధ మొక్కల వివరాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. బయట నుంచి ఔషధ మొక్కలపై ఆధాపడే విధానాన్ని తగ్గించి, ఫార్మసీ భూమిలోనే ప్రణాళికాబద్ధంగా మొక్కలను పెంచి, అవసరమైన ముడి పదార్థాలను ఇక్కడే మరింత నాణ్యంగా ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫార్మసీ భూమిని పూర్తిస్థాయి లో వినియోగంలోకి తీసుకువచ్చి హెర్బల్ మెడిసిన్ ప్లాంట్‌గా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రస్తు తం పెంచుతున్న మొక్కలు, బయట నుంచి తెచ్చే మొక్కల వివరాలు సేకరించి... వాటిని ఎంతవరకు తగ్గించవచ్చో ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ భూమిని ప్రయోగశాలలా అభివృద్ధి చేసి ఆకులు, వేర్లు, చెక్కలు వంటి ఔషధ భాగాలకు అవసరమైన మొక్కలను ఇక్కడే పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్ష అనంతరం ఫార్మసీలో తయారు చేస్తున్న ఉత్పత్తులను, యంత్రాల పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏపీ ఔషధ, సుగంధ ద్రవ్యాల బోర్డు సీఈవో ఎ.చంద్రశేఖర్, ఫార్మసీ ఇన్‌చార్జి డాక్టర్ రేణుదీక్షిత్, ఎస్ఈ నరసింహ మూర్తి, డీఈ దామోదర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### మార్చి 31, ఏప్రిల్ 1 తేదీల్లో తిరుమలలో

# తుంబురుతీర్థ ముక్కోటి

### ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో సమీక్ష



తిరుమల (చైతన్యరథం): ఈ నెల 31, వచ్చే నెల ఒకటి తేదీల్లో తిరుమలలో తుంబురు తీర్థ ముక్కోటి జరగనుంది. ఈ నేపథ్యంలో భక్తుల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై తిరుమల పద్మావతి అతిథిగృహంలోని గల సుధర్మ సమావేశ మందిరంలో సోమవారం టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి సమీక్షించారు.

**ముఖ్యాంశాలు:**

*తుంబురు తీర్థానికి మార్చి 31వ తేదీ ఉదయం ఆరు నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ ఉదయం పది గంటల వరకు భక్తులను అనుమతిస్తారు.*

*పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, తాగునీటిని 100 మంది శ్రీవారి సేవకుల ద్వారా పంపిణీ చేస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారా మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచుతారు.*

*తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండడంతో 60 ఏళ్ల పైబడిన వృద్ధులు, గుండె, శ్వాసకోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు.*

*భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకు రాకూడదు.*

*పోలీసు శాఖ, అటవీ శాఖ, టీటీడీ విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుంచి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని ఉంచి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు.*

*తీర్థానికి వెళ్లే మార్గంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గోగర్భం డ్యామ్ సర్కిల్ నుంచి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తారు. ప్రైవేట్ వాహనాలకు అనుమతి ఉండదు.*

*ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాలని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది.*

# గొప్ప సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి

**ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం సముచితం: జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం సముచిత గౌరవం ఇచ్చిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం సరైన నిర్ణయమన్నారు. పాలకొల్లులో సోమవారం ఆయన ఆధ్వ ర్యంలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు నిర్వ హించారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్లోని వెంకటరెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఇతర నాయకులతో కలిసి మంత్రి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. నిరుపేద మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు అందజేశారు.

అనంతరం మంత్రి రామానాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర్య సముపార్జన కోసం, భారతదేశాన్ని దాస్య శృంఖలాల నుంచి విముక్తి చేయడానికి పోరాడిన మహనీయుల్లో వెంకటరెడ్డి ఒకరని కొనియాడారు. అస్పృశ్యత నిర్మూలన, సమానత్వం కోసం మహాత్మా గాంధీ కంటే ముందే ఉద్యమించిన దూరదృష్టి కలిగిన నాయకుడని తెలిపారు.

కోనసీమలోని బోడసకుర్రులో జన్మించిన వెంకటరెడ్డి బర్మాలో వ్యాపారాలు చేసి సంపన్నుడిగా ఎదిగినా సమాజంలో ఉన్న అసమానతలను చూసి సేవా మార్గాన్ని ఎంచుకున్నారని వివరించారు. విద్యాభివృద్ధి కోసం 1905లోనే "శెట్టిబలిజ సంక్షేమ సంఘం" స్థాపించి, పాఠశాలలు, గ్రంథాలయాలు, రాత్రి పాఠశాలలు ప్రారంభించి వయోజన విద్యకు ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేశారు. బ్రిటిష్ పాలనలో స్వాతంత్ర్య ఉద్యమానికి తన వంతు కృషి చేసి అరెస్టు కూడా ఎదుర్కొన్నారని మంత్రి తెలిపారు. సమాజ చైతన్యానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.

మంత్రి లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు దొమ్మేటి వెంకటరెడ్డి సేవలకు గుర్తింపునిస్తూ ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షణీయమన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్న టీడీపీ సమర్థులకు సరైన గౌరవం ఇస్తుందన్నారు. బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ శెట్టిబలిజ సామాజికవర్గానికి వెంకటరెడ్డి దైవం అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ్‌సారధి, పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, మామిడిశెట్టి పెద్దిరాజు, కడలి గోపాలరావు, కర్నేన గౌరునాయుడు, రుద్రరాజు సత్యనారాయణరాజు, అంగర చిన్నా, పీతల శ్రీనివాస్, పీతల ఆనంద్, కొల్లు పవన్, ముప్పిరి సత్యనారాయణ, మేడిశెట్టి కేశవ, బురాబత్తుల రాంబాబు, ధనాని సూర్యప్రకాష్, చినిమిల్లి గణపతి, మీసాల రాము, ఇంటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న వెంకటేశ్వరుడి మూలవిగ్రహ ప్రతిష్ఠ

**- పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



తంబళ్లపల్లి(చైతన్యరథం): అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట మండలం గొల్లపల్లి గ్రామం దేవళం గడ్డలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో మూల విగ్రహ ప్రతిష్ఠ, మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

చిన్న మండెం మండలం బోరెడ్డిగారిపల్లిలో మంత్రి స్వగృహం లో సోమవారం ఉదయం ప్రజా దర్బార్ జరిగింది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# వాలంటీర్ల సాయంతో భూ కబ్జాకు యత్నం

- **వైసీపీ నేతలపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు**
- **పీర్ల చావిడి 'మాన్యం' భూమి కబ్జా... అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని వినతి**
- **బరి తెగించిన భూ బకాసురులు... 9 సెంట్ల స్థలం కోసం దాడి**
- **అర్జీలు స్వీకరించిన మాజీ మంత్రి, ఏపీ ఉమెన్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ రాజశేఖర్**
- **సమస్యల పరిష్కారానికి కృషి**



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజా వినతుల పరిష్కారం వేదిక నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వారి నుంచి మాజీ మంత్రి, ఏపీ ఉమెన్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్.రాజశేఖర్ వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

అనంతపురం జిల్లా గుత్తి మండలం కొజ్జేపల్లి గ్రామానికి చెందిన పెద్ద శ్రీనివాసులు అర్జీ ఇది... మార్నెపాలం గ్రామంలోని సర్వే నెం.4-3లో నా తండ్రి నుంచి వారసత్వంగా సంక్రమించిన 7.44 ఎకరాల భూమి ఉంది. దాన్ని నా ఇద్దరు కుమారులకు ఒక్కొక్కరికి 2.22 ఎకరాల చొప్పున పంపిణీ చేయగా, మిగిలిన భూమి నా పేరిట ఉంది. గత ప్రభుత్వంలో వైసీపీకి చెందిన మహేష్, శంకర్, లింగం, ఆంజనేయులు, లింగన్న, నాగరాజు, భీమలింగ, ఆదినారాయణ తదితరులు వాలంటీర్లతో కలిసి ఈ భూమిని అక్రమంగా బ్లాక్ లిస్ట్‌లో పెట్టించారు. నా భూమిని కావాలనే వేరే సర్వే నెంబర్లోకి మార్చారు. ఎనిమిది ఎకరాలు ఉన్నట్టు తప్పుడు రికార్డులు సృష్టించారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు.

నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం కానాల గ్రామానికి చెందిన అబ్దుల్ మజీద్ వినతి... మా ఊళ్లో సర్వే నెం.141లో మొత్తం 11.20 ఎకరాల ఈనాం (మాన్యం) భూమి వుంది. ఇందులో గతంలో జడ్పీ హైస్కూలుకు 6.60 ఎకరాలు, ప్రభుత్వ రోడ్డుకు 0.56 ఎకరాలు పోగా మిగిలిన 4.40 ఎకరాల భూమి పీర్ల చావిడి బాగోగుల కోసం కేటాయించబడింది. మా పూర్వీ కులు ఈ భూమిని సాగు చేస్తూ ఆ ఆదాయంతో చందమామ అసుర్‌ఖానా పీర్ల చావిడి నిర్వహణ, పండుగ ఖర్చులు చూసుకునేవారు. నా తండ్రి మరణానంతరం గ్రామానికి చెందిన గుండం శేషిరెడ్డి 4.40 ఎకరాల మాన్యం భూమిని కబ్జా చేసి సాగు చేసుకుంటున్నాడు. ప్రస్తుతం అబ్దుల్ మజీద్ ముత్తవల్లిగా ఉంటూ సొంత ఖర్చులతో, భక్తుల చందాలతో పీర్ల చావిడి నిర్వహిస్తున్నాడు. ప్రతిఏటా పీర్ల పండుగకు సుమారు రూ.50 వేలు ఖర్చవుతోంది. ఆదాయం ఇచ్చే మాన్యం భూమి పరాయి వ్యక్తుల చేతుల్లో ఉండడంతో ఆర్థికంగా చితికిపోతున్నాం. పీర్ల చావిడికి సేవ చేయడం మా కుటుంబ ధర్మం. కానీ ఆదాయ వనరులైన మాన్యం భూమి కబ్జాకు గురికావడంతో నిర్వహణ కష్టతరమవుతోంది. బాధ్యులపై చర్యలు తీసుకోండి.

కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం రామానగరం గ్రామానికి చెందిన దాసు రామకృష్ణ అర్జీ... 'మా గ్రామానికి చెందిన బొమ్ము ఏసు, బొమ్మ శివశంకర్, పొందన పోతురాజు, మరికొందరు వ్యక్తులు కలిసి నాపై అత్యంత క్రూరంగా దాడి చేశారు. రెండు కాళ్లు విరిగిపోగా వారు ఇద్దరు మైనర్లతో నా తల పగులగొట్టించారు. దీంతో నేను వికలాంగుడిగా మారి నరకయాతన అనుభవిస్తున్నాను. ఇంతటి దారుణం జరిగినా స్థానిక పోలీసులు నాకు న్యాయం చేయాల్సింది పోయి దాడికి పాల్పడ్డవారికే కొమ్ముకాస్తున్నారు. నాకున్న 9 సెంట్ల స్థలాన్ని ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతోనే ఈ దాడులు చేస్తున్నారు. వారికి తహసీల్దారు కూడా సహకరిస్తున్నారు.

అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలం నాయని చెరువుకు చెందిన శ్రీనివాసులు అభ్యర్థన... మా గ్రామంలో సర్వే నెం.105లో 2.15 ఎకరాల భూమిని 14.9.2021న అప్పటి ప్రభుత్వ రికార్డుల ప్రకారం కొండమర్ల అశ్విని అనే వ్యక్తికి విక్రయించారు. ఇటీవల నిర్వహించిన రీ-సర్వేలో రికార్డుల్లో తలెత్తిన అవకతవకలను ఆసరాగా చేసుకొని కొనుగోలు దారు, మరికొందరు వ్యక్తులు కుమ్మక్కై నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. భూమి లేదనే నెపంతో నాపై అక్రమ కేసులు పెట్టి పోలీసులు ఇబ్బందిపెడుతున్నారు. నా వద్ద భూమికి సంబంధించిన అన్ని పాత రికార్డులు ఉన్నాయి.క్షేత్రస్థాయిలో సర్వే చేయించి నాకు న్యాయం చేయండి.

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా దగదర్తికి చెందిన కృష్ణారెడ్డి అర్జీ... మేనుబాలుపాడు గ్రామంలో సర్వే నెం.217, 260ల్లో నాకు వ్యవసాయ భూమి ఉంది. నెం.260లో సుమారు 32 సెంట్ల భూమిపై ప్రస్తుతం వివాదం నెలకొంది. నా భూమిని కొలతలు వేసి అప్పగించాలని కోరుతూ వీఆర్వో, తహసీల్దారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదు. స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చినా వారూ పట్టించకోలేదు.

ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం తుర్లపాడుకు చెందిన వెంకటేశ్వరరావు విన్నపం.. మా గ్రామంలో సర్వే నెం.328/6 లో పూర్వీకుల నుంచి సంక్రమించిన 0.49 సెంట్ల చొప్పదొడ్డి స్థలం వుంది. ఇది నేను, నా తమ్ముడు పోల్నీడి గంటయ్య సంయుక్త ఆధీనంలో ఉంది. ఇదే గ్రామానికి చెందిన ఆదిమూలం అప్పారావు, ఆదిమూలం వెంకటేశ్వరరావు, దాసరి శ్రీకాంత్ అనే వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఈ స్థలంలోకి చొరబడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ ఏడాది జనవరి 5న వారు మా స్థలంలో గడ్డివాములు వేయడం, పాడి గేదెలను కట్టేయడం, ఎరువుదిబ్బలు వేసి ఆక్రమించుకోవడం చేశారు. దీనిపై నిలదీ యగా ఆక్రమణదారులు మాపై భౌతిక దాడికి ప్రయత్నించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు.

ఏలూరు జిల్లా భీమడోలు మండలం పూళ్ళ గ్రామానికి చెందిన బొల్లారపు భాస్కరరావు అర్జీ... కామవరపుకోటలో సర్వే నెం.1262/2లో 2.97 ఎకరాల అసైన్డ్ (పేదలకు కేటాయించిన) భూమి ఉంది. పీవోటీ చట్టం ప్రకారం దానిని ఇతరులకు బదలాయించడం లేదా అమ్మడం నిషిద్ధం. అయితే రెవెన్యూ రికార్డుల్లో అవకతవకలు సృష్టించి సదరు భూమిని నిబంధనలకు విరుద్ధంగా చిక్కా భాగ్యవతి అనే సంపన్న వ్యక్తి పేరున అక్రమంగా మ్యుటేషన్ చేశారు. సంబంధిత ఫైలు కాపీ అందించాలని కోరుతూ 21.4.2025న సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా అధికారులు నేటికీ ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. జంగారెడ్డిగూడెం ఆర్డీవోకు మొదటి అప్పీలు చేసినా ఫలితం లేదు. అక్రమాలను కప్పిపుచ్చేందుకే అధికారులు సమాచారాన్ని దాచిపెడుతున్నారు.

కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామానికి చెందిన చిట్టియ్య అభ్యర్థన... 1988లో ప్రభుత్వం శంఖవరం మండలం రామన్నపాలెంలోని సర్వే నెం.122 (ఖాతా నెం. 213) లో 2.74 ఎకరాల భూమిని నాకు డి-పట్టాగా మంజూరు చేసింది. ఈ భూమిపై కత్తిపూడి ఆంధ్రా బ్యాంకులో రుణం కూడా తీసుకున్నాను. అయితే రికార్డులను ఆన్‌లైన్ చేసి 1బి పాసు పుస్తకం ఇవ్వాలని కోరుతూ గత ఫిబ్రవరి 2న, మార్చి 9న 'స్పందన'లో విన్నవించినా ఎటువంటి ఫలితం లేదు. తహసీల్దారు గానీ, వీఆర్వో గానీ క్షేత్రస్థాయి పరిశీలనకు రాలేదు. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అధికారులతో కుమ్మక్కై నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురానికి చెందిన చిట్టిబాబు అర్జీ.. మా గ్రామంలో దస్తావేజుల ప్రకారం నాకు 1.24 ఎకరాల వ్యవసాయ సాగు భూమి ఉంది. ఇటీవల పీఎం కిసాన్ యోజన, రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాల కోసం మీ-సేవా కేంద్రంలో వివరాలు నమోదు చేయించుకోగా అడంగల్‌లో కేవలం 0.19సెంట్లు మాత్రమే ఉన్నట్టు తేలింది. ఈ కారణంగా నాకు ప్రభుత్వ ఆర్థిక సాయం నిలిచిపోయింది. దస్తావేజుల ప్రకారం 1.24 ఎకరాలు ఉండగా రికార్డుల్లో 0.19 సెంట్లుగా తప్పుగా నమోదైంది. దీనిపై తహసీల్దారు కార్యాలయంలో అనేకసార్లు విన్నవించుకున్నా ఎటువంటి చర్యలూ తీసుకోలేదు.


తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కొర్లగుంటకు చెందిన ఎల్లమ్మ విన్నపం... మా గ్రామంలో సర్వే నెం.1512/2 (40 సెంట్లు), 1512/9 (4 సెంట్లు) సహా మొత్తం 1.26ఎకరాల భూమికి ప్రభుత్వం అధికారికంగా పట్టా పాస్ బుక్ మంజూరు చేసింది. దానిని సాగు చేసుకుంటూ, జీవనోపాధి సాగిస్తున్నాం. చంద్రగిరి తహసీల్దారు ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుం డానే 'నీ పట్టాను రద్దు చేస్తాను' అని ఇబ్బందిపెడుతున్నారు. సాగులో ఉన్న భూమిని లాక్కుంటే మా కుటుంబం వీధిన పడుతుంది.


పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం వీరాపురానికి చెందిన రామారావు అర్జీ... మా గ్రామంలో సర్వే నెం.11, 51/3ల్లో 0.0650 ఎకరాల (సుమారు 6.5 సెంట్లు) భూమిని 1960లో కొనుగోలు చేశాను. ప్రస్తుతం ఆ స్థలం ఖాళీగా ఉంది. దానికి పడమర దిక్కున ఉన్న మన్నావ్ వెంకటేశ్వరరావు, గోగినేని శ్రీను, సుంకర విజయరామ్ కలిసి నన్ను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. నా స్థలం నుంచి తూర్పు వైపునకు వెళ్లకుండా అక్రమంగా గోడ నిర్మించారు. మట్టి పోసి సమాధి చేస్తామంటూ వారు భయపెడుతున్నారు.

పై వాటితో పాటు పలువురు పింఛను, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# రాష్ట్రంలో కొత్తగా పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు

## 20 ప్రాంతాలను గుర్తించిన ప్రభుత్వం - 7450 మెగావాట్ల ఎన్‌టీపీసీ ఒప్పందం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో మరో 23,980 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులను (పీఎస్‌పీ) ఏర్పాటు చేయా లని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం పలు జిల్లాల పరిధిలో 20 ప్రాంతాలను గుర్తించింది. ఆస్ట్రేలియన్ నేషనల్ యూనివర్సిటీ చేసిన అధ్యయనాల ఆధారంగా ఈ ప్రాంతాలను (లోకేషన్లు) నెడ్‌క్యాప్ గుర్తించింది. అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూముల ఆధారంగా లోకేషన్లను సంస్థ ఖరారు చేసింది.

సాంకేతిక, వాణిజ్య ఫీజిబిలిటీ రిపోర్టును (టీసీఎస్‌ఆర్) నూతన పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (నెడ్ క్యాప్) సిద్ధం చేసింది. తర్వాత దశలో ప్రీ ఫీజిబిలిటీ నివేదికలు, డీపీఆర్‌లను నెడ్ క్యాప్ తయారు చేయిస్తుంది. ఈ ప్రాజెక్టులు కేటాయించడం ద్వారా రాష్ట్రానికి సుమారు రూ.1.20 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంటుంది. ఐదు లోకేషన్లలో ప్రతిపాదించిన 7,450 మెగావాట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎన్టీపీసీ ఇప్పటికే ఎంవోయూ కుదుర్చుకుంది. దీంతో ఇప్పటికే వివిధ సంస్థలకు కేటాయించిన 31,800 మెగావాట్లతో కలిపి.. మొత్తంగా 55,750 మెగావాట్ల పీఎస్పీ ప్రాజెక్టులు రాష్ట్రంలో ఏర్పాటు కానున్నాయి.

### ఆ జిల్లాల్లో కొత్త లోకేషన్లు గుర్తింపు

ప్రకాశం జిల్లాలో 1,650 మెగావాట్లు, ఎఎస్‌ఆర్ జిల్లాలో 12 లోకేషన్లలో 17,150 మెగావాట్లు, పార్వతీపురం మన్యంలో 3 లోకేషన్లలో 2050 మెగావాట్లు. వైఎస్సార్ కడపలో 2 లోకేషన్లలో 2,000 మెగావాట్లు, తిరుపతిలో 1,000 మెగావాట్లు, నంద్యాలలో 180 మెగావాట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.

రాష్ట్రంలో 21,153 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉన్న విద్యుత్ ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిలో సుమారు 8 వేల మెగావాట్ల ప్రాజెక్టులు సౌర, పవన విద్యుత్ ఉత్పత్తికి సంబంధించినవి. అయితే గ్రిడ్ నిర్వహణలో ఇబ్బందులు.. భవిష్యత్ విద్యుత్ అవసరాల దృష్ట్యా పీఎస్పీ ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది.

గతంలో 23 లోకేషన్లలో.. 31,900 మెగావాట్ల పీఎస్పీ ప్రాజెక్టులను వివిధ సంస్థలకు ప్రభుత్వం కేటాయించింది. వాటిని పూర్తి చేయడంపై అధికారులు దృష్టి పెట్టారు. 2,600 మెగావాట్ల సామర్థ్యం గల మూడు పీఎస్పీ ప్రాజెక్టులను దక్కించుకున్న సంస్థలు వివిధ కారణాలతో పనులు చేపట్టేందుకు ఆసక్తి చూపలేదు. ఈ కారణంగా వాటి డీపీఆర్ తయారీని నెడ్‌క్యాప్ నిలిపేసింది. మిగిలిన 29,300 మెగావాట్ల పీఎస్పీ. ప్రాజెక్టుల ఏర్పాటుకు ముందుకు వచ్చిన సంస్థలు రూ.1,64,955 కోట్ల మేర పెట్టుబడులు పెట్టనున్నాయి.

## కొవ్వూరులో మంత్రి నారాయణ పర్యటన

- గోష్పాద క్షేత్రంలో పుష్కర ఘాట్ల పరిశీలన



తూర్పుగోదావరి(చైతన్యరథం): గోష్పాద క్షేత్రంలో పుష్కర ఘాట్లను మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పరిశీలించారు. అనంతరం కొవ్వూరు మున్సిపల్ ఆఫీసులో అధికారులతో సమీక్షించారు. కొవ్వూరులో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.70 కోట్లతో అమృత్ పథకం ద్వారా టెండర్లు పూర్తి చేశాం. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ.14,000 కోట్లతో పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రూ.3000 కోట్ల మునిసిపాలిటీ నిధులను పక్కదారి పట్టించిందని తెలిపారు. కొవ్వూరులో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి కలెక్టర్‌తో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కాకినాడ సమీపంలో నిర్మించే వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ పూర్తయితే కొవ్వూ రులో చెత్త అనేది ఉండదు. కొవ్వూరు మున్సిపాలిటీలో ఆధునిక టెక్నాలజీతో వీధిలైట్లు ఏర్పాటు, చెరువుల సుందరీకరణ చేస్తామని వివరించారు.

## ముగిసిన సునీల్‌నాయక్ విచారణ

గుంటూరు(చైతన్యరథం): ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ విచారణ ముగిసింది. విచారణ అధికారి ఎస్పీ దామోదర్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు ఆయనను విచారించారు. హైకోర్టు ఆదేశాల మేరకు మార్చి 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు గుంటూరు సీసీఎస్ స్టేషన్‌లో సునీల్ నాయక్ విచారణకు హాజరయ్యారు. అయితే మార్చి 12న విచారణకు హాజరుకాలేదు. తన తల్లి అనారోగ్యం కారణంగా పట్నా వెళ్లేందుకు హైకోర్టు అనుమతి కోరడంతో న్యాయస్థానం అందుకు సమ్మతించింది. సోమవారం విచారణకు హాజరుకావాల ని ఆదేశించింది. ఈ కేసులో సునీల్‌ను పలు దఫాలుగా విచారిం చిన అధికారులు వివిధ అంశాలపై ప్రశ్నలు సంధించారు. అయితే ఆయన నుంచి సరైన సమాధానాలు రాలేదని తెలుస్తోంది.

# ఇక అనకాపల్లి బెల్లం కాదు..ఉక్కు!

- **జిల్లా భాగ్యరేఖ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్**
- **దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్**
- **నవ్యాంధ్ర, ఉత్తరాంధ్ర గతిని మార్చే ప్రాజెక్ట్**




అమరావతి(చైతన్యరథం): అనకాపల్లి ఇప్పటివరకు ఈ పేరు వింటే గుర్తొచ్చేది బెల్లం ఒకటి.. ఇక నుంచి ఆ అనకాపల్లి పేరు అంటే స్టీల్ ప్లాంటు..ఉక్కు గుర్తుకు రానుంది. ఉత్తరాంధ్ర దశను.. నవ్యాంధ్ర గతిని మార్చే దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కానుండటంతో ఇప్పుడు ఈ పేరు దేశంలోనే మారుమోగుతోంది. నక్కపల్లి మండలం రాజయ్యపేట సాక్షిగా భారతదేశపు అతిపెద్ద "గ్రీన్ ఫీల్డ్" స్టీల్ ప్రాజెక్టుకు సోమవారం శంకుస్థాపన జరిగింది. అది కేవలం ఒక ఫ్యాక్టరీ కాదు..లక్షలాది మంది జీవితాలను మార్చే ఒక శక్తివంతమైన "ఎకనామిక్ పవర్ హౌస్". ఈ ప్రాజెక్టు పరిమాణం, పెట్టుబడి విలువలు వింటే ఎవరైనా ఆశ్చర్యపోవా ల్సిందే. తొలి దశలో సుమారు రూ.70,000 కోట్ల భారీ పెట్టుబ డితో ఏటా 8.2 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్రస్థానం మొదలైంది. ఇది 2029 నాటికి పూర్తిస్థాయిలో అందుబా టులోకి రానుంది. రెండో దశలో ఈ పెట్టుబడి రూ.1.5 లక్షల కోట్లకు చేరనుంది, తద్వారా ప్లాంట్ సామర్థ్యాన్ని 24 మిలియన్ టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒకే చోట ఇంత భారీ సామర్థ్యం కలిగిన ప్లాంట్లు ప్రపంచంలోనే చాలా అరుదు. ప్రస్తుతం మన దేశంలో ఉన్న జేఎస్‌డబ్ల్యూ విజయనగర్ లేదా టాటా స్టీల్ కళింగనగర్ (12-16 ఎంటీపీఏ) వంటి పెద్ద ప్లాంట్ల ను కూడా ఇది అధిగమించ బోతోంది. అంతేకాదు ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా ఉన్న దక్షిణ కొరియాలోని గ్వాంగ్‌యాంగ్ స్టీల్ వర్క్స్(23 ఎంటీపీఏ) సామర్థ్యాన్ని సైతం మన అనకాపల్లి ప్లాంట్ సవాలు చేయబోతోంది. ఈ ప్లాంట్‌కు వెన్నెముక వంటిది 267 కిలోమీటర్ల పొడవున్న "ఐరన్ ఓర్ స్లర్రీ పైప్‌లైన్". ఛత్తీస్‌గఢ్‌లోని బైలడిల్లా గనుల నుంచి ఇనుప ఖనిజాన్ని మెత్తని పొడిగా మార్చి నీటితో కలిపి ఒక మిశ్రమంలా తయారు చేసి భారీ పంపుల ద్వారా వందల కిలోమీటర్ల దూరం పైపుల గుండా పంపిస్తారు. దీనివల్ల రవాణా ఖర్చు ఏకంగా 60-70 శాతం తగ్గడమే కాకుం డా వేలాది లారీలు రోడ్లపై తిరగాల్సిన అవసరం లేకపోవడంతో కాలుష్యం సున్నా అవుతుంది.

### భారత పారిశ్రామిక రంగంలో గేమ్ ఛేంజర్

సాధారణ ఉక్కు ప్లాంట్లకు భిన్నంగా ఇది ఒక "గ్రీన్ స్టీల్" ప్లాంట్‌గా అవతరిస్తోంది. బొగ్గు వాడకాన్ని తగ్గించి అత్యాధునిక 'నెట్ జీరో' సాంకేతికతతో పాటు గ్రీన్ హైడ్రోజన్, సౌర, పవన విద్యుత్‌ను ఇంధనంగా వాడుతున్నారు. ప్లాంట్‌కు ఆనుకుని ఉండే నక్కపల్లి పోర్టు ద్వారా నేరుగా ఎగుమతులు జరగడం, ప్లాంట్ వ్యర్థాలను సిమెంట్ పరిశ్రమలకు ముడిసరుకుగా మార్చడం వంటివి దీని ప్రత్యేకతలు. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు లక్ష (1,00,000) మందికి ఉపాధి లభించనుంది. ఐటీఐ, డిప్లొమా నుంచి మెటలర్జీ, రోబోటిక్స్, ఏఐ నిపుణుల వరకు అందరికీ మంచి ప్యాకేజీలతో ఉద్యోగాలు వస్తాయి. స్థానిక యువతకు ఈ అత్యాధునిక టెక్నాలజీపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి నేరుగా ప్లాంట్‌లో నియమించుకోవడం మరో విశేషం. ఫార్చ్యూన్ ఇండియా, స్టీల్ మింట్ వంటి అంతర్జాతీయ సంస్థలు ఈ ప్లాంట్‌ను భారత పారి శ్రామిక రంగంలో ఒక "గేమ్ ఛేంజర్"గా విశ్లేషిస్తున్నాయి. స్టాక్ మార్కెట్‌లో సైతం ఈ పెట్టుబడి వార్తలతో మెటల్ సెక్టార్ షేర్లు జోరందుకున్నాయి. వ్యవసాయానికి ప్రసిద్ధి చెందిన అనకాపల్లి ఇప్పుడు ప్రపంచస్థాయి 'స్టీల్ హబ్'గా మారుతూ ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పబోతోంది.

### ఒక్క ఫోన్ కాల్‌తో..స్టీల్ ప్లాంట్ వెనుక కథ

యువనేత నారా లోకేష్ తన యువగళం పాదయాత్రలో యువతకు మాటిస్తూ తాము అధికారంలోకి వస్తే రాష్ట్ర యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను ఇస్తామని హామీ ఇచ్చారు. అన్ని ఉద్యోగాలు ఇవ్వాలంటే ఎన్ని పరిశ్రమలు రావాలి..అందుకే 2024 జూన్‌లో అధికారంలోకి వచ్చిన తక్షణమే 'పెట్టుబడులు, ఉపాధి కల్పన సబ్ కమిటీ చైర్మన్'గా బాధ్యత తీసుకుని ముఖ్యమం త్రి చంద్రబాబుతో కలిసి పెట్టుబడుల వేట మొదలు పెట్టారు. అదే సమయంలో ఆర్సెలార్ మిట్టల్, జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్ సంస్థలు సంయుక్తంగా ఇండియాలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయి. ఈ విషయం తెలుసుకున్న మంత్రి లోకేష్ 2024 అక్టోబర్‌లో అమెరికాకు వెళ్లినప్పుడు సంస్థ ప్రతి నిధులను కలిసి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించారు. ఆ తర్వాత నవంబర్ మొదటి వారంలో ఆర్సెలార్ మిట్టల్ సీఈవో ఆదిత్య మిట్టల్‌తో జూమ్ కాల్‌లో మాట్లాడిన లోకేష్.. ఆ ఒకే ఒక్క జూమ్ కాల్‌తో ఏపీ పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చే డీల్‌ను పట్టేశారు. అనకాపల్లి జిల్లాలో రూ.1,50,000 కోట్లతో ఇంటిగ్రేటె డ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా ఒప్పించారు. దేశంలోనే అతిపెద్ద ఇంటి గ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ కావడం వల్ల సుమారు 1,00,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. పెట్టుబడులు పక్కా అని తెలిశాక ఏపీ ప్రభుత్వం తరఫున అనుమతులూ వేగంగా మంజూరయ్యాయి. ఏఎం/ఎన్ఎస్ సంస్థకు ప్రభుత్వం ఎకరా రూ.51.39 లక్షల చొప్పున 2,200 ఎకరాలను కేటా యించింది. 17.8 మిలియన్ టన్నుల కెపాసిటీతో ఏర్పాటయ్యే ఈ స్టీల్ ప్లాంట్ తొలిదశలో 7.3 మిలియన్ టన్నుల కెపాసిటీతో జేవీ నక్కపల్లి సమీపంలో రూ.70 వేల కోట్ల పెట్టుబడులతో ప్లాంట్ నెలకొల్పు తోంది. దీనివల్ల 30 వేల మందికి పైగా ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. 2026 మార్చి 23న భూమి పూజ చేసుకుంటున్న ఈ ప్లాంట్ నిర్మాణాన్ని 2029 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అనకాపల్లికి ఆర్సెలార్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్ రావడంతో మరిన్ని పరిశ్రమలు ఈ జిల్లాకు క్యూ కడుతున్నాయి. దీంతో అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెంది స్థానికులకు లక్షల్లో ఉపాధి అవకాశాలు దక్కుతా యని భావిస్తున్నారు.

## దేశంలో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్

• పారిశ్రామికంగా రాష్ట్రం మరింత ముందుకు : కూన రవికుమార్



ఆముదాలవలస (చైతన్యరథం): దేశంలో అతి పెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్న ఘనత కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే చెల్లిందని ఎమ్మెల్యే కూన రవికుమార్ వ్యాఖ్యానించారు. ఆముదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నక్కపల్లిలో నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్న సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆముదాలవలస నియోజకవర్గంలో కొత్త రోడ్డు ప్రాంతంలో గడపగడపకు వెళ్లి రాష్ట్రానికి, ఉత్తరాంధ్ర ప్రాంతానికి జరగబోయే మంచిని ప్రజలకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కీలకంగా నిలిచే ఈ ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను ఆయన ప్రజలకు వివరించారు. పారిశ్రామిక వృద్ధికి అనుకూలమైన అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు కానున్న ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రానున్నాయని ఆయన పేర్కొన్నారు. సుమారు రూ.80,000 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్షంగా 30,000 మందికి ఉపాధి లభించనుండగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రతి సంవత్సరం భారీ స్థాయిలో ఉక్కు ఉత్పత్తి జరగనుండటంతో పాటు, రాష్ట్ర పారిశ్రామిక రంగానికి కొత్త ఊపిరి పోసే అవకాశముందని కూన రవికుమార్ తెలిపారు. ముఖ్యంగా యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇది కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. అలాగే 2029 నాటికి ఈ ప్లాంట్ పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా మరింత ముందుకు తీసుకెళ్లే ఈ భారీ ప్రాజెక్ట్‌కు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి పేరుతో రూ.40 లక్షల చీటింగ్

• బాధితురాలు ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు




శ్రీకాకుళం (చైతన్యరథం): కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు పేరుతో ఓ వ్యక్తి మహిళను మోసగించాడు. సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయం చేసుకుని తానే రామ్మోహన్నాయుడ్ని అంటూ మాటలు కలిపి ఆపై రూ. లక్షల్లో దోచేశాడు. జిల్లాకు చెందిన ఓ మహిళ హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఆమెకు రామ్మోహన్నాయుడు అంటే అభిమానం ఉండటంతో సామాజిక మాధ్యమాల్లో ఫాలో అవుతున్నారు. ఇదే సమయంలో టెక్కలికి చెందిన ఓ యువకుడు రామ్మోహన్నాయుడు పేరుతో ఓ ఖాతాను తెరిచాడు. ఆయనకు ఫాలోవర్గా కనిపించిన ఆమెకు రామ్మోహన్ నాయుడిగా పరిచయం చేసుకుని చాటింగ్ చేశాడు. తర్వాత ఫోన్లో మాటలు కలిపాడు. తాను అభిమానించే నాయకుడు మాట్లాడటం ఆమె గొప్పగా భావించారు. ఈ క్రమంలోనే కొద్దిరోజులయ్యాక తనకు డబ్బులు అవసరమంటూ ఆమెను అడగడం ప్రారంభించాడు. చెప్పిన వ్యక్తికి ఫోన్ పే ద్వారా డబ్బులు పంపాలని కోరాడు. మరో నంబరుతో మళ్లీ మాట్లాడుతూ దానికి నగదు పంపించమని చెప్పి దశల వారీగా రూ.40 లక్షల వరకు తీసుకున్నట్లు బాధితురాలు చెబుతున్నారు.

**బయటపడింది ఇలా..**

బాధితురాలు ఎప్పుడు కలుస్తానన్నా తానే హైదరాబాద్ వచ్చినప్పుడు పిలుస్తానంటూ. వాయిదా వేస్తూ వచ్చినట్లు చెప్పారు. కొన్నాళ్లకు ప్రవర్తనలో మార్పు రావడంతో రామ్మోహన్‌నాయుడు సమీప బంధువును సంప్రదించినట్లు చెప్పారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు చెప్పారు. మోసగించిన వ్యక్తి గతంలో రామ్మోహన్‌నాయుడి పీఏనంటూ పలువురికి ఫోన్ చేసి వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎస్పీ సీసీగా చెప్పుకొంటూ విజయనగరం జిల్లాలోని కొంతమంది పోలీసు అధికారులకు ఫోన్ చేసి సూచనలు చేసినట్లు సమాచారం. విషయం కేంద్రమంత్రి కార్యాలయానికి చేరడంతో సమాచారం సేకరిస్తున్నారు. కేంద్రమంత్రి దీన్ని సీరియస్‌గా తీసుకున్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసులకు సూచించారు. వ్యక్తిగత కారణాల దృష్ట్యా బాధితురాలు ఫిర్యాదు చేసేందుకు ముందుకు రాలేదు. విషయం రామ్మోహన్నాయుడు దృష్టికి వెళ్లాలని, తనలా ఇంకెవరూ మోసపోకుండా ఆ వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు.

## విశాఖలో అతిపెద్ద షాపింగ్ మాల్ ప్రారంభం



విశాఖపట్నం (చైతన్యరథం): నగరం మరో కీలక మైలురాయిని చేరుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోనే అతిపెద్ద షాపింగ్ మాల్‌గా గుర్తింపు పొందిన ఇనార్బిట్ మాల్‌ను కేంద్ర పోర్టులు, షిప్పింగ్ మరియు జలరవాణా మంత్రి సర్బానంద సోనోవాల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వినియోగంలో లేని వాణిజ్య భూముల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. విశాఖపట్నం పోర్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే రూ.39,000 కోట్లకు పైగా అవగాహన ఒప్పందాలు కుదిరాయని, అందులో దుగరాజపట్నం పోర్ట్, షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌కు సంబంధించిన రూ.29,662 కోట్ల ప్రాజెక్టు అత్యంత ప్రాముఖ్యత కలిగినదిగా ఆయన పేర్కొన్నారు. ఇదే సమయంలో రూ.1,390 కోట్ల విలువైన బెర్త్ ఆధునీకరణ, సరుకు నిల్వ సదుపాయాలు, ట్రక్ టెర్మినల్స్, రైల్వే ఎలక్ట్రిఫికేషన్, మల్టీ మోడల్ కనెక్టివిటీ ప్రాజెక్టులు అమల్లో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులన్నింటి ద్వారా విశాఖపట్నం దేశంలోనే కీలక లాజిస్టిక్స్ హబ్‌గా ఎదుగుతోందని ఆయన స్పష్టం చేశారు.

## ఆదివాసి ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఎంజీఆర్ కట్టుబాటు



పాతపట్నం (చైతన్యరథం): పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండలంలో నిర్వహించిన ఆదివాసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసి ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆదివాసీల సంక్షేమం తనకు ముఖ్యమని, వారి సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండి పని చేస్తానని తెలిపారు. మెలియాపుట్టి మండలంలో ఐటీడీఏ ఏర్పాటు అవసరాన్ని అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేస్తూ, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. అలాగే గిరిజన హక్కుల పరిరక్షణలో ఎల్లప్పుడూ మీతోనే ఉంటానని, ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి పరిష్కారం చూపిస్తానని ఆదివాసి ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీల సంఘం నాయుకులు, మండల నాయుకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గన్నవరం విమానాశ్రయ విస్తరణకు భూములు ఇచ్చిన వారికి అమరావతిలో ప్లాట్ల కేటాయింపు

• 75 మంది రైతులకు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ కోసం ల్యాండ్ పూలింగ్ పథకం కింద భూములు సమర్పించిన రైతులకు సంబంధించి, పెండింగ్‌లో ఉన్న ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ చొరవతో కొలిక్కి వచ్చింది. గన్నవరం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఆరవ విడత కార్యక్రమంలో భాగంగా, 75 మంది రైతులకు అమరావతి రాజధాని ప్రాంతంలో కేటాయించిన రూ.79 కోట్ల 87 లక్షల విలువ చేసే 85 ప్లాట్లకు సంబంధించిన అలాట్మెంట్ ప్రొసీడింగ్స్‌ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ.... దావాజీగూడెం గ్రామానికి చెందిన రైతులు పదేళ్లుగా ఎదురుచూస్తున్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి, అసెంబ్లీలో మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించామని ఆయన తెలిపారు. ఇంత ఆలస్యమైనందుకు రైతులను క్షమాపణ కోరుతూనే, వారి హక్కులను కాపాడగలిగామని సంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం 9 ఎకరాలకు సంబంధించి కొన్ని కోర్టు కేసులు, మరికొన్ని సాంకేతిక కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా త్వరలోనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దావాజీగూడెంలోని సీతారామస్వామి దేవాలయానికి చెందిన భూముల విషయంలో జరిగిన అక్రమాలపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. 1895లో గొంది బాపయ్య అనే మహానుభావుడు ఆలయ ధూపదీప నైవేద్యాల కోసం ఇచ్చిన 4 ఎకరాల 34 సెంట్ల భూమిని గత పదేళ్లలో కొందరు రెవెన్యూ అధికారులు, వ్యక్తులు కలిసి రికార్డులు టాంపర్ చేశారని ఆయన మండిపడ్డారు. ఈ దేవుడి ఆస్తికి సంబంధించిన రికార్డులు సరిచేయించి, దానికి బదులుగా వెలగపూడిలో 4340 గజాల రెసిడెన్షియల్, 1850 గజాల కమర్షియల్ ప్లాట్లను కేటాయించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎంఆర్‌ఓలపై విజిలెన్స్ విచారణ జరపాలని అసెంబ్లీలో కోరానని, రికార్డుల టాంపరింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో సహకరించిన కలెక్టర్ బాలాజీ, ఆర్డీఓ బాలసుబ్రహ్మణ్యం, ఎంఆర్‌ఓ శివయ్యలను ఆయన అభినందించారు. చిక్కవరం, సావరగూడెం వంటి గ్రామాల్లో చెరువుల్లో పడి ముగ్గురు పిల్లలు చనిపోయిన ఘటనపై కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని తాడిచెట్ల లోతు వరకు అక్రమంగా తవ్విన చెరువుల వల్ల ప్రాణాపాయం పొంచి ఉందని, తక్షణమే అటువంటి చెరువుల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్రమ తవ్వకాలకు అనుమతులు ఇచ్చిన పాత అధికారుల వల్లే ఈ అనర్థాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గన్నవరం పర్యటనలో కోరిన పలు సమస్యలకు సానుకూల స్పందన వచ్చిందని ఎమ్మెల్యే వివరించారు.

## సంచార వైద్యశాల యూనిట్‌ను ప్రారంభించిన కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

పార్వతీపురం (చైతన్యరథం): గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం కలెక్టరేట్ వద్ద ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటు చేసిన సంచార వైద్యశాల యూనిట్ వాహనాన్ని కలెక్టర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. వాహనంలోని సౌకర్యాలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి సీఎస్ఆర్ నిధులు రూ.8.40 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు మూడేళ్లపాటు జిల్లాలో అమలు కానుందని కలెక్టర్ వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు ఒక మొబైల్ మెడికల్ యూనిట్ కేటాయించారని.. ఇందులో ఒక డాక్టర్, నర్స్, ఫార్మసిస్టు, డ్రైవర్ ఉంటారన్నారు. వీరు ప్రతి ఇంటిని సందర్శించి ప్రాథమిక చికిత్సతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఈ సేవలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమను పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి

**• రాజవోలు గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల**

రాజమహేంద్రవరం (చైతన్యరథం): పాడి పరిశ్రమను పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. రూరల్ మండలం రాజవోలు గ్రామంలో పశు సంవర్ధక శాఖ మరియు మార్కెట్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్ అధ్యక్షతన ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గర్భకోశ వ్యాధుల గల పశువులకు ఉచిత గర్భధారణ పరీక్షలు చేయుటతోపాటుగా మరియు ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... ప్రభుత్వం పశు సంపద అభివృద్ధి కోసం విశేషంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, పశువులకు పశు భీమా మరియు 50% సబ్సిడీపై పశు దాణ ఏర్పాటు చేశామని, పశువులకు గత ప్రభుత్వంలా కాకుండా మా ఈ మా ప్రభుత్వ హయాంలో పాడి రైతులకు నాణ్యమైన మందులు అధిక మొత్తంలో పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గొర్రెలకు ఏప్రియల్ నెలలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం జరుతుందని, ఈ నెలలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం జరుగుతుందని దీనిని రైతులందరూ వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో సెక్స్ సార్టెడ్ సెమన్ ద్వారా కేవలం పెయ్యి దూడలు జన్మించే వీర్యకణాల నాళికలను రైతులకు అందుబాటులో ఉంచటం జరిగిందని, దీని వల్ల నాణ్యమైన పెయ్యి దూడలు ఉత్పత్తి అవుతాయని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పాడి రైతులను ఉద్దేశించి కోరారు. రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీ ఛైర్మన్ మార్ని వాసుదేవ్ మాట్లాడుతూ దేశానికి పాడి రైతు వెన్నుముక లాంటి వారని పాడి పరిశ్రమ అభివృద్ధి వలన రాష్ట్రంతోపాటు దేశం సుభిక్షంగా ఉంటుందని, పశువులలో కృత్రిమ గర్భధారణ అమలు జరపాలని దీనికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మరియు పశువులలో రోగ నిర్ధారణ కొరకు పరీక్షలు జరిపే ల్యాబ్‌ను కడియంలో నిర్మించటానికి ఎమ్మెల్యే కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకల్లో హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): లాలా చెరువు సెంటర్లోని వాంబే గృహాల వద్ద జరిగిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను ప్రస్తుతం వైరల్ అవుతున్న మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు వాయిస్ విషయమై వివరణ అడిగారు. దానిపై ఆయన ఈ కింది విధంగా స్పందించారు. కుటుంబ సమస్యలు, సామాజిక వర్గ సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరైంది కాదని ఆయన అన్నారు. ఈ సమస్య సంవత్సరం కంటే ఎక్కువ కాలంగా ఉందని, కానీ ఇప్పుడు రాజకీయంగా రోడ్డుపైకి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. ఎడిటింగ్ చేసిన ఆడియోలు, వీడియోలు వైకాపా వారు విడుదల చేసి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. తాను ఈ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకుంటే ఒక కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వస్తుందని, అందుకే బాధ్యతగా మాట్లాడుతున్నానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేసులు కూడా అన్యాయంగా పెట్టారని బాధితులు చెబుతున్నారని, దీనిపై న్యాయపరంగా పోరాటం జరుగుతుందని చెప్పారు. సంవత్సరంన్నరగా ఉన్న సమస్యను రోడ్డు మీద పెట్టారు వైసీపీ వాళ్ళు... ఈ విషయంలో న్యాయం చేస్తారా, చేయగలరా? అని ప్రశ్నించారు. ఓడిపోయిన వెంటనే ప్రచార రథం కాలిపోయిందని మొదలు పెట్టాడు ఆ అబ్బాయి... రాత్రి 12 గంటలకు ప్రచార రథం కాలిపోతే... కాల్చిన వ్యక్తి ఎవరనేది ఆ అబ్బాయికి తెలుసు, నాకు తెలుసు అప్పుడున్న ఎస్పీకి తెలుసు.... రాజకీయాలు చేశానా? రాత్రి కాలితే హుటాహుటీన రాకుండా మేకప్ వేసుకొని వచ్చిన అబ్బాయి యొక్క చిత్తశుద్ధి మనం అర్థం చేసుకోవాలి... కాల్చేశారు అని చెప్పారు.. దాని తర్వాత కాల్చుకున్నారు అని తెలిసింది... పటాపంచలు అయింది అని ఒక మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఉద్దేశించి అన్నారు. నగరంలో తాను చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## 136 మంది పిల్లలకు 30 మంది భోజనమా ?

**• ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం): "పాఠశాలలో 136 మంది పిల్లలకుగాను కనీసం 30 మందికి కూడా సరిపోనంత భోజనం వండుతారా ? పిల్లల ఆకలి గురించి పట్టదా ? కొంచెమైనా మానవత్వం ఉందా ? వెంటనే ఇన్చార్జి ఎండీఎంను సస్పెండ్ చేయండి. రెండు రోజుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడండి. విద్యార్థులతో ఆటలాడితే సహించేది లేదు" అంటూ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మహాకవి తిక్కన ఎస్ పీకే హెచ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే నసీర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు ఎంత మంది హాజరయ్యారనే అంశాలపై ఆరా తీశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును తెలుసుకునేందుకు వంట శాల వద్దకు వెళ్లారు. ఎంత మంది పిల్లలకు వంట చేస్తున్నారు ? ఎంత ఇండెంట్ తీసుకున్నారు ? ఇప్పటి వరకు ఎంత మందికి వంట పూర్తి చేశారు ? అంశాలపై ఎండీఎంను ప్రశ్నించారు. 136 మంది పిల్లలకు ఇండెంట్ తీసుకున్నట్లు ఎండీఎం చెప్పడంతో ఎమ్మెల్యే నసీర్ అవాక్కయ్యారు. అక్కడ కనీసం 30 మంది పిల్లలకు కూడా సరిపోని విధంగా ఆహారం తయారు చేయడంతో ఎమ్మెల్యే నసీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా పిల్లలకు మీరు పెడుతున్న భోజనం అంటూ మండిపడ్డారు. వెంటనే మండల విద్యాశాఖాధికారిని పిలిపించి ఎండీఎంను సస్పెండ్ చేయాలని, పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన సక్రమంగా లేదని, పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యా రంగం బలోపేతానికి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నారని, క్షేత్రస్థాయిలో వ్యవస్థను నిర్వీర్యం చేస్తే సహించబోమని హెచ్చరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాలలను తనిఖీ చేస్తానని, ఎలాంటి లోపాలు ఉన్నా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

## రికార్డు సృష్టించిన ప్రధాని మోదీకి టీడీపీ నేత నెట్టెం రఘురాం ప్రత్యేక అభినందనలు

జగ్గయ్యపేట (చైతన్యరథం): "భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే ఘనతను సాధించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి 8,931 రోజుల అఖండ ప్రజాసేవా ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ఈ మహత్తర చారిత్రాత్మక సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు కేడీసీసీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం. 2047 నాటికి "వికసిత భారత్" నిర్మాణం కోసం మీరు ఇచ్చిన మహత్తర పిలుపు ప్రతి భారతీయుని హృదయంలో దేశభక్తిని, బాధ్యతను, సాధన పట్ల దృఢ సంకల్పాన్ని జ్వలింపజేస్తోంది. ఇది కేవలం ఒక దూరదృష్టి కాదు. రూ.140 కోట్ల భారతీయుల సమిష్టి శక్తిగా రూపాంతరం చెందిన జాతీయ ఉద్యమం. ప్రపంచంలో అగ్రగామి, స్వయం సమృద్ధి కలిగిన, సమగ్రాభివృద్ధి సాధించిన భారత్ వైపు నడిపించే మహా మార్గదర్శకం. ఈ మహోన్నత ప్రయాణం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాతగా, భారత భవిష్యత్తు దృఢంగా నిలబడటానికి మీ నాయకత్వం ఇచ్చిన స్ఫూర్తి వెలకట్టలేనిది. ఈ గర్వకారణమైన సందర్భంగా, దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తూ చరిత్రను సృష్టించాలని, మీకు దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం, అపార శక్తి, నిరంతర విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను." అని నెట్టెం రఘురాం వ్యాఖ్యానించారు.

## ఒక మహిళ కుటుంబ సమస్యను వైసీపీ రాజకీయం చేయడం దారుణం

**●జగన్ హయాంలో దళితులపై దాడులు... దౌర్జన్యాలు జరిగాయి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఒక బాధిత మహిళ కుటుంబంలో జరుగుతున్న వివాదంలో వైసిపి నేతలు అనుచితంగా జోక్యం చేసుకొని నీచ రాజకీయాలకు దిగడం దారుణమని తెలుగుదేశం పార్టీకి చెందిన ఎస్సీ నాయకులు ధ్వజమెత్తారు. పాలచర్లకు చెందిన వై విజయ దేవి, ఆమె భర్తకు, అత్తకు, జాన్ అనే మరో వ్యక్తికి మధ్య కాపురానికి సంబంధించిన వివాదం చోటు చేసుకోవడం, పోలీస్ కేసుల వరకు వెళ్లడం, పెద్దమనుషులతో చర్చలు జరగడం తెలిసిందే. ఈ సమస్యపై బాధిత మహిళ కుటుంబం మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావును సంప్రదించగా, బాధిత మహిళా అత్తతో మాట్లాడిన మాటలను వక్రీకరించి వైసీపీ నేతలు స్వార్థ రాజకీయాలకు పాల్పడడం సరికాదన్నారు. స్థానిక ఆనం రోటరీ హాల్లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ మాట్లాడుతూ... బాధిత మహిళ కులానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ అప్పారావు ఆడియోలో మాట్లాడిన మాటలను వైసీపీ నేతలు వక్రీకరించి (ఎడిట్) దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 2019 -2024 ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయిన మాజీ ఎంపీ, వైసీపీ నేతలు ఓటమిని జీర్ణించుకోలేక అత్యధిక మెజార్టీతో గెలిచిన ఆదిరెడ్డి వాసు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని తప్పుడు ప్రచారాలు, వక్రీకరించిన వీడియోలు, ఆడియోలతో రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి చేస్తున్నారని ఆయన విమర్శించారు. జగన్ హయాంలో డాక్టర్ సుధాకర్ మొదలు దళితున్ని హత్య చేసి డోరు డెలివరీ చేసిన వరకు దళితులపై, మహిళలపై జరిగిన దాడులు దౌర్జన్యాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు.

**ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ తురకల నిర్మల మాట్లాడుతూ...** దళితులను కించపరిచారని, అన్యాయం జరిగిందని మొసలి కన్నీరు కారుస్తున్న వైసీపీ నేతలు వారి హయాంలో దళితులకు జరిగిన అన్యాయాలపై, అవమానాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

**తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు కప్పల వెలుగు కుమారి మాట్లాడుతూ...** బాధిత మహిళా అత్త చంద్రకళకు దళిత వ్యక్తితో అక్రమ సంబంధం కలిగి ఉండడం, దాన్నుంచి బయటపడేందుకు కోడలు, కొడుకు కాపురాన్ని విడగొట్టేందుకు చంద్రకళ చేస్తున్న చర్యలను ఆదిరెడ్డి అప్పారావు ప్రశ్నించడం తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు.

**టీడీపీ సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాపల చినరాజు మాట్లాడుతూ...** ఆదిరెడ్డి అప్పారావు ఆడియోను ఎడిటింగ్ చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలోనూ వైసీపీ నేతలు సోషల్ మీడియాలో ఇదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకుల వ్యక్తి గత సంభాషణలను ఎడిట్ చేశారని గుర్తు చేస్తూ వారికి ఇదొక అలవాటుగా మారిందని ఆన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



తాళ్లపూడి (చైతన్యరథం): యువత చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయి కొలువులు సాధించాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. తాళ్లపూడిలోని కరిబండి డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చదువుపై దృష్టిసారించి ఉన్నత స్థాయి కొలువులు సాధించాలన్నారు. మంత్రి నారా లోకేశ్ విద్య. ఉపాధి కల్పనపై పెద్దపీట వేశారన్నారు. ప్రతి మూడు నెలలకొకసారి జాబ్ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేళాలో ఇతర కంపెనీలతో పాటు నియోజకవర్గ పరిధిలోని పలు కంపెనీలను భాగస్వామ్యం చేస్తామన్నారు. అనంతరం తాళ్లపూడిలో ఇద్దరికి రూ.1.66 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. రైతన్న మీకోసం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి పరమేశ్వరావు, జీఎంసీ ఛైర్మన్ శ్రీరామ్, మండల అధ్యక్షుడు దుర్గారావు, నాయకులు, స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధులు, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**◆ ప్రభుత్వ చీఫ్ జీవీ ఆంజనేయులు పిలుపు**



వినుకొండ (చైతన్యరథం): ఈపూరు మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం నందు ఈనెల 24వ తేదీన మెగా ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు వెల్లడించారు. ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఈపూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని వైద్య సహాయం పొందాలని పిలుపునిచ్చారు. శివశక్తి ఫౌండేషన్ మరియు శంకర కంటి నేత్రాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించడమే కాక అవసరమైన వారికి శంకరా కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్ చేయించడం జరుగుతుందని తెలిపారు.

## విభిన్న ప్రతిభావంతుల (అంధుల) క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): నగరంలోని 52వ డివిజన్ అరండల్‌పేట పిచ్చుకలగుంట వద్ద నిర్వహించిన విభిన్న ప్రతిభావంతుల (అంధుల) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... అరండల్ పేట 52వ డివిజన్‌లోని పిచ్చుకలగుంట గ్రౌండ్‌లో అంధుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతో ఆనందకరమని, ఆంధ్రప్రదేశ్ అంధుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి గొప్ప క్రీడా కార్యక్రమాన్ని ప్రోత్సహించడం సమాజానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఇది ఇంటర్ స్టేట్ టోర్నమెంట్‌గా నిర్వహించబడుతుండగా, ఆంధ్రప్రదేశ్ జట్టు మరియు మధ్యప్రదేశ్ జట్టు పాల్గొనడం విశేషమన్నారు. అంధుల క్రికెట్ ఎలా ఆడతారో ప్రత్యక్షంగా చూడాలనే ఉత్సాహంతో తాను ఈ కార్యక్రమానికి వచ్చినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. భారతదేశం అంధుల క్రికెట్‌లో వరల్డ్ కప్ సాధించడం గర్వకారణమని, అర్జున అవార్డు గ్రహీత అజయ్ వంటి క్రీడాకారులు దేశానికి గౌరవం తీసుకువచ్చారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుర్తుచేశారు. అలాగే పారా ఒలింపిక్స్ వంటి వేదికలలో విభిన్న ప్రతిభావంతులు అద్భుత ప్రతిభను ప్రదర్శిస్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారని, ఇలాంటి క్రీడలు మరింత ప్రోత్సాహం పొందాలని, సమాజంలో ప్రతి ఒక్కరూ విభిన్న ప్రతిభావంతులను కలుపుకొని ముందుకు సాగితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

## మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి (చైతన్యరథం): పట్టణం రఘురామ్‌నగర్ ప్రజావేదిక నందు కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారిచే నిర్వహించబడిన మెగా వైద్య శిబిరాన్ని కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మెడిసిన్ అందజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు బసవతారకం హాస్పిటల్ వారికి మరియు డాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో తనిఖీలు చేపట్టిన మండలి బుద్ధ ప్రసాద్

మోపిదేవి (చైతన్యరథం): అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సోమవారం మోపిదేవి, వెంకటాపురం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెంకటాపురం జడ్పీ హైస్కూల్లో విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణులు అయ్యేలా కృషి చేయాలని హెచ్‌ఎంకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఇదే ప్రాంగణంలో ఉన్న ఎంపీపీ స్కూల్లో విద్యార్థుల పఠనా సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం మోపిదేవి ఎంపీపీ స్కూల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పరిశీలించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్.. భోజనం రుచి చూసి నాణ్యత పరిశీలించారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడమే మనందరి బాధ్యత

**◆ప్రజల సమస్యలపై పనిచేసే అధికారులకు తన సంపూర్ణ సహకారం ఉంటుంది: ఎమ్మెల్యే రాము**




గుడివాడ (చైతన్యరథం): ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించడమే ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగ బాధ్యతని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజల సమస్యను పరిష్కరించడంలో సమన్వయంతో పని చేద్దామని అధికారులకు ఆయన సూచించారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ యంత్రాంగంతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ, పోలీస్, మెడికల్ తదితర ప్రభుత్వ శాఖల అధికారులతో సమస్యలపై విడివిడిగా ఎమ్మెల్యే రాము మాట్లాడారు. పలు ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులకు సూచనలు చేశారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్టిలో ఉంచుకొని ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ప్రతి నెల ఐదో తేదీ లోపు గ్రామాల వారీగా త్రాగునీటి సరఫరా నివేదికలను పంచాయతీ కార్యదర్శులు అందించాలని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... మండలంలోని గ్రామాలు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నేడు అధికారులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో త్రాగునీటి సరఫరా, చెరువుల మరమ్మత్తులపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.

## ఆలోచనలు మారితేనే అధిక లాభాలు : ప్రత్తిపాటి పుల్లారావు

**◆డిమాండ్ ఉన్న పంటల సాగుతో రైతులకు లాభాలు**



చిలకలూరిపేట (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకుంటూ, కాలానికి తగినట్టు తమ ఆలోచనలు, సాగు విధానాలు మారుస్తూ, డిమాండ్ ఉన్న పంటల సాగుద్వారా రైతుల అధిక లాభాలు అర్జించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. సోమవారం ఆయన నాదెండ్ల మండలం అమీన్ సాహెబ్ పాలెం, అప్పాపురం గ్రామాల్లో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత అమీన్ సాహెబ్ పాలెంలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన ప్రత్తిపాటి, మరో రూ.10లక్షలతో నిర్మించాల్సిన సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పలువురు రైతుల ఇళ్లకు వెళ్లి, ప్రభుత్వం సేద్యానికి, రైతులకు అందిస్తున్న సాయాన్ని వివరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో మాట్లాడారు. రైతాంగం ఆలోచనలు, సాగు విధానాలు మారితేసే సేద్యంతో అధికలాభాలు పొందడం సాధ్యమవుతుందని, ఈ విషయంపై ప్రతి రైతు తప్పకుండా ఆలోచన చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వం ఎక్కువ ప్రోత్సాహకాలు, రాయితీలు అందించే ఉద్యాన పంటలసాగుపై రైతాంగం దృష్టి సారించాలని, తొలిసారి సాగుచేపట్టేటప్పుడు రైతులు చిన్నచిన్న సమస్యలు ఎదుర్కొన్నా..తర్వాత అధిక లాభాలు పొందుతారని ప్రత్తిపాటి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏటా పంటలసాగుకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తాయని, వాటి ఆధారంగా ఏ ప్రాంతంలో ఏ పంటలు వేస్తే బాగుంటుందనే ఆలోచన చేసి రైతులు సాగుకు సన్నద్ధం కావాలని ప్రత్తిపాటి సూచించారు. డిమాండ్ అధికంగా ఉన్న పంటల సాగుతో కచ్చితంగా లాభాలు పొందుతారన్నారు. మిర్చి, పత్తి, పొగాకు వంటి వాణిజ్య పంటల సాగుకు అలవాటు పడిన రైతులు, వేరే పంటల సాగుపై మొగ్గుచూపడానికి ఇష్టపడటం లేదని, వారు కొత్త ఆలోచనలు చేయాలనే ప్రభుత్వం రైతన్నా మీకోసం కార్యక్రమం చేపట్టిందన్నారు.

# ఎంఎస్ఎంఈలకు భారీ ఊరట...

## పూచీకత్తు లేకుండానే రూ.20 లక్షల వరకు రుణం

**●గడచిన ఏడాదిలో ఆంధ్రప్రదేశ్‌లో 6.37లక్షల మందికి రుణాలు**

**●విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నకు లోక్‌సభలో కేంద్రం సమాధానం**



న్యూఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలకు ఊరటనిస్తూ, ఎటువంటి పూచీకత్తు (గ్యారెంటీ) లేకుండా ఇచ్చే రుణ పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ నిబంధన 2026 ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుందని మంత్రి తెలిపారు. లోక్‌సభలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఎంఎస్ఎంఈ పథకాలు, రుణాల వివరాలపై అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల వారీగా మంజూరైన ఎంఎస్ఎంఈ రుణాలు మంజూరైన వివరాలను మంత్రి తెలుపుతూ... మహారాష్ట్రలో అత్యధికంగా 15.76 లక్షల మేర పరిశ్రమలకు రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్‌లో 11.97లక్షలు, పశ్చిమ బెంగాల్ 11.69 లక్షలు, తమిళనాడులో 11.51 లక్షలు, కర్ణాటకలో 9.39 లక్షలు, ఆంధ్రప్రదేశ్‌లో 6.37లక్షలు, తెలంగాణలో 4.94 లక్షల పరిశ్రమలకు రుణాలను ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గడచిన ఏడాది 2,36425 మంది రుణాల కోసం ధరఖాస్తులు చేసుకోగా వాటిలో 17667 రుణ ధరఖాస్తులను మాత్రమే తిరస్కరించి మిగిలిన 218758 ధరఖాస్తు దారులైన ఎంఎస్ఎంఈ పారిశ్రామిక వేత్తలకు రుణాలను అందించినట్లు వివరించారు.

### ఏపీలో రుణాల జోరు

కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్‌లో ఎంఎస్ఎంఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. ధరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే ఆస్కారం కనపిస్తోందని ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల ద్వారా సుమారు 6.37 లక్షల మందికి రుణాలు మంజూరయ్యాయని తెలిపారు.

### కీలక పథకాలు - రాయితీలు

ఎంఎస్ఎంఈల కోసం అమలవుతున్న ప్రధాన పథకాలను మంత్రి పంకజ్ చౌదరి వివరించారు. ముద్రా యోజన పథకం (పీఎంఎంవై) గురించి తెలుపుతూ దీని కింద ఇచ్చే రుణ పరిమితిని రూ.20 లక్షలకు పెంచారన్నారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా 18 రకాల కులవృత్తుల వారికి తక్కువ వడ్డీకే (5%) రెండు విడతల్లో రూ.3 లక్షల వరకు రుణం అందిస్తున్నారన్నారు. కొత్త యూనిట్ల స్థాపనకు ఉత్పాదక రంగంలో రూ.50 లక్షలు, సేవా రంగంలో రూ.20లక్షల వరకు ఆర్థిక సాయం అందించేందుకు ఏర్పాటు చేసిన పథకం పీఎంఈజీపీ ద్వారా 15% నుంచి 35% వరకు సబ్సిడీ లభిస్తుందని మంత్రి వివరించారు.

# నెల్లూరులో జాతీయ చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం

## చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు చేయూత నివ్వండి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపు



నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కమిషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ చేనేత ఎగ్జిబిషన్‌ను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రారంభించారు. చేనేత వృత్తిపై ఆధారపడిన కార్మికులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో మన రాష్ట్రంలోని మంగళగిరి, ఉప్పాడ, బాపట్ల, చీరాల, శ్రీకాళహస్తి, వెంకటగిరి ప్రాంతాల నుంచే కాకుండా తెలంగాణ రాష్టానికి చెందిన గద్వాల, నారాయణపురంతో పాటు జమ్మూ కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుండి వచ్చిన విభిన్న చేనేత ఉత్పత్తులు ఈ ఎగ్జిబిషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికుల కష్టానికి, నైపుణ్యానికి ప్రతిరూపమైన ఈ వస్త్రాలు అత్యంత నాణ్యతతో ఉన్నాయని కొనియాడారు. ప్రజలందరూ ఈ ప్రదర్శనను సందర్శించి తమకు నచ్చిన చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 5వ తేదీ వరకు అందుబాటులో ఉండే ఈ ఎగ్జిబిషన్‌లో దేశ నలుమూలల నుండి వచ్చిన చేనేత ఉత్పత్తులను ఆదరించాలని పిలుపు నిచ్చారు. ఈ చేనేత ఎగ్జిబిషన్ జిల్లా హ్యాండ్ లూమ్ అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పండుగ 2.0 లో సీసీ రోడ్డు పారంభం

## కార్యక్రమంలో పాల్గొన్న గూడూరి ఎరిక్సన్ బాబు

యర్రగొండపాలెం (చైతన్యరథం): నియోజకవర్గం, త్రిపురాంతకం మండలం, గొల్లపల్లి గ్రామ పంచాయతీలో పల్లె పండుగ 2.0 కార్యక్రమం సందర్బంగా గ్రామాల అభివృద్దే లక్ష్యంగాప్రజల సంతోషమే ధ్యేయంగా గ్రామ అభివృద్ధికి అడుగులు వేస్తూ, రామాలయం దేవాలయం వద్ద రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్సన్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మేకల వలరాజు, గొల్లపల్లి గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# గిద్దలూరులో ఎమ్మెల్యే ముత్తుముల 'ప్రజా దర్బార్'

## పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం




గిద్దలూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే లక్ష్యంతో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సోమవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు వ్యక్తిగత, సామాజిక సమస్యలపై పెద్ద ఎత్తున అర్జీలు అందజేశారు. వాటిల్లో కొన్ని సమస్యలపై ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి తక్షణం స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని, ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమం లో టీడీపీ మండల, పట్టణ నాయకులు, కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టాలి

కదిరి (చైతన్యరథం): సమస్త జీవజాతులకు ప్రాణాధారమైన నీటి ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించడంతో పాటు నీటి సంరక్షణకు చీణూ రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల ద్వారా జల్ జీవన్ మిషన్, ఉపాధి హామీ పథకంతో రాష్ట్రవ్యాప్తంగా పలు నీటి సంరక్షణ, నీటి సరఫరా కార్యక్రమాలు చేపట్టింది. కార్యక్రమంలో భాగంగా నంబుల పూలకుంట ధనియాని చెరువు గ్రామంలో సుస్థిర నీటి వనరుల అభివృద్ధి నుండి సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ వరకు ఈ చర్యలు ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్ అవసరాలకు కూడా నీటి భద్రతను కల్పిస్తున్నాయి. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మనమందరం ప్రతి నీటి బొట్టును సంరక్షిద్దాం మన భవిష్యత్తును రక్షిద్దాం కదలి రావాలని అని కదిరి కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు.

# విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ఉపాధ్యాయులకు ఉదయగిరి ఎమ్మెల్యే సూచన



నందిగుంట (చైతన్యరథం): వింజమూరు మండలం నందిగుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గౌరవ ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పాఠశాల నిర్వహణ, విద్యార్థుల సంక్షేమం, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం కింద విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన, శుభ్రమైన, పోషకాహార భోజనం అందుతున్నదా లేదా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి ఎమ్మెల్యే గారు స్వయంగా తెలుసుకున్నారు. భోజనం తయారీ విధానం, వడ్డింపు పద్ధతి, పరిశుభ్రత ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న ఆహార పరిమాణం వంటి విషయాలను జాగ్రత్తగా గమనించారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి, విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమై వారితో కలిసి మధ్యాహ్న భోజనం తిన్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో పలకరించి వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. తరువాత పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలించిన ఎమ్మెల్యే గారు పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా, సురక్షితంగా ఉండేలా అధికారులు ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ శ్రద్ధ వహించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు భోజనం తయారు చేసే స్థలాన్ని పరిశీలించి పరిశుభ్రత, ఆహార నాణ్యత, వంటశాల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని ఆదేశించారు. పిల్లల ఆరోగ్యం, భద్రత, పోషకాహారం విషయంలో రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. అంతేకాక విద్యార్థుల భద్రతకు సంబంధించి కూడా ఎమ్మెల్యే కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా పాఠశాల సమీపంలో రహదారి దాటే సందర్భాల్లో చిన్నారులను అత్యంత జాగ్రత్తతో తీసుకెళ్లాలని, ఉపాధ్యాయులు తగిన పర్యవేక్షణ చేయాలని సూచించారు. విద్యార్థుల భద్రత అన్నది అత్యంత ప్రాధాన్య అంశమని పేర్కొంటూ, ప్రతి చిన్న విషయాన్నీ బాధ్యతతో చూడాలని ఉపాధ్యాయులకు హితవు పలికారు. ఈ ఆకస్మిక తనిఖీల ద్వారా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన భోజనం, సురక్షితమైన వాతావరణం కల్పించాలనే తన కట్టుబాటును మరోసారి చాటిచెప్పారు.



# పిల్లలతో ఎమ్మెల్యే సునీల్ కుమార్ సహపంక్తి భోజనం

గూడూరు (చైతన్యరథం): గూడూరు పట్టణంలోని గాంధీనగర్ ఆర్‌హెచ్ కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ సందర్శించారు. పిల్లలతో కలసి భోజనం చేశారు. ఆటలు ఆడుకోవడానికి వస్తువులు కావాలని పిల్లలు కోరగా పది రోజుల్లో అందిస్తానని హామీ ఇచ్చారు.



# తల్లినీ చెల్లినీ అవమానించిన హీనుడు జగన్‌రెడ్డి

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వరరెడ్డి



ఎమ్మిగనూరు (చైతన్యరథం): మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సతీమణి విజయమ్మ లేఖపై స్పందిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "ఇది మహిళల ఆస్తి హక్కులకు సంబంధించిన విషయం గానీ, జగన్ రెడ్డి కుటుంబానికి మాత్రమే చెందిన వ్యక్తిగత సమస్య కాదు" అని పేర్కొన్నారు. తన తండ్రి పాలన సమయంలో రూ. 43 వేల కోట్ల ఆస్తులు సంపాదించిన జగన్ రెడ్డి, చట్టప్రకారం తన తల్లికీ చెల్లికి సమాన హక్కులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మహిళల ఆస్తి హక్కులు రక్షితంగా ఉండాలంటే మహిళా లోకం జగన్‌ను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల ధనం, మానం, ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత నాయకులపై ఉంటుందని, అలాంటి విలువలు లేని వారికి రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా అని ప్రశ్నించారు. సునీతకు అండగా నిలిచి మహిళల ధన, మాన, ప్రాణాలు ఆస్తి హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. తల్లి, చెల్లిని గౌరవించే భారతీయ సంస్కృతి సంప్రదాయాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. సాక్ష్యాధారాలను ధ్వంసం చేయడం తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయాల్సిన వ్యక్తి ముందుగా తన కుటుంబానికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. 2004లో తన ఆస్తి రూ. 1.74 కోట్లు మాత్రమేనని ప్రకటించిన జగన్ రెడ్డి, తరువాత తన తండ్రి అధికారాన్ని ఉపయోగించుకుని భారీ స్థాయిలో అక్రమ ఆస్తులు సంపాదించారని సీబీఐ న్యాయస్థానంలో చార్జ్‌షీట్లు దాఖలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ మహిళా నాయకులు, టీడీపీ పట్టణ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ " పథకంలో భాగంగా రైతన్నలకు ఏడాదికి రూ.20,000/- వేలు ఆర్థిక సాయం. మూడవ విడత నిధుల విడుదల సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పథకం అమలుతీరును అడిగితెలుసుకున్న ఎమ్మెల్యే బుడ్డా. రైతన్నలతో మమేకమై ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మెరుగైన మార్కెటింగ్, సాగునీటి భద్రత ప్రకృతి వ్యవసాయంపై చర్చించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

# కిడ్నీ వ్యాధితో బాధితుడు మౌలాబీకి ఎమ్మెల్యే రూ. పదివేల సాయం

గిద్దలూరు (చైతన్యరథం): టౌన్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన పోతుగంటి మౌలాబి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వెంటనే స్పందించారు. బాధితురాలి కుమారుడు, వికలాంగుడైన పోతుగంటి దస్తగిరిని పిలిపించి పరామర్శించారు. తక్షణ సహాయంగా 10,000 ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ఒంగోలులోని సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి, మౌలాబికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితురాలి కుమారుడు వికలాంగుడైన దస్తగిరి తో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాము అందించిన 10000 రూపాయలను ఆసుపత్రి ఖర్చులకు వినియోగించుకోవాలని సూచించారు అంతేకాకుండా ఏ అవసరం ఉన్నా తనను వచ్చి కలవాలని దస్తగిరికి ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా మౌలాబి కుమారుడు దస్తగిరి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ కాలనీ నివాసులు పాల్గొన్నారు.

# కదిరిలో సందడిగా రైతన్నా... మీ కోసం!

## పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



కదిరి (చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాలను, ప్రతి రైతు ఇంటికి వెళ్లి అవగాహన కల్పించే కార్యక్రమం "రైతన్నా... మీ కోసం". కదిరి నియోజకవర్గం నంబుల పూలకుంట మండలం మర్రికొమ్మదిన్నె గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో పాల్గొని డోర్ టు డోర్ రైతుల ఇంటి వద్దకు వెళ్ళి అన్నదాత సుఖీభవ విడతల వారీగా డబ్బులు పాడినాయా లేదా అని రైతులతో నాయకులు పలకరించారు. కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని తెలియజేస్తూ కరపత్రాలను అంధజేసిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, నంబులపూల కుంట మండల ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రైతు సోదరులు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఓడీసీలో రైతన్నా మీ కోసం

పుట్టపర్తి (చైతన్యరథం): ముఖ్య మంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కల్పించడం కోసం ఓడీసీ మండలం పరిధిలో "రైతన్న మీ కోసం" కార్యక్రమాన్ని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్థానిక అధికారులు కూటమి నాయకులతో కలిసి నిర్వహించారు. వ్యవసాయ అభివృద్ధికి ఊతమిచ్చే పంచ సూత్రాలతో పాటు వివిధ అంశాలపై రైతులకు కరపత్రాలను పంచి అవగాహన కల్పించారు.

# సీఎం చంద్రబాబుతోనే మత్స్యకారుల సంక్షేమం సాధ్యం

## ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ ఛైర్మెన్ యాటగిరి రాంప్రసాద్



కడప (చైతన్యరథం): మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్ని రకాలుగా మేలు జరిగినా, జరగబోతోందన్నా, అది తెలుగుదేశం పార్టీ, నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ ఛైర్మెన్ యాటగిరి రాంప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సముద్రంలో రాష్ట్ర పరిధిలోకి ఇతర రాష్ట్ర బోట్లు అక్రమంగా చొరబడితే రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా నాలుగు శాఖల సిబ్బందితో ప్రత్యేక పెట్రోలింగ్ బోట్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నెల్లూరు జిల్లా జువ్వెలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలోని మత్స్యకారుల గ్రామాలలో నాలుగు రోజులుగా జరుగుతున్న సమస్యలను గుర్తించి మత్స్య శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, కమ్యూనిటీ మంత్రి కొల్లు రవీంద్ర సూచనలతో ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. శాశ్వత పరిష్కారం చేసేందుకు మన సరిహద్దులోకి అక్రమంగా చొరబడుతున్న తమిళనాడు, పాండిచేరీ రాష్ట్రాలకు చెందిన బోట్లను అరికట్టేందుకు గస్తీ నిర్వహించాలని అందుకు నిన్నటి నుంచి తక్షణమే చర్యలు తీసుకుందన్నారు. మొదటి రోజే అటవీ,మత్స్య శాఖ, మెరైన్ పోలీస్, స్థానికి ఫిషింగ్ బోట్ల సభ్యుల పర్యవేక్షణలో జరిగిన గస్తీలో రెండు తమిళనాడు బోట్లను పట్టుకోవడం కూడా జరిగిందన్నారు. మత్స్యకారుల శ్రేయస్సు కోసం 1994 ఫిషరీస్ చట్టాన్ని కొంత మేర సవరణలు చేసి... డ్రోన్ టెక్నాలజీ ద్వారా అక్రమంగా చొరబడుతున్న బోట్లను గుర్తించి వారి రాష్ట్రాలకు సమాచారం ఇవ్వడంతో పాటు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పశ్చిమ ఆసియాలో యుద్ధం కారణంగా పరిశ్రమల ఆయిల్ ధర లీటరకు 23 రూపాయలు పెరిగిందని, ఆ భారం మత్స్యకారుల బోట్లపై పడకూడదని అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర సూచనలతో కూటమి ప్రభత్వం, ఆప్కాఫ్, మత్స్యశాఖ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని ఆయిల్ సంక్షోభం ఉన్నా మత్స్యకారుల బోట్లకు గత రేట్ల మాదిరిగానే ఆయిల్ సరఫరా చేస్తున్నామని వివరించారు. వేట నిషేధ సమయంలో అర్హులైన ప్రతి మత్స్య కారునికి 20వేల చొప్పున వారికి అందుతోందన్నారు. అర్హులైన కొత్త సభ్యులకు కూడా మత్స్యకార సేవ లబ్ధిని అందిస్తామన్నారు. వాస్తవం ఇలా వుంటే వైసీపీ నాయకులు, విషం చిమ్మే సాక్షి మీడియా అవాస్తవాలు ప్రచురించడం, ప్రసారం చేయడం మత్స్యకారులకు ద్రోహం చేసినట్లేనన్నారు. ఇలాంటి వైసీపీ కుట్రలను అటు మత్స్యకారులు, ఇటు ప్రజలు నమ్మరని కూటమి సర్కారుకు అండగా ఉంటారని అన్నారు. ఈ సమావేశంలో మీడియా కో ఆర్డినేటర్ జనార్ధన్, 5వ డివిజన్ ఇంఛార్జి కొమ్మలపాటి సురేష్, టీడీపీ నాయకులు బత్తల వెంకట్, వర్ధిబోయిన రాము తదితరులు పాల్గొన్నారు.









# లండన్‌లో తెలుగు పరిమళాలు



## వేడుకగా 'టీఏఎల్' 21వ వార్షికోత్సవం

## ఒకే వేదికపై వందలాది తెలుగు కుటుంబాలు

## అంబరాన్నంటిన ఉగాది సంబరాలు

**నార్త్ హాల్ట్ (లండన్):** బ్రిటన్ రాజధాని లండన్ నడిబొడ్డున తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు వెల్లివిరిశాయి. తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (టీఏఎల్) ఆధ్వర్యంలో 21వ వార్షికోత్సవం, ఉగాది వేడుకలు వెస్ట్ లండన్‌లోని నార్త్ హాల్ట్‌లో కన్వీనర్ వాసుదేవ రెడ్డి మేరెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్ రవి సబ్బా, ట్రస్టు బోర్డు సభ్యుల సమష్టి కృషితో అత్యంత వైభవంగా జరిగాయి. యూకే నలుమూలల నుంచి వచ్చిన వందలాది తెలుగు కుటుంబాలతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. రెండు దశాబ్దాలుగా యూకేలో తెలుగు భాష, సంస్కృతి, సమాజ సేవను ప్రోత్సహిస్తున్న టీఏఎల్ ప్రయాణాన్ని ఈ వేడుక ప్రతిబింబించింది.

**లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు:** హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడు లార్డ్ నాగరాజ్ (ఉదయ్ నాగరాజ్)కు ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 'లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్' పురస్కారం అందజేశారు. హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు ఆయన నియామకంతో పాటు నాయకత్వం, కృత్రిమ మేధస్సు రంగాల్లో ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తించారు.

**వందేమాతరం శ్రీనివాస్ సంగీత విభావరి:** ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ సంగీత కచేరీ ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. తెలుగు సంగీత, సాహిత్యాలకు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన్ను 'కల్చరల్ ఎక్సలెన్స్' పురస్కారంతో సత్కరించారు.

**జానపద నీరాజనం:** జానపద కళాకారులు రెలరే గంగ, నల్గొండ గద్దర్ (కాసాల నర్సన్న) తమ ఆట పాటలతో తెలంగాణ జానపద సొబగులను లండన్ గడ్డపై ఆవిష్కరించారు. ప్లేబ్యాక్ సింగర్స్ అఖిల్ చంద్ర, శ్రీనికా మహతి సంప్రదాయ, ఆధునిక గీతాలతో ప్రేక్షకులను అలరించగా యాంకర్ రవి బృందం కార్యక్రమాన్ని ఆకర్షణీయంగా నడిపించింది. 'టాల్' కల్చరల్ సెంటర్ల విద్యార్థుల ప్రదర్శనలు కొత్త తరం తెలుగు కళలను ఎంత చక్కగా పుణికిపుచ్చుకుంటుందో చాటిచెప్పాయి.





**వార్షిక పత్రిక ఆవిష్కరణ:** 'మా తెలుగు 2026' వార్షిక పత్రికను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. దీనికి ఎడిటర్‌గా వ్యవహరించిన వంశీ మోహన్ సింగళూరిని నిర్వాహకులు సన్మానించారు.

TPL **సీజన్ ప్రకటన:** క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో త్వరలో ప్రారంభం కానున్న T20 TAL ప్రీమియర్ లీగ్ (TPL)' క్రికెట్ సీజన్ పోస్టర్‌ను విడుదల చేశారు.

**ప్రముఖుల ప్రశంసలు:**

ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ సీమా మల్హోత్రా మాట్లాడుతూ... పరాయి దేశంలో ఉన్నా తెలుగు భాషా సంస్కృతులను కాపాడుకునేందుకు 'టీఏఎల్' పోషిస్తున్న పాత్ర అభినందనీయమని కొనియాడారు. చైర్మన్ రవి సబ్బా మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు మన సంస్కృతిని అందించే బాధ్యతను ఉగాది గుర్తు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్‌పర్సన్లు, ప్రస్తుత బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

**వాలంటీర్లు, దాతలకు ధన్యవాదాలు:**

ఈ వేడుక విజయవంతం కావడానికి అంకితభావంతో పనిచేసిన రవీందర్ రెడ్డి గుమ్మకొండ, రవి వాస, లక్ష్మణ్ కోట, రాయ్ బొప్పన, శ్రీహరి అరిగె, పవన్ తిరునగరి, సునీత అరిగె, మాధవి తొటకూరు, ఉమ అనంతుల, బిందు పుట్లూరు, మురళి కోట తదితర వాలంటీర్లకు స్పాన్సర్లకు కన్వీనర్ వాసు మేరెడ్డితో పాటు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.









# ఉత్తర అమెరికాలో ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా శ్రీనివాస్ మిరియాల



**ఉత్తర అమెరికా:** నార్త్ అమెరికాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక ప్రతినిధిగా జనసేన ఐటీ చైర్మన్ మిరియాల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

కాగా ఉత్తర అమెరికాలో ఆంధ్రప్రదేశ్ తరఫున ప్రత్యేక ప్రతినిధిగా ఎన్నారై టీడీపీ సమన్వయకర్త కోమటి జయరాంను ఇప్పటికే నియమించిన సంగతి తెలిసిందే. రెండేళ్లపాటు జయరాం ఆ పదవిలో కొనసాగబోతున్నారు. దీంతో టీడీపీ తరఫున ఒకరు, జనసేన తరపున మరొకరు ఆ పదవిలో కొనసాగుతారు.

శ్రీనివాస్‌కి ప్రొడక్ట్, బిజినెస్ డెవలప్‌మెంట్‌లో ఇరవై సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. ఇందులో ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్, మొబైల్, టెలికం పరిశ్రమల్లో పది సంవత్సరాలకు పైగా నాయకత్వ పాత్రల్లో పనిచేశారు. శ్రీని మూడు యూఎస్ పేటెంట్లను కలిగి ఉన్నారు. యూఎస్, యూరప్, ఆసియా మార్కెట్లలో సిస్టమ్ ఇంటిగ్రేటర్లు, క్యారియర్లు, డివైస్ తయారీదారుల ద్వారా వ్యూహాత్మక భాగస్వామ్యాలను నిర్మించడం, ఉత్పత్తులను విడుదల చేయడంలో ప్రపంచవ్యాప్త అనుభవం ఉంది. ఆయన ప్రస్తుత పాత్రలో యూరప్, APAC మార్కెట్ల కోసం AIOps ప్రొడక్ట్ మెసేజింగ్, GTM వ్యూహ అభివృద్ధి, అమలును నడిపించడం వంటివి ఉన్నాయి.

# మేమంతా మీతో ఉన్నాం... ఆందోళన వద్దు

## పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం తొందరలో కుదుటపడుతుందని ఆశిస్తున్నా

## గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగువారితో వర్చువల్ సమావేశంలో ఎమ్మెల్సీ కె.నాగబాబు



**అమరావతి (చైతన్యరథం):** 'గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులు, ముఖ్యంగా తెలుగువారికి ఏ విధమైన ఆపద వచ్చినా జనసేన పార్టీ, కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది...ఎవ్వరూ ఏ విధమైన ఆందోళన చెందవద్దు' అని ఎమ్మెల్సీ కె.నాగబాబు భరోసా ఇచ్చారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగువారితో ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయకుమార్ నేతృత్వంలో జరిగిన వర్చువల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణంలో చిక్కుకుని ఆందోళనకు గురవుతున్న తెలుగు ప్రజలు, జనసైనికులు, వీర మహిళలతో నాగబాబు మాట్లాడి వారిలో ధైర్యాన్ని నింపారు. ప్రస్తుతం ఉన్నటువంటి అనిశ్చితి వాతావరణం సాధ్యమైనంత తొందరలో కుదుటపడుతుందని ఆశిస్తున్నట్టు చెప్పారు. గల్ఫ్ దేశాల్లో స్థిరపడిన వేలాది మంది తెలుగు ప్రజలు నిత్యం ఒకరికొకరు పలకరించుకుంటూ ఎటువంటి పరిస్థితులు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొనే విధంగా ఉండాలన్నారు. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్, కువైట్, ఒమన్, బహ్రెయిన్ దేశాల నుంచి వర్చువల్ సమావేశంలో హాజరైన ప్రతి ఒక్కరి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితి ఆందోళనకరంగా, ఆర్థికపరమైన నష్టాలు ఉన్నప్పటికీ మానసికంగా దృఢంగా ఉన్నామని వారు తెలిపారు. తట్టుకోలేనంత భయానక పరిస్థితులు లేవని బదులిచ్చారు. అందరూ బాగుండాలని నాగబాబు ఆకాంక్షించారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే జనసేన పార్టీ, కూటమి ప్రభుత్వం అందుబాటు లో ఉంటుందని స్పష్టం చేశారు.

జాతీయం

చైతన్యరథం

## భారత్‌కు చేరువలో... హార్మూజ్ జలసంధిని దాటిన 'జగ్ వసంత్', 'పైన్ గ్యాస్'



దేశంలో ఇంధన కొరతపై ఆందోళన చెందుతున్న ప్రజలకు ఒకింత ఉపశమనం లభించింది. పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, హార్మూజ్ జలసంధి వద్ద నిలిచిపోయిన భారత ఎల్పీజీ నౌకలు ఒక్కొక్కటిగా స్వదేశానికి బయల్దేరాయి. సోమవారం ఉదయం రెండు కీలక నౌకలు అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు ధ్రువీకరించాయి.

### జగ్ వసంత్, పైన్ గ్యాస్ సురక్షితం

ఇరాన్‌లోని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అనుమతితో 'జగ్ వసంత్', 'పైన్ గ్యాస్' అనే రెండు భారీ ఎల్పీజీ నౌకలు హార్మూజ్ జలసంధిని దాటాయి. ప్రస్తుతం ఇవి అంతర్జాతీయ జలాల్లో ప్రయాణిస్తున్నాయని, మరికొద్ది రోజుల్లోనే భారతీయ ఓడరేవులకు చేరుకుంటాయని అధికారులు వెల్లడించారు. ఈ నౌకల రాకతో దేశీయంగా వంట గ్యాస్ లభ్యత పెరిగి సరఫరా మెరుగుపడనుంది.

### కేంద్రం దౌత్య విజయం

ఉద్రిక్తతల కారణంగా భారత నౌకలు రోజుల తరబడి అక్కడే నిలిచిపోవడంతో, కేంద్ర ప్రభుత్వం ఇరాన్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపింది. ప్రధాని మోదీ నేతృత్వంలోని దౌత్య యంత్రాంగం చొరవతో ఈ నౌకల ప్రయాణానికి మార్గం సుగమమైంది.

### అడ్డంకులు ఎదురైనా వీడని పట్టు

ఇరాన్ సీనియర్ నేత అలీ లారిజానీ మరణం, ఆ దేశ చమురు క్షేత్రాలపై అమెరికా దాడుల వంటి పరిణామాలతో అనుమతులు లభించడంలో తీవ్ర జాప్యం జరిగింది. ఒకానొక దశలో ఒక్కో నౌక హార్మూజ్ దాటడానికి సుమారు రూ.18 కోట్లు వరకు ఛార్జీలు వసూలు చేస్తున్నారన్న వార్తలు వచ్చినా భారత్ పట్టువిడవకుండా తన నౌకలను సురక్షితంగా బయటకు తీసుకురాగలిగింది.

## అసెంబ్లీ ఎన్నికల వేళ ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని రాజకీయ పార్టీలకు భారత ఎన్నికల సంఘం శుభవార్త చెప్పింది. ఎన్నికల ప్రచారం కోసం జాతీయ, రాష్ట్రస్థాయి గుర్తింపు పొందిన పార్టీలకు ఉచిత ప్రసార సమయాన్ని కేటాయిస్తూ 'డిజిటల్ వోచర్లను' జారీ చేస్తున్నట్టు ప్రకటించింది.

### దూరదర్శన్, ఆకాశవాణిలో ఉచిత ప్రచారం

ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 39ఏ ప్రకారం ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. కేవలం ప్రభుత్వ మీడియా సంస్థలైన దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో మాత్రమే ఈ ఉచిత ప్రసార అవకాశం ఉంటుంది. అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన పార్టీలకు ఇది వర్తిస్తుంది. ప్రతి గుర్తింపు పొందిన పార్టీకి కనీసం 45 నిమిషాల ఉచిత సమయం కేటాయిస్తారు. గత ఎన్నికల్లో పార్టీల పనితీరు ఆధారంగా అదనపు సమయం లభించే అవకాశం ఉంది.

### డిజిటల్ వోచర్ల ప్రత్యేకత

ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు ఈసారి ఐటీ ప్లాట్‌ఫాం ద్వారా డిజిటల్ టైమ్ వోచర్లను ఈసీఐ అందజేస్తోంది. అభ్యర్థుల జాబితా విడుదలైనప్పటి నుంచి పోలింగ్‌కు రెండు రోజుల ముందు వరకు ఈ ప్రసార విండో అందుబాటులో ఉంటుంది. పారదర్శకమైన డ్రా పద్ధతిలో పార్టీల ప్రసార స్లాట్‌లను ఖరారు చేస్తారు. రాజకీయ పార్టీలు తమ ప్రసంగాల ట్రాన్స్‌క్రిప్టులను, రికార్డింగ్‌లను ముందుగానే సమర్పించాల్సి ఉంటుంది.

ఈ డిజిటల్ చొరవ ద్వారా రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలను, విధానాలను ప్రజల్లోకి మరింత సులభంగా తీసుకువెళ్లే అవకాశం కలుగుతుందని ఎన్నికల సంఘం భావిస్తోంది.

## భారతీయుల ప్రాణాలే ముఖ్యం

### గల్ఫ్ దేశాల నుంచి 3.75 లక్షల మందిని తీసుకొచ్చాం : లోక్‌సభలో ప్రధాని మోదీ



పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం భారత్‌కు అనేక సవాళ్లను విసిరిందని, భారతీయుల భద్రతే తమ తొలి ప్రాధాన్యమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ ఉద్రిక్తతలపై సోమవారం ఆయన లోక్‌సభలో మాట్లాడారు. యుద్ధ భూమిలో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకువస్తున్నట్లు ప్రకటించారు.

### భారతీయుల భద్రతకు పెద్దపీట

యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 3.75 లక్షల మంది భారతీయులను సురక్షితంగా స్వదేశానికి చేర్చామని ప్రధాని తెలిపారు. అలాగే యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న వెయ్యి మంది విద్యార్థులు కూడా తిరిగి వచ్చారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే సీబీఎస్ఈ అక్కడ 10, 12 తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసిందని వివరించారు. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న కోటి మంది భారతీయుల కోసం భారత రాయబార కార్యాలయాలు నిరంతరం శ్రమిస్తున్నాయని తెలిపారు. యుద్ధం కారణంగా ముడిచమురు, గ్యాస్ దిగుమతులకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని చెప్పారు. గతంలో 27 దేశాల నుంచే ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవాళ్లమని, ఇప్పుడు ఆ సంఖ్యను 41 దేశాలకు పెంచామని వెల్లడించారు. ప్రస్తుతం మన వద్ద 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోలియం నిల్వలు ఉన్నాయని, వీటిని 65 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు హామీ ఇచ్చారు. ఇంధనంలో ఇథనాల్ కలపడం ద్వారా ఏటా 4.5కోట్ల బారెళ్ల ముడిచమురు దిగుమతులను తగ్గించగలిగామని ప్రధాని పేర్కొన్నారు.

### శాంతియుత పరిష్కారమే మార్గం

పశ్చిమాసియాలో శాంతి నెలకొనేలా చర్చల ద్వారా పరిష్కారం కనుగొనాలని అన్ని పక్షాలను ప్రోత్సహిస్తున్నట్టు మోదీ పునరుద్ఘాటించారు. ఇప్పటికే ఆయా దేశాల నేతలతో రెండుసార్లు మాట్లాడానని చెప్పారు. అలాగే రైతులు ఇబ్బంది పడకుండా యూరియా, ఇతర ఎరువుల సరఫరాను నిరంతరం కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు.

## తమిళనాట సీట్ల పంపకం

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడు రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. నామినేషన్ల ప్రక్రియకు వారం ముందే ప్రధాన కూటములు సీట్ల పంపకాలను కొలిక్కి తెచ్చాయి. మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు అన్నాడీఎంకే, డీఎంకే తమ మిత్రపక్షాలకు కేటాయించిన స్థానాల వివరాలను వెల్లడించాయి. ఎన్డీయే కూటమిలో సీట్ల లెక్కలివే: అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సహా కీలక నేతల సమక్షంలో ఎన్డీయే కూటమి సీట్ల ఒప్పందం ఖరారైంది. బీజేపీ: గత ఎన్నికల కంటే 7 స్థానాలు అదనంగా ఈసారి 27 సీట్లలో పోటీ చేయనుంది. పీఎంకే: అన్బుమణి రామ్‌దాస్ నేతృత్వంలోని ఈ పార్టీకి 18 స్థానాలు కేటాయించారు. ఏఎంఎంకే: టీటీవీ దినకరన్ సారథ్యంలోని పార్టీకి 11 సీట్లు దక్కాయి. డీఎంకే కూటమిలో 'సర్దు'బాటు: అధికార డీఎంకే సైతం తన మిత్ర పక్షాలతో పంపకాలను వేగవంతం చేసింది. కాంగ్రెస్: గతంలో కంటే 3 సీట్లు ఎక్కువగా.. అంటే 28 స్థానాల్లో పోటీ చేయనుంది. ఇతర పార్టీలు: సీపీఐకి 5, ఎండీఎంకేకు 4, కేఎండీకే, ఐయూ ఎం ఎల్, ఎంఎంకేలకు 2 సీట్ల చొప్పున కేటాయించారు. సీపీఎం, డీఎం డీకే, వీసీకే లతో చర్చలు తుది దశలో ఉన్నాయి.

## ఎల్పీజీ కష్టాలకు చెక్

### ప్రత్యామ్నాయంగా 'డైమిథైల్ ఈథర్' బిట్స్ పిలానీ శాస్త్రవేత్తల సరికొత్త ఆవిష్కరణ!

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుని ఎల్పీజీ సరఫరాపై ఆందోళనలు నెలకొన్న తరుణంలో హైదరాబాద్ బిట్స్ పిలానీ శాస్త్రవేత్తలు శుభవార్త చెప్పారు. వంట గ్యాస్‌కు ప్రత్యామ్నాయంగా 'డైమిథైల్ ఈథర్' వినియోగం సాధ్యమేనని వారు నిరూపించారు. బిట్స్ పిలానీ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ విభాగాధిపతి శౌనక్ రాయ్ నాయకత్వంలో సత్యపాల్ సింగ్, రిటైర్డ్ ప్రొఫెసర్ బీఎం రెడ్డి తదితరుల బృందం ఈ వినూత్న సాంకేతికతను అభివృద్ధి చేసింది. తయారీ విధానం: విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుంచి వెలువడే వ్యర్థ వాయువులను ప్రయోగశాలలో సృష్టించి వాటిని 'బై-ఫంక్షనల్' పదార్థాల సహాయంతో నీటి ఎలక్ట్రోలిసిస్ ద్వారా వచ్చిన హైడ్రోజన్‌తో కలిపారు. ఈ ప్రక్రియ ద్వారా దానిని 'డైమిథైల్ ఈథర్'గా మార్చే సాంకేతికతను సాధించారు. పర్యావరణ హితం: సాధారణ ఎల్పీజీతో పోలిస్తే ఈ ఇంధనం కాలుష్య కారకాలను చాలా తక్కువగా విడుదల చేస్తుందని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు.

### యుద్ధ భయాల వేళ ఊరట

ఇరాన్, అమెరికా ఉద్రిక్తతల వల్ల భవిష్యత్తులో గ్యాస్ దిగుమతులకు ఆటంకం కలిగినా, దేశీయంగా అందుబాటులో ఉన్న వనరులతోనే ఈ ప్రత్యామ్నాయ ఇంధనాన్ని తయారు చేసుకోవచ్చని ఈ పరిశోధన నిరూపిస్తోంది. ఇది ఇంధన రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించడానికి దోహదపడనుంది.



## పీజీ మెడికల్ సీట్లు వృథా కానివ్వొద్దు

### కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టులో విచారణ



తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో కౌన్సెలింగ్ పొడిగింపునకు సంబంధించి అనుమతి ఇవ్వకపోవడంపై వివరణ ఇవ్వాలని మెడికల్ కమిషన్‌కు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు పీజీ కోర్సుల్లో చేరేందుకు సిద్దంగా ఉన్నారని, సీట్లు వృథా కాకుండా చూడాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపు అంశంపై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. తెలుగు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న మెడికల్ పీజీ సీట్ల భర్తీ వ్యవహారంపై వైద్య విద్య కళాశాల యాజమాన్యాలు ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28వ తేదీతో కౌన్సెలింగ్ ముగిసిందని, అయితే ఆ తేదీకి ఆంధ్రప్రదేశ్‌లో 246 సీట్లు, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని న్యాయస్థానం దృష్టికి కాలేజీ యాజమాన్యాలు తీసుకువచ్చాయి. వీటిలో ఏపీలో సుమారు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ అలోక్ అరాథే ధర్మాసనం దృష్టికి యాజమాన్యాల తరపు న్యాయవాదులు తీసుకొచ్చారు. కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని... కానీ గడువు ముగియడంతో కౌన్సెలింగ్ ముగించారని యాజమాన్యాలు ప్రస్తావించాయి. గడువు పెంచాలని ఫిబ్రవరి 28వ తేదీకి ముందే జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి సంబంధిత యూనివర్సిటీలు, కాలేజీలు విజ్ఞప్తి చేశాయి. యాజమాన్యాలు విజ్ఞప్తి చేసినా ఎన్ఎంసీ నుంచి ఎలాంటి సమాధానమూ రాలేదని కోర్టుకు న్యాయవాదులు చెప్పారు.

# భయపెట్టడమే యుద్ధతంత్రం?

- ‘ఎంత దూరమైనా..’ అంటూ కవ్విస్తోన్న ఇరాన్
- యుద్ధానికి మరింత ఆజ్యంపోసే వ్యూహం
- కలసిరాని మిత్రపక్షాలపై ట్రంప్ గుర్రు
- ముందుకా? వెనక్కా? అన్న సందిగ్ధంలో నాన్చుడు
- ఇజ్రాయెల్ అమెరికా లక్ష్యాలమధ్య వైరుధ్యం!



ప్రత్యర్థిని కవ్విస్తూ యుద్ధం అంచుల వరకూ తీసుకెళ్లడం అమెరికా– సోవియట్ యూనియన్ ప్రచ్ఛన్న యుద్ధంలో కీలకం. శత్రువును నిత్యం భయం గుప్పిట్లో ఉంచడమే ఇక్కడ ప్రధాన వ్యూహం. తాజా గల్ఫ్ పోరులో ఇరాన్ ఇదే ఎత్తుగడను అనుసరిస్తున్నట్టు స్పష్టమవుతోంది. అవసరమైతే యుద్ధాన్ని ఎంత దూరమైనా తీసుకెళ్తానన్న సంకేతాలు ఇవ్వడం ద్వారా ప్రత్యర్థి పక్షాన్ని ఒకింత భయం గుప్పిట్లో టెహ్రాన్ ఉంచుతోంది. తాజా యుద్ధంలో ఇదే ఆ దేశ ప్రధానాస్త్రంగా ఉంది. తరచి చూస్తే.. తాజా యుద్ధంలో మొదటి ఆరు రోజుల్లోనే అమెరికాకు 1,270 కోట్ల డాలర్లు ఖర్చయ్యాయి. ఈ నేపథ్యంలో 20 వేల కోట్ల డాలర్లు ఇవ్వాలని అమెరికా రక్షణ శాఖ.. కాంగ్రెస్‌ను అడుగుతోంది. ముడిచమురు ధరకు అమాంతం గా రెక్కలు వచ్చాయి. ఇరాన్ దాడుల్లో.. ప్రపంచంలోనే అతిపెద్ద సహజవా యు కర్మాగారం రస్ లఫాన్ దెబ్బతింది. ఖతార్‌కు మకుటాయమానమైన ఈ ప్లాంట్ పూర్తిస్థాయిలో తెరుచుకోవడానికి కనీసం ఐదేళ్లు పడుతుంది. దీనివల్ల ఏటా 2వేల కోట్ల డాలర్ల నష్టాన్ని ఆ దేశం మూటగట్టుకోవాల్సి వస్తోంది. మొత్తమ్మీద బహ్రెయిన్ నుంచి అబుధాబీ వరకూ చమురు డిపోలన్నీ చౌకైన ఇరాన్ డ్రోన్ల దాడికి గురవుతున్నాయి. హర్మూజ్ జలసంధి దిగ్బంధంతో చాలా దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు మొదలయ్యాయి. అంతం ఎప్పుడో తెలియని రీతిలోకి పోరు జారిపోయింది. ఇది ఏరోజు ఏ మలుపు తీసుకుంటుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది.

### ముందే చెప్పినా..

తమపై దాడి చేస్తే గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా స్థావరాలపై విరుచుకుపడతామని ఇరాన్ మొదటినుంచీ హెచ్చరిస్తూనే ఉంది. ఈసారి అమెరికా యుద్ధం మొదలుపెడితే అది ప్రాంతీయ ఘర్షణగా మారుతుందని ఇటీవల మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ గత నెలలో స్పష్టంచేశారు. అయినా ప్రస్తుత ఇరాన్ ప్రతిదాడులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపును విస్మయంలో ముంచెత్తుతున్నాయి. టెహ్రాన్ ప్రతిఘటన సామర్థ్యాన్ని అగ్రరాజ్యం సీరియస్‌గా తీసుకోలేదని దీన్నిబట్టి తేటతెల్లమవుతోంది. తమ ఇంధన మౌలిక వసతులపై దాడి చేస్తే యుద్ధంలో కొత్త దశ మొదలవుతుందని ఇటీవల దాడుల్లో చనిపోయిన ఇరాన్ భద్రతా విభాగం అధిపతి అలీ లారిజానీ హెచ్చరించారు. అయినా ఇరాన్‌లోని సౌత్ పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడి చేసింది. దీనికి ప్రతికారంగా రస్ లఫాన్‌పై టెహ్రాన్ దాడి చేసింది. తమవద్ద ఇంకా ‘ఆప్షన్లు’ ఉన్నాయని, సరైన సమయంలో వాటిని బయటకు తీస్తామని ఇరాన్ ఉన్నతాధికారి ఒకరు ఇటీవల హెచ్చరించారు. గల్ఫ్ ప్రాంతంలోని నిర్లవణీకరణ కేంద్రాలపై దాడి వ్యూహం కూడా ఇందులో ఉండొచ్చని భావిస్తున్నారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే గల్ఫ్ ప్రాంతంలో చాలాచోట్ల ఈ కర్మాగారాలే ప్రధాన తాగునీటి వనరులు. ఇవి ధ్వంసమైతే పెను సంక్షోభం తప్పదు.

### ఎంతకైనా..

ఈ పరిణామాలను విశ్లేషిస్తే యుద్ధానికి మరింత ఆజ్యం పోయడానికి ఇరాన్ ఏమాత్రం సంకోచించడంలేదని స్పష్టమవుతోంది. అవసరమైతే ఎంత దూరమైనా పోవడానికి సిద్ధమన్న సంకేతాన్ని టెహ్రాన్ ఇస్తోంది. ఈ ఎత్తుగడనే ఒక పెద్ద ఆయుధంగా ఆ దేశం మలచుకుంటున్నట్టు అర్థమవుతోంది. ఇది ఎసిమెట్రీ వ్యూహం.

ప్రత్యర్థులతో పోల్చినప్పుడు సైనికంగా తాను బలహీనంగా ఉన్నా.. అంతర్జాతీయ దుర్బలతలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా శత్రువుకు ఆర్థికంగా, రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితిని కలిగించడం ఇందులో ప్రధాన సూత్రం. ఇందులో ఇరాన్‌కు పోయేదేమీ లేదు. పైపెచ్చు లబ్ధి పొందుతోంది.

ఇరాన్ విచ్ఛిన్నమైతే ఆర్థిక మాంద్యం తలెత్తడంతోపాటు ఐరోపా దేశాల్లోకి భారీగా శరణార్థులు వెల్లువెత్తుతారని ఇటలీ ఆందోళన వ్యక్తంచేయడం ఇక్కడ ప్రస్తావనార్హం. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించడానికి యుద్ధనౌకలను పంపాలన్న ట్రంప్ పిలుపునకు ఐరోపా సానుకూలంగా స్పందించకపోవడానికి ప్రధాన కారణం.. యుద్ధవిస్తరణ భయమే.

### ట్రంప్ ఆగ్రహం

తాజా పరిణామాలపై ట్రంప్ ఆగ్రహంగా ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. కలిసిరాని ఐరోపా మిత్రపక్షాలపై ఆయన కారాలుమిరియాలు నూరుతున్నారు. యురేనియం శుద్ధి కర్మాగారాలను పునర్ నిర్మించడానికి ఇరాన్ ప్రయత్నించడంలేదంటూ కాంగ్రెస్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అమెరికా ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ మండిపడుతున్నారు. యుద్ధంపై చాలావరకూ మౌనవ్రతం దాల్చిన ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్‌పైనా ఆయన గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది.

యుద్ధంలో ఇజ్రాయెల్, అమెరికా లక్ష్యాల మధ్య వైరుధ్యం కూడా కొట్టొచ్చినట్లు కనపడుతోంది. సౌత్ పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడి దీనికి నిదర్శనం. దీనిపై ట్రంప్ బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేయాల్సి వచ్చింది.

## ఇరాన్‌తో చర్చలు..

**ఐదు రోజుల వరకూ దాడుల ఉపసంహరణ: ట్రంప్**



హర్మూజ్ జలసంధిని 48 గంటల్లోగా తిరిగి తెరవాలంటూ ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం జారీ చేసిన విషయం తెలిసిందే. లేనిపక్షంలో ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామంటూ హెచ్చరించారు. ఈ క్రమంలో నే ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. పశ్చి మాసియాలో యుద్ధాన్ని పూర్తిగా నిలిపివేసే విషయమై ఇరాన్‌తో రెండు రోజులుగా చర్చలు ఫలప్రదంగా సాగుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ఇరాన్ ఇంధన మౌలిక సదుపాయాలు, విద్యుత్ కేంద్రాలపై దాడులను ఐదురోజుల వరకు వాయిదా వేయాలని తమ బలగాలను ఆదేశించినట్టు చెప్పారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతాయని, వాటి ఫలితంపై ఆధారపడి భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్నారు.

### దిగొచ్చిన చమురు ధరలు

ఇరాన్‌పై దాడులను తాత్కలికంగా నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు దిగి వచ్చాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 13 శాతంమేర పతనమై 96 డాలర్ల స్థాయికి చేరింది. అంటే ఒక్క ప్రకటనతో 17 డాలర్ల మేర దిగొచ్చింది. అలాగే, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ సైతం 13 డాలర్లు క్షీణించి 85 డాలర్ల స్థాయికి చేరింది.

### ట్రంప్ వెనక్కి తగ్గారు: ఇరాన్

ట్రంప్ ప్రకటనపై ఇరాన్ స్పందించింది. విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్న హెచ్చరికలతో ఆయన వెనక్కి తగ్గారని ఇరాన్ అధికారిక టెలివిజన్ పేర్కొంది. అఫ్గానిస్థాన్లోని ఇరాన్ రాయబార కార్యాలయం సైతం ఇదే విధమైన వ్యాఖ్యలు చేసింది. తమ పవర్ ప్లాంట్లను అమెరికా లక్ష్యంగా చేసుకుంటే.. హర్మూజ్ జలసంధిని పూర్తిగా మూసివేస్తామని అంతకుముందు టెహ్రాన్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఆ కేంద్రాలను పునర్నిర్మించే వరకు హర్మూజ్‌ను తెరిచేదే లేదని స్పష్టం చేసింది. ఇజ్రాయెల్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలు, సమాచార, ప్రసార సాంకేతికతలను కూడా లక్ష్యంగా చేసుకుంటామని పేర్కొంది.

## నౌకలకు హర్మూజ్‌లో టోల్ ఫీజు!

**ప్రచారాన్ని ఖండించిన భారత్‌లోని ఇరాన్ ఎంబసీ**

హర్మూజ్ జలసంధిని దాటే నౌకలనుంచి ఇరాన్ 2 మిలియన్ డాలర్ల చొప్పున ఫీజలు విధించనున్నట్టు వస్తున్న వార్తలను భారత్‌లోని ఇరాన్ దౌత్య కార్యాలయం ఖండించింది. ఫీజులకు సంబంధించి తమ అధికారులు ఎవరూ అటువంటి ప్రకటన చేయలేదని.. కొందరు వ్యక్తులు వ్యక్తిగత అభిప్రాయాలు చెప్పారని పేర్కొంది. వాటితో ఇరాన్ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని పేర్కొంది. అవన్నీ నిరాధార ఆరోపణలని.. ఆ వార్తల్లో నిజం లేదని స్పష్టం చేసింది. ఈమేరకు సోషల్ మీడియాలో పోస్టు చేసింది. హర్మూజ్‌ను దాటే నౌకలనుంచి 2 మిలియన్ డాలర్ల చొప్పున ఫీజలు వసూలు చేయనున్నట్టు ఇరాన్ పార్లమెంట్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యుడు అలాయుద్దీన్ బరూజెర్దిని ప్రకటించినట్టు స్థానిక మీడియా వెల్లడించింది. యుద్ధం కారణంగా



ఖర్చులు పెరగడంతో ఈ ఛార్జీలు వసూలు చేయాల్సివస్తోందని తెలిపింది. తమ విద్యుత్తు ప్లాంట్లపై అమెరికా దాడి చేస్తే.. తాము ఇజ్రాయెల్ ఎనర్జీ ప్లాంట్లను లక్ష్యంగా చేసుకొంటామని ఆయన హెచ్చరించినట్టు తెలిపింది.

## అదే జరిగితే.. గల్ఫ్ మొత్తం సీమైన్సే!

**అమెరికాను హెచ్చరించిన ఇరాన్**

ఇరాన్‌పై అమెరికా భూతల దాడులకు దిగొచ్చని, ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనంలోకి తీసుకోవచ్చనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌నుంచి స్ట్రాంగ్ వార్నింగ్ వచ్చింది. తమ దేశ తీరం లేక ద్వీపాలపై దాడి చేస్తే.. పర్షియన్ గల్ఫ్ అంతటా సీమైన్స్ పరుస్తామని తాజాగా ఇరాన్ డిఫెన్స్ కౌన్సిల్ హెచ్చరించింది. ఈమేరకు రాయిటర్స్ కథనం పేర్కొంది. దాంతో గల్ఫ్ షిప్పింగ్ మార్గాలు, కమ్యూనికేషన్ లైన్లకు తీవ్ర అంతరాయం కలగొచ్చని పేర్కొంది. తమ తీరంనుంచే వాటిని జలాల్లోకి ప్రవేశపెట్టగలమని వెల్లడించింది. “దాంతో సుదీర్ఘకాలం గల్ఫ్ ప్రాంతమంతటా.. హర్మూజ్ జలసంధిలో నెలకొన్న పరిస్థితే ఉంటుంది. 1980ల్లో స్వల్ప సంఖ్యలో పరిచిన సీమైన్స్‌ను తొలగించడానికి 100 మైన్ స్వీపర్లు ప్రయత్నించి విఫలమైన సంగతిని మర్చిపోకూడదు” అని ఇరాన్ తన ప్రకటనలో శత్రుదేశాలకు గుర్తుచేసింది. ఇరాన్ చమురు ఎగుమతులకు ఖర్గ్ ఐలాండ్ అత్యంత కీలకమైనది.



హర్మూజ్‌ను తెరిచే విషయంలో ఆ దేశంపై ఒత్తిడి తెచ్చేందుకు ఖర్గ్‌ను ఆక్రమించాలని యూఎస్ యోచిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. దానికి తగ్గట్టే 4500 మంది సెయిలర్లు, మెరైన్లను మోహరించింది. హెలికాప్టర్లు, ఎఫ్–35 ఫైటర్ జెట్స్, సాయుధ ల్యాండింగ్ వెహికిల్స్‌తో కూడిన బెటాలియన్‌ను కూడా పంపింది. అయితే ఈ మోహరింపు హర్మూజ్‌ను తెరవడానికా లేక ఖర్గ్ స్వాధీనానికా అనే దానిపై మాత్రం స్పష్టత లేదు.

## ఐర్లాండ్ పర్యటనకు

# భారత్ కెప్టెన్‌గా సంజు శాంసన్?



టీ20 ప్రపంచకప్ 2026ను టీమిండియా ఘనంగా ముగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత జట్టు రాబోయే పర్యటనలకు సంబంధించి బీసీసీఐ కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఈ ఏడాది జూన్‌లో భారత జట్టు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. పొట్టి ఫార్మాట్‌లో ప్రపంచ కప్ తర్వాత టీమిండియా.. ఐర్లాండ్‌తో తలపడనుంది. అక్కడ రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ ఎక్స్ వేదికగా ప్రకటించింది. అయితే ఎనిమిదేళ్లుగా భారత జట్టు మూడుసార్లు ఐర్లాండ్‌లో పర్యటించింది. ఆ మ్యాచ్‌లన్నీ డబ్లిన్ సమీపంలోని మలాహిడ్‌లోనే జరిగాయి. 2007 తర్వాత మొట్టమొదటిసారిగా భారత జట్టు బెల్‌ఫాస్ట్‌లో అడుగు పెట్ట నుంది. షెడ్యూల్ ప్రకారం జూన్ 26న తొలి టీ20, జూన్ 28న రెండో టీ20 మ్యాచ్ జరగనుంది.

**సంజుకు కెప్టెన్సీ?**

భారత జట్టు ఐర్లాండ్ పర్యటన నేపథ్యంలో ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టీ20 ప్రపంచ కప్ 2026లో అద్భుత ప్రదర్శనలు చేసిన సంజు శాంసన్‌ను జట్టుకు కెప్టెన్‌గా చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఐర్లాండ్ పర్యటనలో సీనియర్ ప్లేయర్లకు విశ్రాంతినిచ్చి యువ ప్రతిభను ప్రోత్సహించే దిశగా బీసీసీఐ యోచిస్తున్నట్లు సమాచారం. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న సంజు.. తన అనుభవంతో జట్టును ముందుండి నడిపించే అరుదైన అవకాశం రావొచ్చు.

**వైభవ్ సూర్యవంశీకి అవకాశం!**

ఐర్లాండ్ పర్యటన నేపథ్యంలో ఓపెనింగ్ స్థానాల కోసం పోటీ నెలకొంది. సూర్యకుమార్ యాదవ్, అభిషేక్ శర్మలకు విశ్రాంతినిచ్చే యోచనలో ఉన్న బోర్డు ఉన్నట్టు తెలుస్తోంది. వారి స్థానాల్లో యశస్వి జైస్వాల్, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీలలో ఒకరిని ఎంపిక చేసే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, ఐపీఎల్ 2026 ముగిసిన వెంటనే భారత జట్టు షెడ్యూల్ బిజీగా ఉండనుంది. తొలుత అఫ్గానిస్తాన్‌తో ఒక టెస్టు, మూడు వన్డేలు ఆడనుంది. ఆ తర్వాత ఐర్లాండ్ పర్యటనలో రెండు టీ20లు, జులై 1 నుంచి 19 వరకు ఇంగ్లండ్‌లో ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది.

# న్యూజిలాండ్ క్రికెట్ బోర్డుకు కీలక సభ్యుడి రాజీనామా





టీ20 ప్రపంచ కప్2026 ఫైనల్‌లో భారత్ చేతిలో న్యూజిలాండ్ ఓడిన సంగతి తెలిసిందే. కివీస్ జట్టును 96 పరుగుల తేడాతో టీమిండియా ఓడించి.. విశ్వవిజేతగా నిలిచింది. ఇక ఈ పొట్టి ప్రపంచ కప్ ఫైనల్లో ఓటమి తర్వాత న్యూజిలాండ్ క్రికెట్‌లో అసంతృప్తులు బయటపడ్డాయి. కివీస్ క్రికెట్ బోర్డు సభ్యుడు, మాజీ క్రికెటర్ డైన్ వాష్ తన పదవికి రాజీనామా చేశా డు. బోర్డు తీసుకున్న వివాదాస్పద నిర్ణయాల నేపథ్యంలో అతడు తన పదవి నుంచి తప్పుకొన్నట్లు సమాచారం. కివీస్ క్రికెట్ బోర్డు కొత్త ఫ్రాంచైజీ ఆధారిత టీ20 లీగ్‌ను ప్రారంభించాలని సోమవా రం నిర్ణయించింది. అంతేకాకుండా బిగ్ బాష్ లీగ్‌లో న్యూజిలాండ్ ఆధారిత ఓ జట్టును చేర్చాలని బోర్డు ప్రతిపాదించింది. అయితే బోర్డు తీసుకున్న ఈ నిర్ణయం సభ్యుల మధ్య విభేదాలకు దారి తీసిందని సమాచారం. ఈ ప్రకటన వెలువడిన కొద్ది గంటల్లోనే డైన్ తన పదవికి రాజీనామా చేసి అందరికి షాకిచ్చాడు. బోర్డు తీసుకున్న నిర్ణయాలకు తాను మద్దతు ఇవ్వలేనని, పదవి పోస్ట్ నుంచి తప్పుకోవడానికి ఇదే సరైన సమయమని భావించానని డైన్ ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ లీగ్ కారణంగానే గతేడాది న్యూజిలాండ్ క్రికెట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ స్కాట్ వీనింక్ కూడా పదవి నుంచి తప్పుకొన్నాడు. తాజాగా ఈ జాబితాలోకి డైన్ చేరాడు. కాగా భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో పోలిస్తే ఐసీసీ నుంచి న్యూజిలాండ్‌కు వచ్చే ఆదాయం చాలా తక్కువ. ఈ లోటును పూడ్చుకోవడానికే కొత్త లీగ్ ప్రారంభించాలని కివీస్ క్రికెట్ బోర్డు యోచిస్తోందని క్రీడా వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

# జట్టుకు ఆరో టైటిల్ మా ఆశయం

ఐపీఎల్ 2026 మార్చి 28 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీలో 10 జట్లు టైటిల్ కోసం పోటీ పడనున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య కీలక వ్యాఖ్యలు చేశాడు. ఎంఐకు ఆరోసారి ఐపీఎల్ ట్రోఫీని అందించడమే తమ లక్ష్యమని అన్నాడు. ముంబై వారసత్వాన్ని కొనసాగిస్తామని హార్దిక్ పాండ్య పేర్కొన్నాడు. 'ఐపీఎల్ టైటిల్‌ను ఆరోసారి ముంబై ఇండి యన్స్‌కు అందించడమే మా ఆశయం. జట్టుకు ఇప్పటికే అద్భు తమైన వారసత్వం ఉంది. నేను కొత్తగా టీమ్‌లో చేరినప్పటికీ వారు నాకు అండగా నిలిచారు. నా ఎదుగుదలకు వారి మద్దతు ఎంతగానో సాయపడింది. నేను ఈ సంస్కృతిని ముందుకు తీసుకెళదామనుకుంటున్నా. జట్టులోని ఆటగాళ్లు మంచి క్రికెట్ ఆడేందుకు శక్తి వంచన లేకుండా శ్రమిస్తారు. ఉత్తమ ఆటకు మేం ప్రతిబింబంలా నిలవాలనుకుంటున్నాం. నా కోసం, జట్టు కోసం నేను వదలి వెళ్లాలనుకుంటున్న వారసత్వం ఇదే' అని హార్దిక్ వెల్లడించాడు.

**మా జట్టు ఓ అద్భుతం: పొలార్డ్**

ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ కోచ్ పొలార్డ్ జట్టు గురించి మాట్లాడాడు. 'మా జట్టు ప్లేయర్లు ప్రదర్శించే ధైర్యం, ఉత్సాహం అద్భుతం. ఇదంతా హార్దిక్ పాండ్య మా జట్టులోకి వచ్చినప్పటి నుంచే మొదలైందని నేను భావిస్తున్నాను. అతడు మైదానంలో చాలా కష్టపడతాడు. యువ క్రికెటర్లు మా శిబిరంలోకి వచ్చిన ప్పుడు నిర్భయంగా ఉంటారు. మాకు కావాల్సింది కూడా అదే. ముంబై



ఇండియన్స్ అంటేనే దూకుడైన క్రికెట్! మా కుర్రాళ్లు మొదటి నుంచే సిద్ధంగా ఉన్నారు. ఆ విషయం నన్ను చాలా ఉత్తేజపరుస్తోంది' అని పొలార్డ్ అన్నాడు.





## 18 ఏళ్ల ప్రయాణం..

# కళ్ల ముందు మెదిలింది

ఐపీఎల్ 2025 విజేతగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నిలిచిన సంగతి తెలిసిందే. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్సీబీ.. ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. ఒకే జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ వస్తోన్న టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఎన్నో ఏళ్ల కల సాకారమైంది. రజత్ పాటీదార్ నాయకత్వంలో ఆర్సీబీ జట్టు సగర్వంగా ట్రోఫీని ఎత్తింది. అయితే తాజాగా విరాట్ ఆ క్షణాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యాడు. 'గత సీజన్‌లో మేం చాలా కష్టపడ్డాం. ఫైనల్‌కు చేరుకున్న తర్వాత నాకు కొంచెం మనశ్శాంతిగా అనిపించింది. ఎలాగైనా కప్పు కొట్టబోతున్నామనే నమ్మకం కలిగింది. ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌పై పోటీకి దిగాం. మాలాగే ఆ జట్టూ తొలిసారి ట్రోఫీ అందుకోవాలని ఉవ్విళూరుతోంది. గొప్ప ప్రదర్శన కనబర్చి ఫైనల్ వరకు చేరింది. కానీ మా కుర్రాళ్లు చాలా కష్టపడ్డారు. ఆఖరి ఓవర్లో ఇంకా మూడు బంతులు మిగిలి ఉండగానే మా విజయం ఖాయమైంది. కానీ ఆ మూడు బంతులు వేయించే వరకు వేచి చూడాల్సిందే. నా కెరీర్‌లోనే ఆ క్షణాలు అత్యంత కఠినమైనవి. '18 ఏళ్ల పాటు జట్టుతోనే ఉన్నా. ఈ ప్రయాణంలో నేను అనుభవించిన ఎత్తుపల్లాలు, నా అనుభవాలు అన్నీ ఆ క్షణం నా కళ్ల ముందు మెదిలాయి. అది మాటల్లో చెప్పలేని ఆనందం. 2009లో డెక్కన్ ఛార్జర్స్, 2016లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల చేతిలో ఫైనల్ మ్యాచ్‌ల్లో ఓడిపోయాం. ఆ ఓటములే మాకు ప్రేరణగా మారాయి. కానీ గత సీజన్‌లో మాత్రం కష్టపడి అర్హత సాధించి ఫైనల్‌కు వచ్చాం. ఇది యాదృచ్ఛికం కాదు. అదృష్టం అంతకంటే కాదు' అని విరాట్ వెల్లడించాడు.

# ఖాళీ స్టేడియాల్లో పాక్ లీగ్

## రెండు వేదికల్లోనే మ్యాచ్‌లు

కరాచీ: ఓవైపు అంతర్జాతీయ ఆటగాళ్లంతా ఐపీఎల్ వైపు మొగ్గు చూపుతుండగా.. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో కీలక మార్పులు చేశారు. ఈనెల 26 నుంచి జరిగే లీగ్ ఆరంభ మ్యాచ్‌లు ప్రేక్షకులు లేకుండానే నిర్వహించనున్నారు. అలాగే మ్యాచ్‌లు మొత్తం కరాచీ, లాహోర్‌లో మాత్రమే ఆడించనున్నారు. గతంలో ఈ రెండింటితో పాటు ముల్తాన్, పెషావర్, ఫైసలాబాద్, రావల్పిండిలో మ్యాచ్‌లు జరిగేవి. కాగా ప్రారంభ వేడుకలను సైతం రద్దు చేశారు. పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కొనసాగుతుండగా, ఆర్థిక పొదుపు చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయాలు తీసుకున్నట్టు పాక్ క్రికెట్ బోర్డు చైర్మన్ మొహిసిన్ నఖ్వీ తెలిపారు. పరిస్థితులు చక్కబడితే ప్రేక్షకుల్ని అనుమతించే అంశాన్ని పరిశీలిస్తారు. ప్రేక్షకులు లేనప్పుడు పలు వేదికల్లో మ్యాచ్‌లు నిర్వహించడంలో అర్థం లేదన్నారు. కాగా పీఎస్‌ఎల్‌ను వీడి ఐపీఎల్‌లో చేరుతున్న ఆటగాళ్లపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని నఖ్వీ హెచ్చరించారు.




చైతన్య రథం
సినిమా
మంగళవారం 24 మార్చి 2026 X

# ఊర మాస్ లుక్‌కు రజనీ రెడీ!

తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ తలైవర్ 173. ఈ చిత్రంనుంచి దర్శకుడు సుందర్ సీ తప్పుకోగా.. ఫైనల్‌గా డాన్, తేరి, మెర్సల్ సినిమాలను తెరకెక్కించిన డైరెక్టర్ సిబి చక్రవర్తి చేతుల్లో ల్యాండైంది. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తోంది. డైరెక్టర్ సిబి చక్రవర్తి ఈ సినిమాలో రజనీకాంత్ కోసం టాప్ లీడింగ్ డిజైనర్లతో కలిసి 83 డిఫరెంట్ లుక్స్‌ను డిజైన్ చేశాడట. ఈ లుక్స్‌లో 3 యునీక్ స్పెషల్ గెటప్స్‌ను షార్ట్ లిస్ట్ చేశారని ఇన్‌సైడ్ టాక్. ఈ మూడు గెటప్‌లను వ్యక్తిగతంగా రివ్యూ చేసిన రజనీకాంత్.. తనకు సూట్ అయ్యే ఉత్తమ మాస్ లుక్‌ను ఫైనల్ చేశాడని సమాచారం. మొత్తానికి తాజా





వార్తతో ఇంతకీ తలైవా ఎంపిక చేసిన లుక్ ఎలా ఉండబోతుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. మరి రాబోయే రోజుల్లో సిబి చక్రవర్తి టీంనుంచి ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి.

రజినీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్ట్ చేస్తున్న సీక్వెల్ ప్రాజెక్ట్ జైలర్-2 షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. జైలర్-2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇప్పటికే రజినీకాంత్ క్లారిటీ కూడా ఇచ్చాడు. సీక్వెల్‌లో బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు కోలీవుడ యాక్టర్ సంతానం కీలక పాత్రల్లో నటిస్తున్నారని తెలుస్తుండగా.. మరి రాబోయే రోజుల్లో ఈ స్టార్ యాక్టర్లపై అఫీషియల్ అప్‌డేట్ ఏమైనా ఇస్తారేమో చూడాలి. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్‌లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారని తెలిసిందే. సీక్వెల్‌లో ఎవరెవరుండబోతున్నారన్న దానిపై మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# ముంబయి స్లమ్స్‌లో 'రౌడీ..'



టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి రాహుల్ సాంకృత్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటయ్యాడు. ఈ చిత్రానికి రౌడీ జనార్ధన టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఎపిసోడ్ ఉండనుందిని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్ధన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్ధనేనని ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండకు 'రౌడీ' అనే ట్యాగ్ ఎప్పటినుంచో ఉంది. ఇప్పుడు రౌడీ టైటిల్‌తో సినిమా వస్తుండడంతో ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమాతో విజయ్ తన విశ్వరూపం చూపించనున్నాడని కామెంట్ చేస్తున్నారు.

# ఓటీటీకి 'హే బలవంత్'



కలర్ ఫోటో, ప్రసన్న వదనంవంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు సుహాస్ తాజా చిత్రం 'హే బలవంత్'. గోపీ అచ్చర దర్శకత్వంలో తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో తెరకెక్కిన కామెడీ డ్రామా థియేటర్లలో అనుకున్నస్థాయిలో ప్రేక్షకులను మెప్పించ లేకపోయింది. ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. మార్చి 31న జీ5లో సినిమా స్ట్రీమింగ్ కానున్నట్టు తెలుస్తోంది. కథాంశం ఏంటంటే-తన తండ్రి వ్యాపారాన్ని వారసత్వంగా తీసుకోవాలనుకునే కృష్ణ అనే యువకుడి చుట్టూ కథ తిరుగుతుంది.అయితే, తండ్రి అతడిని ఆ వ్యాపారానికి దూరంగాఉంచుతాడు.ఆ వ్యాపారం వెనుక ఉన్న నిజాన్ని తెలుసుకున్న కృష్ణ, దానిని ఎలా అడ్డుకున్నాడు అనేదే ఈ చిత్ర ప్రధానాంశం. శివాని నగరం హీరోయిన్‌గా నటించగా నరేష్,వెన్నెల కిశోర్,అజయ్ ఘోష్ కీలక పాత్రలు పోషించారు. తొలుత 'హే భగవాన్'అనే టైటిల్ అనుకున్నప్పటికీ, సెన్సార్ అభ్యంతరాలవల్ల 'హే బలవంత్'గా మార్చారు. థియేటర్లలో ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టలేకపోయినా, సుహాస్ నటన, కామెడీ, ఎమోషన్స్ సమపాళ్లలో ఉండటంతో ఓటీటీ ఆడియన్స్‌ను ఈ చిత్రం ఆకట్టుకుంటుందని మేకర్స్ భావిస్తున్నారు.

## బైకర్ ట్రైలర్‌కు ప్రభాస్ ఫిదా

శర్వానంద్ నటిస్తున్నలేటెస్ట్ చిత్రం 'బైకర్'.. ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. ఫస్ట్ ఇండియన్ బైక్ రేసింగ్ చిత్రంగా ఈ మూవీ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసింది. ఇక ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం రేసింగ్ అంశాలతో పాటు ఎంగేజింగ్‌గా సాగడంతో ట్రైలర్‌కు అదిరిపోయే రెస్పాన్స్‌దక్కుతోంది. తాజాగా ఈ ట్రైలర్‌పై పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశాడు. తన ఇన్‌స్టా అకౌంట్‌వేదికగా 'బైకర్'మూవీ ట్రైలర్ వైబ్ అదిరిపోయిందంటూ ప్రభాస్ కామెంట్ చేశాడు.ఈ ట్రైలర్ ఎంగేజింగ్‌గా ఉందని.. శర్వా, యూవీ క్రియేషన్స్ అండ్ టీమ్‌కు ఆల్‌ది బెస్ట్ చెప్పుకొచ్చాడు ప్రభాస్. ఈ సినిమాతో భారీ విజయాన్ని అందుకోవాలని ప్రభాస్ ఆకాంక్షించాడు. శర్వా సరికొత్త లుక్, యాంగ్రీ స్టార్ రాజశేఖర్ పవర్‌ఫుల్ రోల్‌తో సినిమా ప్రేక్షకులకు సరికొత్త ట్రీట్ ఇచ్చేందుకుసిద్ధమవుతోంది. ఇక ఈ సినిమాలో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తుండగా భారీ క్యాస్టింగ్ ఇందులో నటిస్తున్నారు. అభిలాష్‌రెడ్డి డైరెక్ట్ చేస్తున్న చిత్రాన్ని ఏప్రిల్ 3న వరల్డ్‌వైడ్‌గా విడుదల చేస్తున్నారు.








## మెప్పించలేకపోతున్న శ్రీలీల

టాలీవుడ్‌లో సెన్సేషనల్ డెబ్యూతో అందరి దృష్టిని ఆకర్షించిన శ్రీలీల, తర్వాత వరుస ప్రాజెక్టులతో బిజీ హీరోయిన్‌గా మారింది. అయితే, 'భగవంత్ కేసరి' వంటి కొన్ని సినిమాలు మినహా ఆమె ఎంచుకున్న మెజారిటీ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. తాజాగా విడుదలైన పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్'పై ఆమె భారీ ఆశలు పెట్టుకుంది. కానీ, ఈ సినిమాకు విమర్శకులనుంచి నెగిటివ్ రెస్పాన్స్ రావడంతోపాటు బాక్సాఫీస్ వద్దకూడా ఆశించినఫలితాన్ని అందుకోలేకపోతోంది. ఈ సినిమాలో శ్రీలీల పాత్రకు పెద్దగా ప్రాధాన్యత లేకపోవడం, ముఖ్యంగా పవన్‌కళ్యాణ్ సరసన ఆమె జోడీపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరుగుతోంది.ఆమె క్యారెక్టర్ డిజైన్ అరకొరగా ఉండటం,పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ లేకపోవడంతో ప్రేక్షకుల నుంచి విమర్శలు ఎదురవుతున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోల సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ఈ బ్యూటీ, ఇప్పుడు తన పాత ఫామ్‌ను అందుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తోంది.

వరుస పరాజయాలు ఉన్నప్పటికీ శ్రీలీల రెమ్యూనరేషన్ తగ్గించకపోవడంతో, పలువురు తెలుగు నిర్మాతలు ఇతర హీరోయిన్ల వైపు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్‌లో ఆమె చేతిలో చెప్పుకోదగ్గ పెద్ద ప్రాజెక్టులేవీ లేవు. దీంతో ఆమె ఇప్పుడు బాలీవుడ్ సినిమాలపైనే దృష్టి సారించింది.

## అటాక్‌కు సిద్ధమవుతున్న 'గాయపడ్డ సింహం'

తరుణ్ భాస్కర్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'గాయపడ్డ సింహం. కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి హీరోయిన్లు. డైరెక్టర్ పవన్ సాధినేని సమర్పకుడు. రీసెంట్‌గా సినిమాకు సంబంధించి టీజర్, ట్రైలర్ కలయికతో 'ట్రైజర్'ను విడుదల చేశారు. ట్రైజర్ సైటైరికల్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో యాక్షన్ ఎలిమెంట్స్ కలయికతో ఫన్‌గా సాగుతూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. అమెరికా వెళ్లాలని కలలుకనే ఓయువకుడి జీవితంలో చోటు చేసుకునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుందని ట్రైజర్‌తో హింట్ ఇచ్చాడు. ఆ యువకుడు వీసా రిజెక్ట్ కావ డంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్ట్రేషన్, తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాం శాలు. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపి సోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి.ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనలవల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్టు అనిపిస్తోంది. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల తేదీపై మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. మే1న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ఓటీటీకి సితారే జమీన్ పర్

ప్రముఖ నటుడు ఆమిర్ ఖాన్ హీరోగా రూపొందిన'సితారే జమీన్ పర్' ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ మూవీ హక్కులను 'సోనీలివ్' దక్కించుకోగా తాజాగా విడుదల తేదీ ఖరారైంది. ఈ ఫ్లాట్‌ఫాంపై ఏప్రిల్ 3నుంచి సినిమా సందడి చేయనుంది. గతేడాది థియేటర్లలో విడుదలైన సినిమాడిజిటల్ రిలీజ్ విషయంలో ఆమిర్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.ఈ మేరకు భారత్‌లో రూ.100తో నేరుగా యూట్యూబ్లోనే చిత్రాన్ని చూసే అవకాశం కల్పించారు. ఇప్పుడు ఓటీటీలోకి తీసుకొస్తున్నారు. మానసిక దివ్యాంగులు తమకున్న సమస్యను అధిగమించి ఎలాంటి విజయాన్ని అందుకున్నారన్న కథాంశంతో ఆర్.ఎస్. ప్రసన్న చిత్రాన్ని తెరకెక్కించారు. బాస్కెట్ బాల్ అసిస్టెంట్ కోచ్‌గా ఆమిర్ ఆకట్టుకున్నారు. ఆయన భార్యగా జెనీలియా నటించారు. సినిమా కథేంటంటే?: గుల్షన్ అరోఢా (ఆమిర్ ఖాన్) దిల్లీ బాస్కెట్ బాల్ టీమ్ అసిస్టెంట్ కోచ్. హెడ్ కోచ్‌తూ గొడవ జరగడంతో అతడిపై చేయి చేసుకుంటాడు. ఆ కోపంలో మద్యం మత్తులో కారు నడిపి నేరుగా పోలీస్ వాహనాన్ని ఢీకొడతాడు. దీంతో కోర్టు అతడికి శిక్ష విధించ కుండా సోషల్ సర్వీస్ కింద మానసిక దివ్యాంగులకు మూడు నెలలపాటు బాస్కెట్‌బాల్ కోచింగ్ ఇవ్వాలంటూ ఆదేశిస్తుంది. ఇష్టం లేకపోయినా కోర్టు ఆదేశాల మేరకు 10మంది మానసిక దివ్యాంగులకు బాస్కెట్ బాల్ కోచ్‌గా మారతాడు గుల్షన్. మరి వాళ్లకు ఎలా శిక్షణ ఇచ్చాడు? ఆట నేర్పిస్తూ.. గుల్షన్ తన జీవితంలో ఏం నేర్చుకున్నాడు? మనస్పర్థలతో దూరమైన భార్య సునీత (జెనీలియా)కు ఎలా దగ్గరయ్యాడు? నేషనల్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో 'సితారే' టీమ్ గెలిచిందా? అన్నది మిగతా కథ.

